
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
బుధవారం 2 ఆగస్టు 2017 | 16



తప్పిన పెను ప్రమాదం



బస్సును ఢీకొని డివైడర్‌పైకి దూసుకుపోయిన లారీ

తాటిచెట్ల పాలెం జంక్షన్‌లో రెండు లారీలు, బస్సు ఢీకొన్న వైనం

ఐదుగురికి గాయాలు

16

మాన్సాస్‌ను ముంచేశారు

ట్రస్ట్‌కు చెందిన 378 ఎకరాల రికార్డులు ట్యాంపరింగ్



- ప్రైవేటు వ్యక్తుల పేరిట పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు
- ప్రతి గ్రామంలో భూములను కొల్లగొట్టారు..
- ఊళ్లకు ఊళ్లే తుడిచిపెట్టేశారు..

... మెయిన్‌లో

విశాఖలో క్రికెట్ పండుగ

భారత్-శ్రీలంక జట్ల మధ్య వన్డే మ్యాచ్

- ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్‌లో

... మెయిన్‌లో



జీవో 279పై రగడ



జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రైవేటు ఏజెన్సీలకు పారిశుధ్య నిర్వహణ పనులు

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- వ్యతిరేకిస్తున్న జీవీఎంసీ కార్మిక సంఘాలు
- నిరవధిక సమ్మెకు సమాయత్తం
- ఇప్పటికే సమ్మె నోటీసు అందజేసిన గుర్తింపు సంఘం
- నేడు అమరావతిలో చర్చలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ)లో జీవో నంబర్ 279 వేడి రాజుకుంది. పారిశుధ్య నిర్వహణ పనులను ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించేందుకు వీలుగా రూపొందించిన జీవో నంబర్ 279ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కార్మిక సంఘాలు ఇప్పటికే మూడు రోజులపాటు తాత్కాలిక సమ్మెతోపాటు అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం జీవోను అమలుచేసేందుకే మొగ్గుచూపుతుండడంతో తమ ఆందోళనను ఉధృతం చేస్తున్నాయి. దీనిపై రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లలోని కార్మిక సంఘాలు కోర్టులో కేసువేసి ఒక వైపు న్యాయపోరాటం చేస్తూనే


... మిగతా 14వ పేజీలో

గ్యాస్ బండ

సబ్సిడీ ఎత్తివేత నిర్ణయంపై నగర వాసుల నిరసన గళం

ప్రతి నెలా రూ. 4 చొప్పున పెంపు

- పేద, మధ్యతరగతిపై భారం
- ఆందోళనకు సిద్ధమవుతున్న ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

వంట గ్యాస్ (ఎల్‌పీజీ) సిలిండర్లపై రాయితీ ఎత్తివేయాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల నగరవాసులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్లపై ప్రతి నెలా నాలుగు రూపాయలు చొప్పున పెంచుతూ రాయితీకి పూర్తిగా స్వస్తి పలకనున్నట్టు కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ సోమవారం లోక్‌సభలో ప్రకటించిన విషయం తెలిసిందే. కేంద్ర మంత్రి నిర్ణయం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఇండియన్ ఆయిల్ కంపెనీలకు సంబంధించి నగరంలో సుమారు మూడు లక్షల గ్యాస్ కనెక్షన్లు వున్నాయి. వీరంతా

... మిగతా 14వ పేజీలో

బస్సులో బాంబు పేలుడు



ధ్వంసమైన అద్దాలు

- డముకు వ్యూపాయింట్ వద్ద సంఘటన
- ఉలిక్కిపడ్డ ప్రయాణికులు
- మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో అలజడి

10

తహసీల్దార్లకు షోకాజ్

ఆరోపణలపై వివరణ ఇవ్వాలని కోరిన 'సిట్'

పారదర్శకంగా విచారణ జరుగుతోందని స్పష్టీకరణ

6

వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై




నిరసన వెల్లువ

కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్న ప్రజలు, ప్రజాసంఘాలు

నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరిక

వంట గ్యాస్ (ఎల్‌పీజీ) సిలిండర్లపై రాయితీని ఎత్తివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఒకేసారి కాకుండా నెలనెలా ధరను పెంచుతూ.. కొన్నాళ్లకు గ్యాస్ సిలిండర్లపై రాయితీకి పూర్తిగా స్వస్తి పలికేందుకు కేంద్రం సిద్ధమవ్వడంపై నిరుపేద, సామాన్య ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఒకరకంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తమ గుండెల్లో సిలిండర్ పేల్చినట్టుగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి... నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అలాకాకుండా గ్యాస్ సబ్సిడీని ఎత్తివేస్తే మాత్రం తీవ్రస్థాయిలో ఉద్యమం తప్పదని ప్రజలతో పాటు ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

ఇది మోసపూరిత చర్య



వంటగ్యాస్ (ఎల్‌పీజీ) సిలిండర్లపై గతంలో కేంద్రం సబ్సిడీ భరిస్తామని హామీ ఇచ్చింది. ముందుగా ప్రజలు భరిస్తే ఆ మొత్తాన్ని బ్యాంక్ ఖాతాలో వేస్తోంది. అలా కొందరికి సబ్సిడీ పడుతోంది.. కొందరికైతే ఖాతాలో పడడం లేదు. ఇప్పుడు ఏకంగా నెలకు సిలిండర్‌పై నాలుగు రూపాయల చొప్పున పెంచుతూ... కొన్నాళ్లకు ఏకంగా సబ్సిడీ ఎత్తివేత నిర్ణయం తీసుకోవడం దారుణం. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి.

-ఆర్.ఎన్.మాధవి, ఐద్వా నగర కార్యదర్శి

మరింత భారం పడుతుంది



నానాటికీ పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో సతమతమవుతుంటే ఇప్పుడు వంట గ్యాస్ సబ్సిడీని ఎత్తివేయడం మరింత భారం అవుతుంది. కూలీ నాలీ చేసుకుంటున్న తమను ఆదుకోవలసింది పోయి కేంద్రం ఇలా ఇక్కట్లకు గురిచేయడం చాలా బాధాకరం. చెయ్యడం ఆందోళన కలిగిస్తోంది.

-మాసవరపు లక్ష్మి, కుంచుమాంబ కాలనీ

నెలకోసారి పెంచుతారా!?



గ్యాస్ బండ రేటు నెలకోసారి పెంచుతున్నారా? కొత్తపన్నులు వేస్తున్నారా? రేట్లు తగ్గుతాయన్నారు. ఇలాగైతే మా బతుకులు బాగున్నట్టే.. కష్టపడి బతికే మాలాంటి వాళ్లకు సరకుల ధరలు పెరిగితే ఎంతో కష్టం.

-ఎం.రమణమ్మ, సీబీఐ జంక్షన్

గొడ్డలిపెట్టు వంటిది..



పేదలకు అందిస్తున్న రాయితీలను ఎత్తివేయబోమని పలుమార్లు చెబుతూ ఇప్పుడు కేంద్రం వంట గ్యాస్ సబ్సిడీని ఎత్తివేయడం దుర్మార్గమైన చర్య. ప్రభుత్వ నిర్ణయం పేదలు, సామాన్యులకు గొడ్డలిపెట్టు వంటిది. దీనిపై కేంద్రం పునరాలోచించి సబ్సిడీని కొనసాగించాలని కోరుతున్నాం.

-కె.పద్మజారాణి, సాలిపేట కోండవాలు ప్రాంతం

ఇదేనా ప్రజా సంక్షేమం.?



పేదలు, సామాన్య ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమంటూ ప్రగల్భాలు పలికే కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వంట గ్యాస్‌పై సబ్సిడీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సమంజసం. ఇప్పటికే ధరల బాదుడుతో బాధపడుతున్న తమకు గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత అదనపు బాదుడుగా ఉంటుంది. దీనిపై క్రేంద్రం పునరాలోచించాలి.

-ఎస్.సాయమ్మ, తాటిచెట్లపాలెం

ఆత్మవిమర్శ చేసుకోవాలి



గ్యాస్ సబ్సిడీని ఎత్తివేయడం దారుణం. పేద, మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా అభివృద్ధి చేస్తారనే ఆశతో బీజేపీ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపిస్తే ఇప్పుడిలా చేయడం బాధాకరం. ఈ నిర్ణయంపై కేంద్రం పెద్దలు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఇచ్చే ఫ్లైట్ టిక్కెట్లు, భోజన, వసతి సదుపాయాల రాయితీలను పట్టించుకోకుండా గ్యాస్ సబ్సిడీ ఎత్తేయడం విచారకరం.

-వజ్జిపర్తి శ్రీనివాసరావు, న్యాయవాది

నట్టింట్లో కేంద్రం గ్యాస్ బాంబ్ పేల్చింది..



కేంద్రం హటాత్తుగా నట్టింట్లో గ్యాస్ సిలిండర్ పేల్చినట్టుగా సబ్సిడీ ఎత్తివేత నిర్ణయం ఉంది. ప్రజలకు అండగా ఉంటామంటూ ఇప్పుడు గ్యాస్ బండ భారాన్ని ప్రజలపై వేయడం ఎంతవరకు సమంజసం. ఇప్పటికే ధరాభారంతో అల్లాడుతున్న ప్రజలు గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతతో మరిన్ని అవస్థలకు గురికావాల్సి వస్తుంది. కేంద్రం పునరాలోచించి ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతున్నా.

-బెహరా లక్ష్మి, ఈశ్వరదేవీనగర్

నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



జీఎస్‌టీ అమలుతో అన్ని ధరలు పెరిగాయి. నల్లధనం వెనక్కి తెస్తాం... గ్యాస్, పెట్రోలు ధరలు తగ్గిస్తామని ప్రధాని మోదీ కల్లబొల్లి కబుర్లు చెప్పి ఇప్పుడు గ్యాస్ సబ్సిడీని ఎత్తివేయడం శోచనీయి. ప్రతినెలా గ్యాస్‌పై నాలుగు రూపాయలు పెంచుతూ... క్రమంగా రాయితీకి చెల్లుచీటీ చెప్పాలనుకోవడం మోసపూరితం. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

-పి.మణి, సీఐటీయూ కార్యదర్శి

కేంద్ర ప్రభుత్వానిది దుర్మార్గమైన చర్య



గ్యాస్ సబ్సిడీని ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుతం నిర్ణయం తీసుకోవడం అత్యంత దుర్మార్గం. నిరుపేదలు, సామాన్యులకు గ్యాస్ ఎంతో నిత్యవసరం. అటువంటి గ్యాస్‌పై సబ్సిడీని ఎత్తివేయడం వల్ల ప్రజలు మరిన్ని ఇబ్బందులలో కూరుకుపోతారు. ఇటువంటి నిర్ణయాల వల్ల ప్రజలు ఉద్యమించే అవకాశం ఉంది. అందువల్ల సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరిచుకోవాలి.

-నాయుడు, వన్‌టౌన్

పాత పద్ధతిలో సరఫరా చేయాలి



గ్యాస్ సిలిండర్లు గతంలో ఎలా సరఫరా చేశారో అలాగే చేస్తే బాగుంటుంది. నగదు బదిలీ సరిగ్గా అవుతుందో.. లేదో కూడా తెలియదు. ఇప్పుడు ఏకంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీని ఎత్తివేయడం ఎంతో బాధాకరంగా ఉంది. నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ ఒకసారి ఆలోచించి అందరూ హర్షించేలా కేంద్రం మంచి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది.

-గొలగాని సౌజన్య, తాటిచెట్లపాలెం

ఇలాగైతే తిరుగుబాటు తప్పదు



ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రాబడి కంటే ఖర్చులే ఎక్కువైపోయాయి. ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ రాయితీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోవడం దారుణం. దీనిల్ల పేద, మధ్యతరగతి ప్రజలు మరిన్ని ఇక్కట్లకు గురవుతారు. అటువంటి పరిస్థితుల్లో ప్రజల్లో తిరుగుబాటు వస్తుంది. కేంద్రానికి తగిన బుద్ధి చెబుతాం.

-లక్ష్మి, గృహిణి, ఆశిపాపవీధి

బతుకులు ఛిద్రంగా మారుతాయి



వంట గ్యాస్ సిలిండర్ ధరను ప్రతి నెలా నాలుగు రూపాయల చొప్పున పెంచడం వల్ల బతుకులు మరింత ఛిద్రంగా మారుతాయి. విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరకుల ధరలు కృంగదీస్తున్న తరుణంలో గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయం శాపంలా మారుతుంది. ఇలాగైతే కేంద్ర ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లుతోంది.

-ప్రగడ విజయ లక్ష్మి...కణితి

విచారకర నిర్ణయం



గ్యాస్ ధర నెలకు నాలుగు రూపాయలు పెంచడం భాధాకరం. క్రమంగా సబ్సిడీ ఎత్తివేసే నిర్ణయం విచారకరం. జీఎస్టీ వస్తే అన్నిధరలు తగ్గుతాయనుకుంటే పెరుగుతున్నాయి. ధరల దరువుతో అల్లాడుతున్న తరుణంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం దారుణం.

-హేమావతి, ఎంవీపీకాలనీ

కేంద్రంపై ప్రభావం ఉంటుంది



ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయాల ధరలు పెరుగుతున్నాయి. ఇప్పుడు వంటగ్యాస్‌పై సబ్సిడీని ఎత్తివేయడం చాలా దారుణం. దీని ప్రభావం కేంద్రంపై పడుతుంది. కేంద్రం అన్ని విధాల విఫలమవుతుంది. సబ్సీడిని ఎత్తివేయడం వల్ల గ్యాస్ ధర పెరిగి ప్రజలకు ఇబ్బందులు తప్పవు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలి.

-ఇ.సంధ్య, గృహిణి.

కర్రల పొయ్యిలే బెటరేమో..



ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం దఫదఫాలుగా గ్యాస్ ధరను పెంచుతోంది. ఇప్పుడు ఏకంపై గ్యాస్ సబ్సిడిని ఎత్తివేస్తే సామాన్యులపై అధిక భారం పడుతుంది. దీనివల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతాం. కేంద్రం నిర్ణయంతో గ్యాస్ కంటే కర్రల పొయ్యిలే మిన్న అనే భావన కలుగుతోంది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నివారణ అంటూ ఇలా సబ్సిడీ ఎత్తివేస్తే ఎలా?

-ఎం.వాణి

సామాన్యులకు మోదీ జెల్ల..



గ్యాస్ సబ్సిడీని ఎత్తివేస్తూ సామాన్య ప్రజలకు ప్రధాని మోదీ జెల్ల కొట్టారు. అందరికీ అత్సవసరమైన గ్యాస్ సబ్సిడీపై పేద, సామాన్య ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకోవడం దుర్మార్గం. ప్రజా సంక్షేమాన్ని, పేద, మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతున్నా.

-రామోజు విశ్వేశ్వరావు, వన్‌టౌన్

అప్పన్నకు రజత తిరునామం



తిరునామాన్ని ఇస్తున్న ఒడిశా దాసుడు

సింహాచలం : ప్రముఖ ఆధ్యాత్మికవేత్త లక్ష్మీకాంత్ నాయకోదాసుడు సింహాచల వరహాలక్ష్మీ నృసింహ స్వామికి రజత తిరునామాన్ని కానుకగా సమర్పించారు. సుమారు 900గ్రాముల బరువున్న ఈ నామాన్ని మంగళవారం ఉదయం ఆలయ ఏఈవో ఆర్వీవిఎస్ ప్రసాద్‌కు ఆయన అందజేశారు.

ఐఐఏఎంలో 'నేషనల్ మేనేజ్‌మెంట్ వీక్'



కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

ఎంవీపీకాలనీ : ఎంవీపీ కాలనీలోని ఐఐఏఎం కళాశాలలో మంగళవారం అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ స్కూల్స్ నేషనల్ మేనేజ్‌మెంట్ వీక్ ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్పీ రవీంద్ర మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు సామాజిక స్పృహ కల్పించుట, మానవతా విలువలు పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థ ఏపీ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు అనేక విషయాలు ప్రయోగాత్మకంగా తెలుసుకునేందుకు ఐఐఏఎం వీలు కల్పిస్తుందన్నారు. ముఖ్య అతిధి శ్రీరామ్ విద్యార్థులు వారి వృత్తి నైపుణ్య ప్రదర్శన తదితర అంశాలపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విజయరుద్ర రాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యతేజ పాల్గొన్నారు.

ఎంఐటీ ఏర్పాటుకు వంగలిలో స్థల పరిశీలన



భూమికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎంఐటీ సభ్యులు

సబ్బవరం రూరల్ : సబ్బవరం మండలం వంగలి గ్రామంలో మరో విద్యా సంస్థ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 'మహారాష్ట్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' సభ్యులు మంగళవారం స్థానిక తహసీల్దార్ పైల రామారావుతో కలసి వంగలిలోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. పెట్రోలియం యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న వంగలి సర్వే నెంబర్లు 109, 135లలో ఎంఐటీకి అవసరమైన 150 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని తహసీల్దార్ ఎమ్ఐటీ బృందానికి వివరించారు. ఆ స్థలం చుట్టూ వుడా 80 అడుగుల రోడ్డు వేస్తుందని చెప్పారు. ఇప్పటికే రైతులు నుంచి భూములు సేకరించామని, అవసరాల మేరకు స్థలం ఇచ్చేందుకు సిద్ధమని తహసీల్దార్ ఎంఐటీ సభ్యులకు చెప్పారు. ఎంఐటీ గ్రూప్స్ డైరెక్టర్ ఆనంద్ ఎమ్ డియోధిర్, ఎమ్ఐటీ లైజనింగ్ అధికారి, సీనియర్ మేనేజర్ మురళీరాజు మాట్లాడుతూ వంగలిలో ఎంఐటీ ఏర్పాటుకు తాము సుముఖంగా ఉన్నామన్నారు. ఇక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉండడంతో పాటు పరిసరాల్లో పలు విద్యా సంస్థలు ఏర్పాటు కానుండడమే కారణం అన్నారు. ఎంఐటీలో ఇంజినీరంగ్, లా, ఎంబిఏ వంటి కోర్సులతో పాటు పబ్లిక్ గవర్నెన్స్ కోర్సు కూడా అందిస్తామన్నారు. 50 ఎకరాల్లో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. సాధ్యమైనంత త్వరగా ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు.

నెలాఖరు వరకు పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

విశాఖపట్నం: ఈ నెలాఖరు వరకు పలు రైళ్లు రద్దు చేయడంతో పాటు దారి మళ్లింపు, గమ్యం కుదింపు చర్యలు చేపట్టినట్లు వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహనావు తెలిపారు. ఇటీవల ఒడిశాలో కురిసిన భారీ వర్షాలు కారణంగా తూర్పుకోస్తారైల్వే పరిధిలోని టిట్లాగర్, రాయగడ సెక్షన్‌లో కూలిన రైల్వే వంతెన పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

రద్దైనవి..

రాయపూర్- విశాఖ - రాయపూర్ పాసింజర్ రైళ్లను (58527/58528), దుర్గ్-విశాఖ-దుర్గ్ (58529/58530), సంబల్‌పూర్-కోరాపుట్- సంబల్‌పూర్ ((58301/58302), రూర్కెలా-కోరాపుట్-రూర్కెలా (18107/18108), దుర్గ్-జగదల్‌పూర్- దుర్గ్ (18211/18212) పాసింజర్ రైళ్లను ఆగస్టు 31 వరకు రద్దు చేశారు.

దారి మళ్లించినవి..

హటియా-ఎర్నాకులం-హటియా (12835/12836), అసన్సోల్-చెన్నై-అసన్సోల్ (12376/12375), టాటా-యశ్వంత్‌పూర్-టాటా(12889/12890), హటియా-యశ్వంత్‌పూర్-హటియా (18637/18638), హటియా-ఎర్నాకులం-హటియా(22837/22838), టాటా-యశ్వంత్ పూర్-టాటా (18111/18112) ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు ఆరో తేదీ వరకు వయా బిలాస్‌పూర్, రాయపూర్, నాగపూర్, బల్లార్ష మీదుగా మళ్లించారు. కాగా బిలాస్‌పూర్ - తిరుపతి - బిలాస్‌పూర్ (17481/17482) ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 31వ తేదీ వరకు వయా బిలాస్‌పూర్, రాయపూర్, నాగపూర్, బల్లార్ష మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

మళ్లింపు మార్గంలో గాంధీధాం ఎక్స్‌ప్రెస్ రైలు

విశాఖపట్నం: పశ్చిమ రైల్వే, అహ్మదాబాద్ డివిజన్‌లోని మలియా మియానా రైల్వేస్టేషన్ వద్ద ట్రాక్ దెబ్బతినడంతో గురువారం (3వ తేదీ) విశాఖ నుంచి గాంధీధాంకు బయలుదేరే 18501 నంబరు వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు వయా అహ్మదాబాద్, పలన్‌పూర్, సమాఖియాలి మీదుగా గాంధీధాం చేరుతుంది. అలాగే ఆరో తేదీన గాంధీధాం నుంచి విశాఖకు బయలుదేరే 08502 నంబరు రైలు సమాఖియాలి, పలన్‌పూర్, అహ్మదాబాద్ మీదుగా విశాఖ చేరుతుంది.

సంత్రాగచ్చి, పుదుచ్చేరి ప్రత్యేక రైలు పొడిగింపు

విశాఖపట్నం: ప్రయాణికుల అవసరాలను దృష్ట్యా వయా దువ్వాడ మీదుగా సంత్రాగచ్చి, పుదుచ్చేరి మధ్య నడుస్తున్న 06010/06009 నంబరు వారాంతపు ప్రత్యేక రైళ్లను అక్టోబరు 2 వరకు పొడిగిస్తున్నట్టు వాల్తేరు డివిజన్ డీసీఎం రామ్మోహనరావు తెలిపారు.

సామాజిక సమస్యలపై నేడు ఆర్‌పీఐ సదస్సు

జగదాంబ సెంటర్ : రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై బుధవారం భారీ సమావేశం నిర్వహించనున్నట్టు ఆర్‌పీఐ ఆంధ్ర, తెలంగాణా కన్వీనర్ పేరం శివనాగేశ్వరరావు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. ప్రకాశం దేవరపల్లిలో దళితుల సాగు చేస్తున్న 30 ఎకరాల భూమిని ప్రభుత్వం మొక్కల పెంపకానికి తీసుకోవడం దారుణమన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆర్‌పీఐ కృషి చేస్తుందన్నారు. ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్‌లో బుధవారం సాయంత్రం 4 గంటలకు జరిగే సదస్సులో తమ జాతీయ అధ్యక్షుడు, సామాజిక న్యాయ శాఖా సాధికారిక మంత్రి రాంధాస్ అథ్వాలే పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 4 4
భీమునిపట్నం
విశాఖ సిటీ । బుధవారం 2 ఆగస్టు 2017
భీమునిపట్నం । ఆనందపురం । మధురవాడ । పద్మనాభం । తగరపువలస
సాగర్‌నగర్ । సింహాచలం । పీఎం పాలెం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

బిల్లలమెట్టలో విచారణ కేంద్రం

ప్రారంభించిన ఇందిరమ్మ లేఅవుట్ గృహ నిర్మాణ అధికారులు...సంబంధిత పత్రాలతో హాజరవుతున్న లబ్ధిదారులు

భీమునిపట్నం: భీమిలి బిల్లలమెట్ట ఇందిరమ్మ లేఅవుట్ గృహనిర్మాణశాఖాధికారులు మంగళవారం విచారణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ లేఅవుట్‌లో అనర్హులు ఎక్కువగా వున్నారని, అర్హులకు ఇళ్ల కేటాయింపు జరగలేదన్న ఆరోపణల నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర మావనవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు ఈ లేఅవుట్‌ను సందర్శించి పునఃవిచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో, హౌసింగ్ అధికారులు ఈనెల 1 నుంచి 5 వ తేదీ వరకూ బిల్లలమెట్ట లేఅవుట్‌లో విచారణ కేంద్రం ఏర్పాటు చేశారు. బిల్లలమెట్ట లేఅవుట్‌లో మొత్తం 1,045 ప్లాట్లు వున్నాయి. వీటిలో గతంలో గృహనిర్మాణశాఖవారు లబ్ధిదారులకు కేటాయింపు ఆర్డర్లు మంజూరు చేశారు. కేటాయింపులకన్నా అధికంగా ఇళ్ల నిర్మాణాలు జరిగాయని తెలుస్తుంది. దీంతో, సంబంధిత విచారణ కేంద్రానికి లబ్ధిదారులు అలాట్‌మెంట్ కాపీ, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుల నకళ్లతో హాజరుకావాలని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం తొలిరోజు మొత్తం 43 మంది లబ్ధిదారులు నకళ్లను అందజేశారని గృహనిర్మాణశాఖాధికారులు తెలిపారు. ఈ కౌంటర్‌లో ఇన్‌చార్జిగా ఆశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ వ్యవహరిస్తున్నారు. భీమిలి ఆ శాఖ డీఈ విజయలక్ష్మి పర్యవేక్షిస్తున్నారు.


విచారణ కేంద్రం వద్ద లబ్ధిదారులు

•72వ వార్డులో కుక్కల బెడద

జీవీఎంసీ 72వ వార్డు పరిధి సింహాచలం పోస్టాఫీసు వీధి, రాజవీధి, ప్రియాగార్డెన్స్, సింహగిరి ఘాట్‌రోడ్డు ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అప్పన్న సేవలకు తెల్లవారుజాము బయలుదేరే దేవస్థానం వైదిక సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇరువురు ద్విచక్ర వాహనం పైనుంచి కిందపడి గాయాలపాలయ్యారు. అదే విధంగా రాత్రి 8గంటల తర్వాత, తెల్లవారుజాము ప్రాంతంలో వాహన చోదకులు, పాదచారులు కుక్కలకు భయపడుతూ ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది. జీవీఎంసీ అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

-ఇల్లింద శ్రీనివాస్, సింహాచలం

నేడు ఒడిశా దాసుడి తిరుగు పయనం

సింహాచలం : ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సింహాద్రినాథుడి భక్తుడు ఒడిశాకు చెందిన లక్ష్మీకాంత్ నాయకోదాసుడు స్వగ్రామానికి బుధవారం తిరుగు పయనమవుతున్నారు. ఏటా చందనోత్సవం తర్వాత సింహగిరికి చేరుకుని మూడునెలల పాటు ఉండి తిరిగి వెళ్తుంటారు. అదే క్రమం లో ఈ ఏడాది మే 9వ తేదీన ఒడిశా బరంపురం నుంచి సింహగిరికి చేరుకున్నారు. నాటి నుంచి సుమారు మూడు నెలల పాటు తమ బంధుమిత్రులు, శిష్యులతో కలిసి సింహగిరిపైనే ఉండి నిత్యం గంగధార స్నానాలు ఆచరించారు. ప్రతిరోజు స్వామికిపూజలు చేసేవారు. పండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు సింహగిరిపై నుంచి బయలు దేరి స్వగ్రామానికి బయలుదేరి వెళతారు.


లక్ష్మీకాంత్ నాయకోదాసుడు

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం


అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు

ఆనందపురం: తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని వేములవలస సర్పంచ్ కోరాడ అరుణజ్యోతి అన్నారు. మండలంలోని వేములవలసలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు విధిగా ఏడాదిపాటు తల్లి పాలు అందించాలన్నారు. దీని వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు మాంసకృతులు, కొవ్వు, ఐరన్, విటమిన్లు ఎక్కువగా లభిస్తాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు.

కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం శ్రీదేవి, గ్రామ కార్యదర్శి మాధవరావు, అంగన్‌వాడీ కార్యకర్త యు.కామాక్షి, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపయోగంగా మరుగుదొడ్ల సముదాయం



తగరపువలస దరి కొత్తపేట సీజేఎం క్వార్టర్స్ వేపచెట్టు రోడ్డులోని మరుగుదొడ్ల సముదాయం నిరుపయోగంగా మారింది. స్థానిక ప్రజల వినియోగానికి జీవీఎంసీ ఏర్పాటు చేసిన ఈ మరుగుదొడ్ల సముదాయం ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. తరువాత రెండు నెలలకే నిరుపయోగంగా మారింది. మరుగుదొడ్ల సముదాయం పైనున్న వాటర్ ట్యాంకు నుంచి నీరు పైపులైన్ల ద్వారా మరుగుదొడ్ల గదులకు రావలసి ఉంది. పైపులైన్ జామ్ అయిన కారణంగా నీరు రావడంలేదు. దీనితో స్థానికులు దీన్ని వినియోగించడంలేదు. జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకొని పైపులైన్లకు మరమ్మతులు చేసి, మరుగుదొడ్ల సముదాయాన్ని వినియోగంలోనికి తీసుకురావాలని కోరుతున్నాం.

-ఎస్.అప్పలనాయుడు, కొత్తపేట

చిల్లపేట చెరువు దుర్గంధంపై ఆందోళన

తగరపువలస: చిల్లపేట చెరువులో మురుగునీరు, వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో భరించలేనంతగా దుర్గంధం వెదజల్లుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ మేరకు వారు మంగళవారం చెరువు వద్దకు చేరుకుని ముక్కుమూసుకుని ఆందోళన చేపట్టారు. చిల్లపేట నుంచి చిట్టివలస వరకూ విస్తరించి ఉన్న ఈ చెరువులోకి వాడుక నీటిని మళ్లిస్తున్నారని, వ్యర్థాలు కూడా కలవడం వల్ల దుర్గంధం వెదజల్లుతోందని చెప్పారు.ఈ చెరువు ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని జీవీఎంసీ, వుడా అధికారులు గతంలో ప్రకటించారని, కాని ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని చెప్పారు. చెరువులో కాలుష్యాన్ని తొలగించడానికి చర్యలు చేపట్టాలని వారు అధికారులను కోరుతున్నారు.


చెరువు గట్టు మీద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభం

మధురవాడ : స్థానిక మధురవాడ పీహెచ్‌సీ పరిధిలో 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సున్న పిల్లలకు మీజెల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు.పీహెచ్‌సీ పరిధిలో 41,645 మందికి ఈ వ్యాక్సిన్ అందిస్తామన్నారు.

తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించాలి

•గీతం జిమ్‌సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు

సాగర్‌నగర్: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తున్న దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు పిలుపునిచ్చారు.తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిమ్‌సర్ వైద్యకళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పుట్టిన బిడ్డకు ఆరునెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వవలసి ఉండగా దేశంలో కేవలం 55 శాతం మంది పిల్లలకు మాత్రమే తల్లిపాలు దక్కుతున్నాయని వివిధ సర్వేల్లో వెల్లడైందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శక సూత్రాల ప్రకారం బిడ్డ పుట్టిన అరగంట లోపల ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తల్లిపాలను పట్టించాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు..

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

వ్యవసాయ శాఖ జేడీఏ శివప్రసాద్ పాణిగ్రహీ

ఆనందపురం: రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవచ్చునని వ్యవసాయశాఖ జేడీఏ శివప్రసాద్ పాణిగ్రహీ అన్నారు. మండలంలోని పొడుగుపాలెం, పెద్దిపాలెం, చింతల చెరువు, దత్తపు చెరువు ఆయకట్టును మంగళవారం ఆయన పరిశీలించారు.అనంతరం రైతులతో పంటసాగుపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేసినట్లయితే మంచి దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో యంత్ర పరికరాల వినియోగాన్ని అలవర్చుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు మండలంలో పర్యటించనున్నారని రైతులు సమస్యలను వారి దృష్టికి తీసుకు రావాలన్నారు.కార్యక్రమంలో ఏడీఏ చదువుల సుబ్రహ్మణ్యం, గ్రౌండ్ వాటర్ డీడీ కె.ఎ.శాస్త్రి, అధికారుల శైలజ, శివకోమలి, ధర్మేంద్ర, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, చెన్నా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: గౌతమ్ నంద

శరవేగంగా అభివృద్ధి పనులు

కొమ్మాది: జీవీఎంసీ నాలుగో వార్డు పరిధి పీఎంపాలెం కాలనీలో మంత్రి గంటా ఆదేశాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్ తెలిపారు. పీఎంపాలెం ఆఖరి బస్టాప్ నుంచి బాబా కాలేజీకి వెళ్లే రహదారిని వేస్తున్నారన్నారు.పీఎంపాలెం ప్రధాన రహదారిపై రూ.60లక్షలతో సెంట్రల్ లైటింగ్ పనులతో పాటు రూ.3 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు గొల్లంగి ఆనందబాబు, ఈఎన్ఎస్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ఆనందపురం: స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలోని చందక గ్రామంలో యువతి అదృశ్యంపై మంగళవారం ఫిర్యాదు అందినట్లు సీఐ గోవిందరావు తెలిపారు. గ్రామానికి చెందిన తేనెల సంధ్య (19) ఇంటర్‌మీడియట్ చదివి ఇంట్లో ఉంటోంది. కిందటినెల 28వ తేదీన బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు.అప్పటి నుంచి చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి అచ్చియ్యమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.వెంకటాపురం గ్రామానికి చెందిన తాడ్డి శివతో తమ అమ్మాయికి పరిచయం ఉందని అతనే అమ్మాయిని తీసుకువెళ్లి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు.ఈ మేరకు సీఐ గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ భీమిలి ఇన్‌చార్జికి ఘన సన్మానం



లక్ష్మణ్ కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఆనందపురం: భీమిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన కోరాడ లక్ష్మణ్‌కుమార్‌ను మండల శాఖ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడు పడాల రమణ, గౌరవ అధ్యక్షుడు బంక కృష్ణంనాయుడు, నాయకులు సాడి రామారావు, గుషిడి వెంకటరమణ, కోరాడ స్వామినాయుడులు తదితరులు లక్ష్మణ్‌కుమార్‌కు జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గొలగాని రాము, టి.అప్పలరాజు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గీతం వైద్య విద్యార్థుల ఎన్ఎస్ఎస్ సేవలు

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల విద్యార్థులు సభ్యులుగా గల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక మంగవారిపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.రమణారావు తెలిపారు. పాఠశాలను దత్తత స్వీకరించడంతో పాటు దాదాపు 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్‌పుస్తకాలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని లలిత , ప్రొఫెసర్ జి.సుబ్బారావు తదితరులు విద్యార్థులను అభినందించారు.

మద్యం దుకాణం తరలించాలి...వద్దు..

రెండు వర్గాలుగా చీలిన మహిళలు...తరలించాలని కొందరు, వద్దని మరికొందరు నినాదాలు

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి గ్రామంలో మద్యం దుకాణం తరలింపు విషయమై మహిళలు రెండు వర్గాలుగా విడిపోయారు. మద్యం దుకాణం తరలించాలని మంగళవారం కూడా మహిళలు షాపువద్ద బైఠాయించారు. అదే సమయంలో మరికొంతమంది మహిళలు ఈ దుకాణాన్ని ఇక్కడే ఉంచాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. షాపు వద్దనుంచి వెళ్లిపోవాలని పోలీసులు ఇరు వర్గాలను హెచ్చరించారు. దీంతో మద్యం దుకాణాన్ని అక్కడే ఉంచాలని చెప్పిన వర్గం అక్కడి నుంచి వెళ్లిపోయింది. షాపు తొలగించాలని భీమిలి ఎక్సైజ్ పోలీసులకు, పద్మనాభం సీఐకు వినతిపత్రం ఇచ్చిన మహిళలు దుకాణం తరలించే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. స్టేషనుకు తీసుకువచ్చి అనంతరం విడిచిపెట్టారు. దుకాణం యజమానులే కొంతమందికి ప్రలోభపెట్టి వారికి అనుకూలంగా ధర్నా చేయించారని మహిళలు ఆరోపించారు. పాఠశాలకు, దేవాలయానికి దగ్గరలో ఉండకూడదు కాబట్టి నిబంధనల ప్రకారం షాపును తొలగించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు.



మద్యం దుకాణం తరలించాలని ధర్నా చేస్తున్న మహిళలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ఆర్టీసీ చార్జీల తగ్గింపుతో సంస్థ పరిరక్షణ

సింహాచలం : ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం సంస్థ పరిరక్షణకు దోహదపడుతుందని విశాఖ రీజనల్ మేనేజర్ జి.సుధీశ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం బస్సు చార్జీలు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఈనెల ఒకటోతేదీ నుంచి అమలులోకి రావడంతో విస్తృత ప్రచారం కల్పించేందుకు పరిరక్షణ ఉద్యమం చేపడుతున్నారు. మంగళవారం ఉదయం సింహాచలం డిపో పరిధిలోని ఎన్ఏడీ కూడలిలో తగ్గిన రేట్లతో కూడిన ప్లకార్డులు పట్టుకుని సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తగ్గిన బస్సు చార్జీల కారణంగా ప్రధాన పోటీదారుడైన ఆటోల నుంచి ప్రయాణికులను ఆర్టీసీ బస్సులు ఎక్కేవిధంగా సిబ్బంది ప్రయత్నించాలన్నారు. తద్వారా వేలాదిమందికి జీవనాధారమైన ఆర్టీసీ సంస్థను పరిరక్షించుకునే వీలుకలుగుతుందని అభిప్రాయపడ్డారు. పరిరక్షణ కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం సుధాబింధు, సింహాచలం డిపో మేనేజర్ హరిదాసు దివ్య, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



ప్లకార్డులు చేతబట్టుకున్న ఆర్టీసీ అధికారులు

స్వచ్ఛపక్షంపై అవగాహన సదస్సు

సాగర్‌నగర్: ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న స్వచ్ఛపక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. విద్యాపరిషత్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాపరిషత్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ.రామకృష్ణ, విభాగాధిపతి డాక్టర్ కె.వి.ఎస్.శర్మ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.సంతోష్‌కుమార్‌లు కార్యక్రమంలో మాట్లాడుతూ ఆగస్టు 1నుంచి 15వ తేదీ వరకు దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు స్వచ్ఛపక్షం కార్యక్రమాన్ని గాయత్రి విద్యాపరిషత్ నిర్వహిస్తోందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పక్షం పాటు దత్తత తీసుకున్న గ్రామాల్లో, పాఠశాలల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. చివరగా విద్యార్థులతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పాండ్రంగిలో మద్యం దుకాణం ఎత్తివేయాలి

భీమునిపట్నం: పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో గుడి, బడికి సమీపంలో వున్న మద్యం దుకాణాన్ని ఎత్తివేయాలని ఆ గ్రామ మహిళలు డిమాండ్ చేశారు. మంగళవారం భీమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, ఆ పార్టీ నాయకులు అక్కరమాని వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ముందు ఆ గ్రామ మహిళలు ఆందోళన చేపట్టారు. గ్రామంలో ప్రజలకు ఇబ్బందికరంగా మారిన మద్యం దుకాణాన్ని తక్షణమే ఎత్తివేయాలని విజయనిర్మల డిమాండ్ చేశారు. అనంతరం, ఆ శాఖ సీఐ రాజశేఖర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పాండ్రంగి మాజీ సర్పంచ్ ఆర్.ఎస్. దేముడుబాబు, నాయకురాలు లక్ష్మి, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న పాండ్రంగి మహిళలు



ఇంటిస్థలం పట్టా అందిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు

•రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు

మధురవాడ : జీవీఎంసీ 4,5,6 వార్డుల పరిధిలో రూ.60 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు.మారికివలస రాజీవ్ గృహకల్ప కాలనీలోని కల్యాణ మండపంలో మంగళవారం ఆయన 4,5,6 వార్డులకు చెందిన అర్హులకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి గంటా మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రాంతం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. 296 జీవో ప్రకారం మరికొందరికి ఇళ్ల పట్టాలు త్వరలో అందిస్తామన్నారు. 4,5,6 వార్డుల పరిధిలో మంగళవారం 799 మందికి పట్టాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జోన్‌వన్ కమిషనర్ సత్యవేణితో పాటు 4,5 వార్డుల టీడీపీ అధ్యక్షులు గొలగాని సన్యాసిరావు, పిళ్లా నరసింగరావు, టీడీపీ నాయకులు,ి ఎళ్లా వెంకటరావు, మొల్లి లక్ష్మణరావు, గొల్లంగి ఆనందబాబు, మన్యాల సోంబాబు, వాండ్రాసి అప్పలరాజు,నాగోతి సూర్యప్రకాశరావు, షేక్ జహనారా, బోయి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న నిత్యాన్నదాన పథకానికి విరాళం

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన చెరకు గున్నేశ్వరరావు దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని మంగళవారం ఉదయం చెక్కు రూపంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్‌కు అందజేశారు.

శిథిలస్థితిలో మంచినీటి ట్యాంకు



తగరపువలస: బంగ్లామెట్ట కొండపై 30 ఏళ్ల కిందట నిర్మించిన మంచినీటి ట్యాంకు పూర్తిగా శిథిలమైంది. భీమిలి మునిసిపాలిటీగా ఉన్న సమయంలో 1983లో దీనిని నిర్మించారు. అప్పటి నుంచి దీని బాగోగులు పట్టించుకోవడం లేదు. గోస్తనీనది నీరు ఇక్కడ పంపింగ్ జరిగి ఇక్కడి నుంచి తగరపువలసలోని వివిధ ప్రాంతాలకు సరఫరా అవుతోంది. చాలా సంవత్సరాలుగా దీనిని పట్టించుకోకపోవడంతో ఈ ట్యాంకు శిథిలమై నాచుపట్టింది. పదేళ్లకిందట సామేయవలస వద్ద కొత్త నీటి పథకాన్ని నిర్మించి అక్కడి నుంచి కూడా తాగునీటిని శుద్ధి చేసి పంపింగ్ చేస్తుండడంతో గతంలో నిర్మించిన దీనిని అధికారులు పట్టించుకోవడం లేదు. పెచ్చులు ఊడిపోయి, నాచుపట్టి చాలా అధ్వానంగా ఉంది. భీమిలి మునిసిపాలిటీ జీవిఎంసీలో విలీనం అయిన తర్వాత మునిసిపాలిటీ దీనిని అసలు పట్టించుకోవడం లేదు. జీవీఎంసీ అధికారులు కూడా దీని నిర్వహణ విషయంలో శ్రద్ధ చూపడం లేదు. వేలాదిమంది తాగునీటికి ఉపయోగపడుతున్న ఈ ట్యాంకు విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

తహసీల్దార్లకు షోకాజ్

ఆరోపణలపై వివరణ ఇవ్వాలని కోరిన సిట్ అధికారులు

పారదర్శకంగా విచారణ

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం) రెవెన్యూ శాఖలో రికార్డుల తారుమారు వ్యవహారంపై నిశిత పరిశీలన చేసిన సిట్ ఆ శాఖలో పలువురిపై శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేసేందుకు సిద్ధమవుతోంది. ట్యాంపరింగ్‌కు సంబంధించి 248 ఫిర్యాదులు స్వీకరించిన సిట్ అధికారులు వాటికి సంబంధించి పూర్తి వివరాలు రాబట్టారు. 'మీపై శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడద'ని ఆరోపణలెదుర్కొంటున్న అధికారులను త్వరలోనే కోరనున్నారు. ఈమేరకు కలెక్టర్‌కు ఇప్పటికే ముగ్గురు రిటైర్డ్ తహసీల్దార్ల పేర్లను, మరో ఐదుగురు ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో పని చేస్తున్న తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. ప్రధానంగా విశాఖ గ్రామీణ మండలం, భీమిలి, ఆనందపురం, పెందుర్తి, గాజువాక, ఆనందపురం, సబ్బవరం మండలాల్లో గతంలో పనిచేసి ప్రస్తుతం వేర్వేరు మండలాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఐదుగురు తహసీల్దార్లకు, చినగదిలి తహసీల్దారు కార్యాలయంలో పనిచేసి రిటైర్ అయిన ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్టు తెలిసింది. విశాఖ గ్రామీణ మండలం కొమ్మాది, మధురవాడల్లోని వన్‌బీ రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌పై స్వయంగా కలెక్టర్, జేసీలే సిట్ అధికారులకు వివరాలు అందజేసిన సంగతి తెలిసిందే. గ్రామీణ మండల తహసీల్దార్లుగా పనిచేసిన మజ్జి శంకర్రావుపై చర్యలు చేపట్టిన సిట్ అధికారులు.. అంతకుముందు, తరువాత పనిచేసే తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలకు సిద్ధమవుతున్నట్టు బోగట్టా. ఇదిలా ఉండగా రిటైర్డ్ తహసీల్దార్లకు నోటీసులు జారీ చేయడంతో ఇప్పటికే కొందరు సంఘ నాయకులు అధికారులను కలిసి తమ ప్రమేయం ఏమీ లేదని, సిట్ విచారణలో తమకు నోటీసులు జారీచేయడం సరైనది కాదని వేడుకున్నట్టు తెలిసింది.

దొండపర్తిలో సిట్ అధికారుల ఆరా..

నగరంలో దొండపర్తి సర్వే నంబరు 431/1బి2 లో సిట్‌కు అందిన ఫిర్యాదుపై మంగళవారం అధికారులు క్షేత్ర పరిశీలన చేశారు. ఫిర్యాదుదారుడు త్రిమూర్తితో సిట్ డీఎస్పీ ఆదినారాయణ, సర్వేర్ వేణుగోపాల్ మాట్లాడి వివరాలు సేకరించారు. తమతో తెచ్చుకున్న గ్రామపటాలు, రెవెన్యూ రికార్డులతో సిట్ అధికారులు సరిపోల్చుకొని పలువురు స్థానికులతో మాట్లాడి ఫిర్యాదుపై విచారించి వివరాలు సేకరించారు.

పారదర్శకంగా విచారణ

రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, ఇతరత్రా ఫిర్యాదులపై పూర్తి అవగాహనతోనే విచారణ జరుగుతోందని సిట్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. పోలీసు, రెవెన్యూ, సర్వే శాఖల ఉమ్మడి సహకారంతో పూర్తి పారదర్శకంగా విచారణ జరుగుతోందని తెలిపింది.

ఫిర్యాదుదారులు, గతంలో పనిచేసిన అధికారులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల నుంచి పూర్తి వివరాలు ఇప్పటికే సేకరించి వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సిట్ విచారణ విధానం, పోలీసు కేసు దర్యాప్తు విచారణకు తేడా ఉందని తెలిపారు.

సిట్ విచారణలో ప్రాథమిక వివరాలు సేకరించి, నేరపూరిత చర్యలు గుర్తిస్తే విచారణ బృందం పోలీసు దర్యాప్తునకు సిఫారసు చేస్తుందని వివరించారు. రెవెన్యూ, పోలీసు శాఖలు స్వతంత్రంగా పనిచేస్తాయని తెలిపారు. ఇప్పటివరకు సిట్‌కు అందిన ఫిర్యాదులను విషయ ప్రాధాన్యతను ఆధారంగా విచారణ జరుపుతున్నామని, వ్యక్తులను బట్టి విచారణ జరపడం లేదని ఆ ప్రకటనలో వివరించింది. సిట్ విచారణపై అధికార పార్టీకి చెందిన అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సిట్ పత్రికా ప్రకటన విడుదల చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

వనం-మనం విజయవంతానికి కృషి చేయండి

మొక్కల సంరక్షణ, జియో ట్యాగింగ్ తప్పనిసరి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వర్షాలు బాగా కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటి వనం-మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వనం-మనం కార్యక్రమాన్ని యజ్ఞంలా భావించి ఈ నెలఖరులోగా లక్ష్యాలను అధిగమించాలని అధికారులను ఆదేశించారు. తెన్నేటి పార్క్ నుంచి భీమిలి వరకు ఉన్న ఆర్ అండ్ బీ రోడ్ల మినహా జిల్లాలో 12 రోడ్లను ఆర్ అండ్ బి శాఖకు కేటాయించామని, వాటి నిడివి 102 కిలోమీటర్లని, ఆయా రోడ్లకిరువైపులా మొక్కలు నాటాలని ఆర్ అండ్ బి ఎస్ఈ సీఎస్ఎన్ మూర్తిని ఆదేశించారు. ఆయా రోడ్ల మినహా జిల్లాలోని మిగిలిన రోడ్లకు సోషల్ ఫారెస్ట్ తరఫున మొక్కల సరఫరా జరుగుతుందన్నారు. మొక్కల పెంపకం నిరంతర ప్రక్రియని, నాటిన మొక్కల సంరక్షణతోపాటు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రీన్ విశాఖలో భాగంగా ఎన్‌టీపీసీలో 24000 మొక్కలు నాటినట్టు వుడా అధికారులు వివరించారు. మద్దిలపాలెం నుంచి లంకెలపాలెం వరకు జాతీయ రహదారి వెంబడి 25000 మొక్కలు నాటుతున్నట్టు జీవీఎంసీ ఉద్యానవన శాఖాధికారి దామోదర్ తెలిపారు. నగరంలోని వివిధ పార్కుల్లో 22000 మొక్కలు నాటుతున్నట్టు వుడా డీఎఫ్‌వో రాజారావు తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో జయప్రకాశ్‌నారాయణ్, డ్వామా పీడీ కల్యాణ్‌చక్రవర్తి, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆ మొక్కలపై నిఘా ఉంచాలి

జిల్లా అటవీశాఖ నిర్వహించే నర్సరీల ద్వారా మొక్కలను వివిధ శాఖలకు, రైతులకు పంపిణీ చేస్తున్నారని, అటువంటి మొక్కలు పెంచుతున్నారా? లేదా..? అనే అంశంపై నిఘా ఉంచాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ హోదాలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీశాఖ వేలాది మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తోందని, ఏయే సర్వే నంబర్ల భూమిలో రైతులు ఆ మొక్కలు నాటుతున్నారో వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 31 ప్రాంతాల్లో నర్సరీలు నిర్వహిస్తున్నామని, 2016-17 ఏడాది రూ.27.50 లక్షల మొక్కలు పెంచామని, 2017-18 ఏడాదికిగాను 30 లక్షల మొక్కలు పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేశామని డీఎఫ్‌వో లాలాన్‌వాంగ్ టెరాన్ తెలిపారు. సమావేశంలో సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వో పాత్రుడు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిగనిగలాడే నల్ల మిర్చి



పచ్చ మిర్చి చూసుంటారు! ఎర్ర మిర్చి చూసుంటారు! నల్ల మిర్చిని చూస్తారా? అయితే.. గాజువాక ఆర్టీసీ డిపో ప్రాంతానికి చెందిన పల్లా రవి ఇంటికి వెళ్లాల్సిందే. రెండు నెలల క్రితం భిలాయ్ నుంచి విత్తనాలు తీసుకొచ్చి, తన ఇంటి ఆవరణలోని ఖాళీ స్థలంలో రవి చల్లాడు. ప్రస్తుతం ఈ మిరప మొక్కలకు కాయలు కాస్తుండడంతో స్థానికులంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ మిరపకాయ మాదిరిగానే ఈ నల్ల మిర్చి కూడా ఘాటుగా ఉంటుందని రవి చెబుతున్నాడు. -శ్రీహరిపురం

క్రికెట్ అంపైర్ జిలానీ కన్నుమూత



విశాఖపట్నం (స్పోర్ట్సు): జిల్లా క్రికెట్ అసోసియేషన్ (వీడీసీఏ) ప్యానల్ అంపైర్‌గా విశేష సేవలందించిన సయ్యద్ ఆర్ఏ జిలాని ఆదివారం రాత్రి అకాల మరణం చెందారు. గుండెపోటుకు గురైన జిలానీ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. క్రికెటర్‌గా వీడీసీఏ గుర్తింపు పొందిన వైజాగ్ గ్రీన్స్, కౌంటీ సీసీ జట్లకు ప్రాతినిధ్యం వహించిన జిలానీ...అనేక మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించారు. ఇంగ్లీషు భాషపై మంచి పట్టు వుండడంతోపాటు ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధాలు కలిగిన జిలానీ మృతిపై వీడీసీఏ ప్రతినిధులు, అంపైర్లు, స్కోరర్లు, క్రికెట్ క్లబ్‌ల ప్రతినిధులు, ఆటగాళ్లు సంతాపం ప్రకటించారు.

భారీగా మిగులు ఉపాధ్యాయులు

350 వరకు వుంటారని అంచనా

5లోగా తెలుగు, హిందీ గ్రేడ్-2 పండిట్లకు పదోన్నతి

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): బదిలీల కౌన్సెలింగ్ ముగిసిన తరువాత జిల్లాలో భారీగా టీచర్లు మిగిలిపోయారు. రేషనలైజేషన్ తరువాత టీచర్లకు సరిపడ పోస్టులు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. యూపీ పాఠశాలల్లో తెలుగు/హిందీ పండిట్ పోస్టులను రద్దు చేయడం, ఉన్నత పాఠశాలల్లో గ్రేడ్-2 పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయడంతో ఎక్కువ మంది మిగిలిపోయారు. కౌన్సెలింగ్ పూర్తి తరువాత మిగిలిన వారిలో గ్రేడ్-2 తెలుగు, హిందీ పండిట్లు ఎక్కువగా వున్నారు. ఇంకా పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో బయాలజీ, ఫిజికల్ సైన్స్‌లో మిగులు టీచర్లు వున్నారు. 2008 డీ ఎస్సీ తరువాత తెలుగు పండిట్లు మిగులు కనిపిస్తోంది. వీరిని సర్దుబాటు కోసం హిందీ, ఇతర పోస్టుల్లో నియమించారు. ఇప్పటికీ కొందరు తెలుగు తప్ప ఇతర సబ్జెక్టులు బోధన చేస్తున్నారు. యూపీ పాఠశాలల్లో ఉన్న తెలుగు పండిట్ పోస్టులు రద్దుతో వీరు చేరేందుకు పోస్టులు లేవు. బదిలీల నేపథ్యంలో వీరిని మిగిలిన ఖాళీల్లో నియమించినట్టు చూపించకపోతే వేతనాలు బట్వాడా చేయలేరు. మిగులు టీచర్లను ఖాళీల మేరకు నియమించాలని విద్యాశాఖ ప్రతిపాదించింది. అయితే గ్రేడ్-2 తెలుగు, హిందీ పండిట్లు, పీఈటీలకు పదోన్నతులు ఇవ్వాలని మంగళవారం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఈనెలలోగా పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేయాలని ఉత్తర్వులలో ఆదేశించింది. ఈ మూడు కేటగిరీలలో దాదాపు 180 ఖాళీలు వుంటాయని అంచనా. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల ఐదో తేదీలోగా పదోన్నతులు చేపడతామని డీఈవో నాగమణి మంగళవారం తెలిపారు. మిగులు జాబితాలో వున్న మిగిలిన సబ్జెక్టు టీచర్లను అవసరం వున్న చోట నియమిస్తామన్నారు. జిల్లాలో చాలా పాఠశాలల్లో టీచర్ల కొరత వున్న నేపథ్యంలో అక్కడకు పంపిస్తామన్నారు.

బదిలీ టీచర్లకు నియామక ఉత్తర్వులు

కౌన్సెలింగ్‌లో బదిలీ అయిన టీచర్లు కొత్త పాఠశాలల్లో చేరేందుకు ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతుంది. మంగళవారం సాయంత్రం వరకు స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో అన్ని సబ్జెక్టుల టీచర్లకు ఉత్తర్వులు ఇచ్చారు. ఏజెన్సీలో ఎస్జీటీలకు ఉత్తర్వులు పూర్తిచేశారు. మైదానంలో ఎస్జీటీలకు బుధవారం బదిలీ ఉత్తర్వులు ఇస్తామని డీఈవో నాగమణి తెలిపారు.

అంతర్జాతీయ పోటీలకు జిల్లా క్రీడాకారులు



క్రీడాకారులతో నరసింగరావు

విశాఖపట్నం (స్పోర్ట్సు): వాకో ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ రిఫరీ, జడ్జి సెమినార్‌లో జిల్లా నుంచి ఆరుగురు సీనియర్ క్రీడాకారులు పాల్గొంటున్నారని కిక్ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. మహారాష్ట్రలోని లోనావాలో నాలుగు రోజుల పాటు జరిగే ఈ సెమినార్‌లో ఇంగ్లండ్, ఇటలీ దేశాలకు చెందిన ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ సమాఖ్య ప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఈ సెమినార్‌లో జిల్లాకు చెందిన జి.ఆనందబాబు, వి.జోగారావు, ఆర్.వేణు, టి.దుర్గ, ఎం.సునీల్‌కుమార్, బి.శామ్యూల్‌రాజ్ ప్రాతినిధ్యం వహిస్తుండడం విశేషమని పేర్కొన్నారు. సెమినార్‌లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేవీఎన్ఆర్ ట్రస్టు ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు.

13న మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీలు

విశాఖపట్నం (స్పోర్ట్సు): నవ్యాంధ్రప్రదేశ్ ఫిట్‌నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నేతృత్వంలో మను బాడీ కేర్ జిమ్ నిర్వహిస్తున్న మిస్టర్ ఆంధ్ర క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు ఈనెల 13న జరగనున్నాయని అసోసియేషన్ కార్యదర్శి సాల్మన్‌రాజ్ తెలిపారు. మురళీనగర్‌లోని వైశాలి స్కేటింగ్ పార్కు వేదికగా జరిగే ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి సుమారు 200 మంది బాడీ బిల్డర్లు ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు. ప్రతి జిల్లా నుంచి 15 మంది క్రీడాకారులు, ఇద్దరు అఫీషియల్స్ పాల్గొనే విధంగా పరిమితం చేశామని తెలిపారు. 55 నుంచి 85 కిలోల విభాగం వరకు ఎనిమిది గ్రూపుల్లో పోటీలు జరుగుతాయన్నారు. 50 ఏళ్ల పైబడిన వారికి మాస్టర్స్ కేటగిరిలో అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 7306794949, 9346978027 ఫోన్ నంబర్లలో సంప్రతించాలని సూచించారు.

- అభిప్రాయాలు సేకరించిన ఆర్టీసీ అధికారులు
- ప్లకార్డులతో సిబ్బంది ప్రచారం

కనీస చార్జి రూ.5కు స్పందన



విశాఖపట్నం: నగర పరిధిలో ఆర్టీసీ బస్సుల కనీస చార్జీని ఐదు రూపాయలు చేయడంతో ప్రయాణికుల స్పందన బాగుంది. సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో సర్వీసులకు కనీస చార్జీ రూ.5 చేశారు. ఒకటి రెండు కిలో మీటర్ల దూరం రాకపోకలు సాగించాల్సిన వారంతా ఆర్టీసీ బస్సులమీదే ప్రయాణిస్తుంటారు. సిటీ పరిధిలో తిరిగే బస్సులన్నింటికీ ఇదే కనీస చార్జీ వర్తించడం వల్ల ఏబస్సు అయినా ఎక్కే అవకాశం ఉండడంతో ప్రయాణికులు బస్టాపుల్లో ఎక్కువ సమయం నిలిచి ఉండే అవకాశం ఉండదు. దీంతో మంగళవారం ఎక్కువ మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించేందుకు మక్కువ చూపారు. సోమ వారం అర్ధరాత్రి నుంచి తగ్గించిన కనీస చార్జీలు అమల్లోకి రావడంతో మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగింది.

సర్వేలో ఉన్నతాధికారులు

నగర పరిధిలో ఆర్టీసీ కనీస చార్జీ ఐదు రూపాయలు చేయడం వల్ల ప్రయాణికుల స్పందన ఎలా ఉంటుందన్న విషయాన్ని తెలుసుకునేందుకు అధికారులు మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సర్వే నిర్వహించారు. రీజనల్ మేనేజర్ జి.సుధేశ్ కుమార్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సుధాబిందు, డిపో మేనేజర్లు రంగప్రసాద్ (గాజువాక), భాస్కరరెడ్డి (స్టీల్‌సిటీ), పలువురు డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. మద్దిలపాలెం, గురుద్వార, ఎన్ఏడీ జంక్షన్, పాతగాజువాక, జగదాంబ కూడలి, దుర్గాలమ్మ గుడి, హనుమంతువాక, తదితర ప్రాంతాల్లో ఈ సర్వే నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులతో మాట్లాడి వారి నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఆర్డినరీ, మెట్రో సర్వీసుల కనీస చార్జీని ఐదు రూపాయలకు తగ్గించడం వల్ల ప్రయాణికులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని, ఇదే చార్జితో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ప్రయాణించేందుకు అవకాశం ఉండడం వల్ల బస్సుల కోసం వేచి ఉండే బాధ తప్పిందని ప్రయాణికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



ప్లకార్డులతో ఆర్టీసీ ఆర్ఎం తదితరులు

కనీస చార్జీ తగ్గించడం వల్ల నగరంలో ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో, ఆదాయం పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

విస్తృత ప్రచారం

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు కనీస చార్జీ ఐదు రూపాయలేనని ఆర్టీసీ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, కంట్రోలర్లు మంగళవారం ప్రచారం చేశారు. అన్ని ప్రధాన కూడళ్లలో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఆర్టీసీలో కనీస చార్జీ ఐదు రూపాయలు మాత్రమే, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం అంటూ ప్రచారం చేశారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో మంత్రి గంటా

సీతమ్మధార: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అందరికీ ఉన్నతమైన విద్యను, ఆరోగ్యవంతమైన వైద్యాన్ని అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీనిలో భాగంగా 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. పీఅండ్‌టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు వ్యాక్సిన్ వేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తూనే మరోవైపు అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎటువంటి రోగాలబారిన పడకుండా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ వ్యాక్సినేషన్‌ను అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉచితంగా వేస్తారన్నారు. అనంతరం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ పిల్లలకు వ్యాక్సిన్‌లు వేయించడాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మంచి అద్భుతమైన కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రోణంకి రమేష్ నాయుడు, డీఈవో నాగమణి, సీఎంహెచ్‌వో హేమంత్, డీపీఎంవో డాక్టర్ దేవి, జీవన్‌రాణి, జడ్సీ నల్లన్నయ్య, ఈఈ వెంకటి, డీఈ శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

సఖీ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

విశాఖపట్నం,(ఆంధ్రజ్యోతి): సఖీ ఈవెంట్ మేనేజ్ మెంట్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలను వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో ఆరో తేదీన నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రతినిధి శరత్ గుడివాడ ఒక ప్రకనలో తెలి పారు. కార్యక్రమంలో వివిధ కేటగిరీల్లో షార్ట్‌ఫిల్మ్‌లకు అవార్డులు అందిస్తామన్నారు. విశాఖలో మొదటిసారి గా ఇటువంటి అవార్డులను అందిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మె ల్యే వెలగపూడి హాజరవుతు న్నారన్నారు. ఇదే కార్యక్రమంలో బజాజ్ పల్సర్ ఎన్ 160 బైక్‌ను కూడా మార్కెట్‌లో విడుదల చేస్తున్నట్టు తెలిపారు.



సెప్టెంబరు నెలాఖరుకల్లా యుద్ధ విమాన మ్యూజియం

ఆశీల్‌మెట్ట: టీయూ-142 యుద్ధ విమాన మ్యూజియం సెప్టెంబర్ నెలాఖరునాటికి సిద్ధం అవుతుందని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. విశాఖఖ సాగర తీరంలో నిర్మాణంలో ఉన్న యుద్ధ విమాన మ్యూజియం ప్రాజెక్టు పనులను మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన యుద్ధ విమాన మ్యూజియం ప్రాజెక్టు విశాఖ నగరానికే తలమానికంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



పనులు పరిశీలిస్తున్న మంత్రి గంటా

279 జీవోను రద్దు చేయాలి: జీవీఎంసీ ఈయూ డిమాండ్

ఆశీల్‌మెట్ట: పౌరసేవలు, ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యతలు అని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి పెతకంశెట్టి వెంకటరెడ్డి అన్నారు. మునిసిపల్ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 279ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మునిసి పాలిటీల నిర్ణయాధికారులు, హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం 279 జీవో తెచ్చిందని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించారు. దీన్ని నగర మేధావులు, అభ్యుదయవాదులు ,ప్రజలు ఖండించాలన్నారు. 279 జీవో అమలైతే కార్మికుల సంఖ్య కుదిస్తారని, దీంతో పారిశుధ్యం దెబ్బతిని ప్రజలు రోగాలబారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.నూకరాజు మాట్లాడుతూ రెండో జోన్‌లో 930 పారిశుధ్య కార్మికులు పని చేస్తుండగా టెండర్ షెడ్యూల్‌లో కేవలం 752 మందిని మాత్రమే కేటాయించడమే ఇందుకు నిదర్శమన్నారు.కార్యక్రమంలో రమణ, యు.రాజు, ఎం.ఈశ్వరరావు, జె.ఆర్.నాయుడు, బి.రత్నంవిజయ, అప్పలరాజు, జి.అప్పారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డీసీఐకి ముంబై పోర్టు డ్రెడ్జింగ్ పనులు

విశాఖపట్నం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ముంబైలో డ్రెడ్జింగ్ నిర్వహణ కాంట్రాక్టు పనులు డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)కు వచ్చింది. గతంలో ముంబై పోర్టులో డ్రెడ్జింగ్ పనులను ఈ సంస్థే నిర్వహించేది. తాజాగా ముంబై పోర్టు టెండర్లు ఆహ్వానించగా, రూ.83.999 కోట్లకు బిడ్ దాఖలు చేసి డీసీఐ టెండర్లు దక్కించుకుంది. మూడేళ్ల పాటు ముంబై పోర్టును డీసీఐ నిర్వహిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.





పెళ్లి.. ప్రతి మనిషి జీవితంలో ఓ మధుర ఘట్టం. ఆ సమయంలో జరిగే ప్రతి సంఘటన చిరకాలం గుర్తుంచుకునేలా చేసేది, నాటి తీపి జ్ఞాపకాలను ఎల్లవేళలా పదిలంగా ఉంచేవి ఫొటోలు, వీడియోలే. శుభకార్యాల్లో అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ రంగం విభిన్నత వైపు అడుగులు వేస్తోంది. సోషల్ మీడియా పుణ్యమా అని ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లు పెరగడంతో ఈ రంగంలో కూడా క్వాలిటీ, క్లారిటీ, విభిన్నతకు ఆస్కారమేర్పడింది. గత కొన్నేళ్లుగా శుభకార్యాల్లో ఔట్‌డోర్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీకి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం. - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం



బాహ్య ప్రపంచంలో క్లిక్.. క్లిక్..





ఫంక్షనేదైనా ఫొటో తప్పనిసరి. సోషల్ మీడియా పుణ్యమాని ఫొటోలకు పెరిగిన క్రేజ్ అంతా ఇంతా కాదు. దీంతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లకు అంతేస్థాయిలో డిమాండ్ ఏర్పడింది. ఈ మధ్యకాలంలో ఔట్‌డోర్ ఫొటోగ్రఫీకి మరింత క్రేజ్ పెరిగింది. పెళ్లి, పుట్టినరోజు.. శుభకార్యమేదైనా అందుకు తగ్గట్టుగా విభిన్నమైన ఫొటోలతో ఆకట్టుకునేందుకు అధిక శాతం మంది ప్రాధాన్యమిస్తున్నారు. స్థాయి, క్వాలిటీని బట్టి ఔట్‌డోర్ ఫొటో షూటింగ్‌కు ఖర్చు ఉంటుంది.

కేండిడ్ ఫొటోగ్రఫీ

ఇది ప్రస్తుతం ఫొటోగ్రఫీలో అధికంగా వినిపిస్తోన్న పేరు. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో అధిక శాతం మంది ఆసక్తి చూపిస్తున్నది కూడా దీని మీదే. రొటీన్‌కు భిన్నంగా ఉండడంతోపాటు ఎక్స్‌క్లూజివ్‌గా ఉంటాయి. నేచురల్‌గా ఉన్న అందాలనే ఫొటోల్లో చూపించడం దీని ప్రత్యేకత. ముఖ్యంగా ఔట్‌డోర్‌లో ఈ ఫొటోగ్రఫీకి అధిక ప్రాధాన్యమిస్తున్నారు. సినిమాలు, సోషల్ మీడియా ప్రభావం ఎక్కువవుతున్న కొద్దీ ఈ ట్రెండ్ మనవైపు కూడా వచ్చింది. సినిమా, సీరియల్ స్టైల్‌లో ఫొటోలు ఉండాలన్న ఏకైక కోరిక చాలా మందిలో పెరగడంతో దీనికి డిమాండ్ పెరుగుతోంది.

రెండు రకాలు

కేండిడ్ ఫొటోగ్రఫీలో వెడ్డింగ్‌కు సంబంధించి రెండు రకాలున్నాయి. అందులో మొదటిది ప్రీ వెడ్డింగ్, రెండోది పోస్ట్ వెడ్డింగ్‌గా చెప్పాలి. పెళ్లికి వెళ్లే ముందు వధూవరులిద్దరినీ బయటకు తీసుకెళ్లి విభిన్నమైన స్టైల్స్‌లో ఫొటోలు తీస్తారు. ఇందుకోసం అందమైన లొకేషన్‌లను ఎంచుకుంటారు. ఈ సమయంలో తీసిన ఫొటోలన్నీ పెళ్లి రోజు డిస్‌ప్లే చేస్తారు. పెళ్లి తరువాత తీసే ఫొటోలను పోస్ట్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ అంటారు. పెళ్లి తరువాత వధూవరులిద్దరిలోనూ షైఫీలింగ్స్ పోయి నేచురాలిటీకి ఎక్కువ అవకాశముంటుంది. కేండిడ్ ఫొటోగ్రఫీలో ఫొటోలకే పరిమితం కాకుండా వీడియోగ్రఫీ కూడా ఉంటుంది. వధూవరుల డిఫరెంట్ స్టిల్స్‌లో ఫొటోలు, స్టెప్పులతో కూడిన డ్యాన్స్‌లతో వీడియోగ్రఫీ ఉంటుంది.



టైమింగ్స్‌ను బట్టి స్టిల్స్

కేండిడ్ ఫొటోగ్రఫీలో సమయాన్ని బట్టి కూడా డిఫరెంట్ స్టిల్స్‌కు అవకాశముంటుంది. నేచురల్ వాతావరణంలో ఫొటోలను తీసేటప్పుడు కొన్ని రకాల ఇబ్బందులుంటాయి. కాబట్టి ఎప్పుడైనా ఫొటోలు తీసేందుకు అవకాశముండదు. కొన్ని సమయాల్లో మాత్రమే ఆకర్షించే ఫొటోలను తీసేందుకు అవకాశముంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎర్లీ మార్నింగ్, ఈవినింగ్, అదే సమయంలో నైట్ ఫొటోగ్రఫీ కూడా కొంతమంది చేస్తున్నారు. ఈ ఫొటోగ్రఫీ కోసం ఎక్కువగా ఉదయం 6-10, మధ్యాహ్నం 4-6 మధ్య సమయాన్నే ఎంచుకుంటున్నారు.

అనుకూల ప్రదేశాలు..

కేండిడ్ ఫొటో/వీడియోగ్రఫీకి జిల్లాలో అనుకూలమైన ప్రాంతాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనికి కావాల్సినదల్లా ఆహ్లాదకరమైన, డిఫరెంట్ వాతావరణం. తొట్లకొండ, బీచ్‌రోడ్, రెడ్ హిల్స్, భోగాపురంలోని సన్‌రైజ్ విలేజ్, కైలాసగిరి, ఏపీ టూరిజం గెస్ట్‌హౌస్, రామాద్రి, అరకు వంటి ప్రాంతాలు దీనికి అనుకూలంగా ఉన్నాయి.

కపుల్స్ మానియా

ఔట్‌డోర్ కేండిడ్ ఫొటోగ్రఫీ ఇప్పుడో మానియాగా మారింది. ఇది వెడ్డింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా లవర్స్, ఇతర శుభకార్యాలకు కూడా విస్తరించింది. ఇందులోనే కిడ్స్, పెళ్లి సంబంధాల ప్రొఫైల్ పిక్స్ కోసం, హాఫ్ సారీ ఫంక్షన్స్, పుట్టినరోజు.. ఇలా పలు ఈ వెంట్‌ల్లోకి విస్తరించింది. ఇటువంటి వాటికి ఖర్చు కూడా భారీగానే ఉంటుంది. ఒకసారి బయటకు వెళ్లిన తరువాత వందల స్టిల్స్‌కు అవకాశం ఉంటుంది.

- ఔట్‌డోర్ ఫొటో షూట్‌లకు పెరిగిన ప్రాధాన్యం
- కేండిడ్ ఫొటోగ్రఫీతో ఫొటోలకు సరికొత్త అందాలు
- ఆసక్తి చూపిస్తున్న నేటితరం యువత..
- ప్రీ, పోస్ట్ వెడ్డింగ్ ఫొటోలతో డిఫరెంట్ కల్చర్
- ఫొటోల్లో అందం, ఆకర్షణే ప్రధానం
- రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్

క్వాలిటీని పెంచేందుకు..

కేండిడ్ ఫొటోగ్రఫీలో ఫొటోల క్వాలిటీ కోసం కొన్ని రకాల పరికరాలను కూడా వినియోగిస్తుంటారు. వాటిలో ప్రధానంగా స్కిమ్మర్. ఇది హార్స్‌గా వచ్చే సూర్య కిరణాలను స్మూత్‌గా చేసి ఫొటో క్వాలిటీని పెంచేలా చేస్తుంది. సూర్యరశ్మి ఒకవైపు అధికంగా ఉండి మరోవైపు డల్‌గా ఉంటే దానిని మేనేజ్ చేసేందుకు రిఫ్లెక్టర్‌ను వినియోగిస్తారు. ఇది ఒకవైపుకే పరిమితమైన లైటింగ్‌ను రెండో వైపునకు కూడా అదేస్థాయిలో వెళ్లేలా చేస్తుంది. అదే విధంగా కోలరైజ్డ్ ఫిల్టర్స్, సర్క్యులర్ వంటివి కూడా వినియోగిస్తారు. కేండిడ్‌లో రాత్రి సమయంలో ఫొటోలు తీస్తుంటారు. ఇందుకోసం వైర్ లెస్ హెచ్ఎస్ఎస్ స్పీడ్‌లైట్స్‌ను, డీసీ ల్యాంప్‌లను వినియోగిస్తున్నారు.









కొత్తదనం కోరుకుంటున్నారు

గతంలో పెళ్లి అంటే ఒక రోజులో మాత్రమే జరిగే కార్యక్రమంగా ఉండేది. కానీ ఈ తరం దానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారు. పెళ్లి ఘట్టాన్ని చిరకాలం గుర్తించుకునే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అందులో భాగంగానే కేండిడ్ ఫొటోగ్రఫీ కోసం ఔట్‌డోర్ షూటింగ్‌కు వెళుతున్నాం. ప్రీ, పోస్ట్ వెడ్డింగ్‌తోపాటు పలు శుభకార్యాలకు చాలా మంది బయటకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో షార్ట్ ఫిల్మ్ ట్రెండ్ పెరిగిన తరువాత ఈ ఫొటోగ్రఫీకి మరింత డిమాండ్ పెరిగింది. దీని వల్ల ఫొటో క్వాలిటీ, డిఫరెంట్ లొకేషన్స్‌ను చూపించేందుకు అవకాశముంటుంది. గతంలో వీటిని మార్ఫింగ్ చేసి సెట్ చేసే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అలా కాకుండా డైరెక్ట్‌గానే వేర్వేరు లొకేషన్స్‌కు వెళ్లిపోతున్నాం.



- ఆర్.జీవన్‌ప్రకాశ్,
ప్రముఖ ఫొటోగ్రాఫర్

వెడ్డింగ్ ఇన్విటేషన్స్‌కూ ప్రత్యేకం

వెడ్డింగ్ ఇన్విటేషన్స్‌కు కూడా ప్రత్యేకంగా వీడియోను ప్రస్తుతం షూట్ చేస్తున్నారు. దానినే సోషల్ మీడియా ద్వారా తమ బంధువులకు, ఇతరులకు తెలియజేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌తో వధూవరులిద్దరి డిఫరెంట్ స్టిల్స్‌తో, పెళ్లికి సంబంధించి వివరాలు, ప్రత్యేకమైన సాంగ్‌తో వెడ్డింగ్ ఇన్విటేషన్‌ను వీడియో రూపంలో రూపొందించి బంధువులకు, ఇతరులకు పంపిస్తున్నారు. ఇది కూడా ప్రీ వెడ్డింగ్ ప్రక్రియలో భాగంగా జరుగుతోంది. ఈ మధ్యకాలంలో దీనికి అధిక శాతం మంది ప్రాధాన్యమిస్తున్నారు.

క్వాలిటీ ఫస్ట్


ఈ ఫొటోగ్రఫీ భారీ ఖర్చుతో కూడుకున్నది కాబట్టి అందుకు అనుగుణంగానే క్వాలిటీ ఉండేందుకు అధునాతన టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందుకోసం డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తుంటారు. క్వాలిటీ కలిగిన అధునాత కెమెరాలను ఇందుకోసం వినియోగిస్తున్నారు.

శ్రమణకం.. మహాద్భుతం

విశాఖ కల్చరల్ : శ్రమణకం నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. బుద్ధుని ఇతివృత్తంతో కళాభారతి ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. బుద్ధుడు బౌద్ధంలో శ్రమణకం అనే శాఖను ఏర్పాటు చేసి కుటుంబ వ్యవస్థకు స్థానం కల్పించిన తీరు అలరించింది. యువకళావాహిని గురుప్రసాద్ కల్చరల్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈ నాటకంలో బుద్ధునిగా వైకే నాగేశ్వరరావు, బింబిసారుడిగా ఎన్.రామారావు, శుద్ధోధనుడిగా మల్లాది సాగర్, దేవదత్తుడిగా లంకా లక్ష్మీనారాయణ, సుందరీ దేవిగా శ్రీజ సాధినేని, యశోధరగా సురభి ప్రభావతి నటించి కళాభిమానుల ప్రశంసలందుకున్నారు. రంగసాయి నాటక సంఘం వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను ఆధునికీకరించి ఆరు నెలల్లో కళాకారులకు అందుబాటులోకి తెస్తామన్నారు. అన్ని కళా రంగాలకు ఉపయోగపడే విధంగా దీన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రంగసాయి నాటక సంఘం కళారంగానికి చేస్తున్న సేవలను కొనియాడారు. నాటక రంగానికి సంబంధించిన ఒక గ్రంథాలయం ఏర్పాటుకు ఏయూలో ఒక గదిని కేటాయిస్తామన్నారు.



మాజీ ఎమ్మెల్సీ రేవు రత్నకుమారి, కళాభారతి అధ్యక్షులు సీఎస్ఎన్ రాజు, రేవు బాబూరావు, పైడా కృష్ణప్రసాద్, బాదంగీర్ సాయి, నాగబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పసిడి నాణ్యతను పసిగట్టేద్దాం

శ్రావణ మాసం వచ్చిందంటే పసిడి అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయి. శ్రావణ లక్ష్మి పూజలకు, వివాహాది శుభకార్యాలకు బంగారు ఆభరణాలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కొందరు స్వర్ణకారుని వద్ద తమకు నచ్చిన రీతిలో ఆభరణాలు చేయించుకుంటారు. అయితే బంగారం అమ్మకాల్లో జరుగుతున్న మోసాల నేపథ్యంలో వినియోగదారులను ఎన్నో అనుమానాలు వెంటాడుతున్నాయి. తాము కొనుగోలు చేసిన వస్తువులో పసిడి ఎంత శాతం ఉందోనన్న సందేహం చాలా మందిలో ఉంటుంది. అనుమానాలను నివృత్తి చేసుకోవాలంటే ఆభరణాలను గోల్డ్ టెస్టింగ్ సెంటర్లలో పరీక్షించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. - పూర్ణామార్కెట్

- బంగారు ఆభరణంలో పసిడి శాతంపై ఎన్నో అనుమానాలు
- గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో పరీక్షిస్తే మేలు
- వస్తువు ఫొటోతో పాటు సర్టిఫికెట్ ఇస్తున్న సెంటర్లు
- ఎంత శాతం బంగారం ఉందో తెలుసుకునే అవకాశం
- వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు చక్కని మార్గం



పరీక్ష ఇలా..

బంగారాన్ని పరీక్షించే యూనిట్‌కు కంప్యూటర్, స్కానింగ్ మెషీన్ ఉంటాయి. ఈ సెంటర్ ఏర్పాటు చేయాలంటే ముందుగా ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందాలి. ఈ యంత్రం బంగారం, వెండి, రాగి, ఇరీడియం తదితర 24 మెటల్స్‌ను పరీక్షించగలదు. వినియోగదారుడు బంగారు ఆభరణాన్ని తీసుకువస్తే ఐదు నిమిషాల్లో పరీక్షించి సర్టిఫికెట్ జారీ చేస్తారు. బంగారు ఆభరణంలో ఎంత శాతం బంగారం ఉందో ఇట్టే చెప్పేస్తుంది. బంగారు ఆభరణం ఫొటోతో కూడిన సర్టిఫికెట్ జారీ చేసినందుకు రూ.50లు చార్జి చేస్తారు. వేలాది రూపాయలతో కొనుగోలు చేసిన ఆభరణం నాణ్యత తెలుసుకోవడానికి రూ.50లు ఖర్చు చేయడానికి వినియోగదారులు వెనకాడడం లేదు. గోల్డ్ టెస్టింగ్ అనంతరం ఆభరణంలో మోసం ఉంటే సర్టిఫికెట్‌లో తేలిపోతుంది. అదే జరిగితే వినియోగదారుడు ఆభరణం విక్రయించిన బంగారు దుకాణం యజమానిని నిలదీయవచ్చు. లేనిపక్షంలో వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చు. తద్వారా తనకు జరిగిన మోసం నుంచి బయటపడవచ్చు.

నాణ్యత ఇట్టే తెలిసిపోతుంది



పసిడి ఆభరణంలో ఎంతమేర బంగారం ఉందో పరీక్షించి సర్టిఫికెట్ ఇస్తున్నాం. ఆ సర్టిఫికెట్‌లో ఆభరణం ఫొటో కూడా ఉంటుంది. దీని వలన వినియోగదారునికి తాము కొనుగోలు చేసిన ఆభరణంపై నమ్మకం ఏర్పడుతుంది. మోసపోకుండా ఉండేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. చాలా మంది వినియోగ దారులు ఆభరణాలను పరీక్షించుకుని సర్టిఫికెట్ పొందుతున్నారు.

- సీహెచ్ శ్రీనివాసరావు,
గోల్డ్ టెస్టింగ్ సెంటర్ నిర్వాహకుడు, కురుపాం మార్కెట్

బంగారు ఆభరణాల్లో పసిడి శాతాన్ని తెలపడానికి వినియోగదారులకు గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. విశాఖ పాతనగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలోనే సుమారు 10 గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు ఉన్నాయి. ఈ సెంటర్లలో ఆభరణంలో పసిడి శాతాన్ని పరీక్షిస్తారు. ఆ ఆభరణంలో ఎంత శాతం బంగారం ఉందో ఇట్టే తెలిసిపోతుంది.

ఆభరణంతో పాటు సర్టిఫికెట్

ఆభరణాల నాణ్యతపై నెలకొన్న అనుమానాల దృష్ట్యా స్వర్ణకారులు వారు తయారు చేసి ఆభరణంతో పాటు గోల్డ్ టెస్టింగ్ సెంటర్ సర్టిఫికెట్‌ను వినియోగదారులకు అందజేస్తున్నారు. చాలా మంది వినియోగదారులు తమకు నచ్చిన ఆభరణాలను స్వర్ణకారులకు ఆర్డర్ చేస్తుంటారు. ఆభరణంతో పాటు నాణ్యత సర్టిఫికెట్ కూడా ఇస్తుండడంతో స్వర్ణకారులపై నమ్మకం ఏర్పడి తరువాత కూడా వారి వద్దే ఆభరణాలను చేయించు కుంటున్నారు.



సర్టిఫికెట్



గోల్డ్ టెస్టింగ్ మెషిన్


వినియోగదారులకు మేలు



ఆభరణం చేయించుకున్న తరువాత గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో పరీక్షించుకోవడం ఎంతో మంచిది. బంగారు ఆభరణం నాణ్యత గురించి పక్కాగా తెలుస్తుంది. మేం తయారు చేసిన ఆభరణాలకు సర్టిఫికెట్ ఇస్తున్నాం. దీని వలన మాపై వినియోగదారులకు నమ్మకం ఏర్పడింది.

- పక్కి కొండబాబు,
సహాయ కార్యదర్శి, రాష్ట్ర స్వర్ణకార సంఘం

సినిమా గైడ్



- **గౌతమ్‌నంద :** మెలోడి, శ్రీకన్య, కామేశ్వరి, శారద, జోతి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), శంకర, నరసింహ, (గోపాలపట్నం)
- **వాసుకి :** విమ్యాక్స్-1, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** శరత్, జగదాంబ, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం)
- **మాయామాల్ :** విమ్యాక్స్-2, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **ఏజెంట్ భైరవ:** గోకుల్
- **శమంతకమణి :** శ్రీ వెంకటేశ్వర, సంగం
- **నిన్ను కోరి :** శ్రీ లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం)
- **డిజె దువ్వాడ జగన్నాథమ్:** విమ్యాక్స్-3, సత్యం (గోపాలపట్నం)
- **బాహుబలి :** వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	22
ఆగాకర	120	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	40	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	36
ఆనప	14	పచ్చి బఠాణి	44
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	20	బంగాళాదుంపలు	11
బెండకాయలు	28	ఉల్లిపాయలు	19
బరబాటి	26	ఉల్లిపాయలు (దేశీవాళి)	19
బీన్స్	56	టమాటా	46
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	46
బీట్‌రూట్	24	మునగకాయలు (కిలో)	52
వంకాయలు (తెలుపు)	36	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	34	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	22	దేవుడు చిక్కుడు	72
క్యాబేజీ	13	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	14	వెల్లుల్లి	55
కాప్సికమ్	48	కాలీఫ్లవర్	30
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	46
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	40
కీరదోస	22	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	20

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	70.00	70.00
విత్ స్కిన్	98.00	110.00
స్కిన్ లెస్	116.00	120.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	318
విజయనగరం	322
శ్రీకాకుళం	322

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

పిల్లనీయలేదని పీక కోసేశాడు

- హత్య కేసులో యువకుడి అరెస్టు
- యువతి తండ్రిని మద్యం మత్తులో దింపి ఘాతుకం
- నిందితుడు పార్వతీపురం వాసి

పెదగంట్యాడ, ఆగస్టు 1 : తనతో వివాహానికి అంగీకరించలేదనే అక్కసుతో యువతి తండ్రిని హతమార్చిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం న్యూపోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో న్యూపోర్టు ఇన్‌చార్జి ఏసీపీ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

పార్వతీపురం దిబ్బలపూడివలస గ్రామానికి చెందిన లక్ష్మణరావు గాజువాకలోని సీతారామ్‌నగర్‌లో ఉంటున్న తమ అక్క రమ, బావ శ్రీరాములు ఇంట్లో ఏడాదిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో వారు ఉంటున్న ఇంటి యజమాని మొల్లి పైడారావు కుమార్తె దివ్యపై మనసు పడ్డాడు. దీంతో దివ్యకు తనతో వివాహం చేయాలంటూ పైడారావును కోరాడు. అయితే, తన కుమార్తెకు ఇది వరకే పెళ్లి నిశ్చయమైందని, ఈ ఏడాది ఆగస్టు 6న వివాహం కూడా ఉందని, కనుక అటువంటి ఆశలేవీ పెట్టుకోవద్దని పైడారావు తెగేసి చెప్పారు. ఈ క్రమంలో పైడారావుపై కక్ష పెట్టుకున్న లక్ష్మణరావు అతడిని ఎలాగైనా మట్టుబెట్టాలని నిశ్చయించుకున్నాడు.

ఈ నేపథ్యంలో పైడారావుకు మద్యం అలవాటు ఉండడంతో ఆ వంకతో అతడితో స్నేహం చేశాడు. వీరిద్దరూ తరచూ కలిసి మద్యం తాగేవారు. ఈ క్రమంలో గత నెల 26న రాత్రి 9 గంటల సమయంలో మద్యం తాగేందుకు వెళదామని చెప్పి పైడారావును పెదగంట్యాడలోని పెంటమాంబ ఆలయంలోని ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటలు అవుతున్నా పైడారావు ఇంటికి చేరకపోవడంతో అతడి కుమార్తె దివ్య తండ్రికి ఫోన్ చేసి ఆరా తీసింది. అయితే, తాను వచ్చేసరికి కాస్త ఆలస్యం అవుతుందని, తన కోసం ఇంటి బయట మంచం వేసి మీరు పడుకోండి' అంటూ పైడారావు చెప్పాడు.



విలేఖరులతో మాట్లాడుతున్న న్యూపోర్టు ఇన్‌చార్జి ఏసీపీ ప్రవీణ్‌కుమార్, (వెనుక) నిందితుడు లక్ష్మణరావు

అప్పటికే పక్కా వ్యూహంతో వున్న లక్ష్మణరావు అనంతరం పైడారావుకు మత్తు మందు కలిపిన మద్యాన్ని మరికొంత తాగించాడు. తనతో ముందే తెచ్చుకున్న సుత్తితో మత్తులో ఉన్న పైడారావు తలపై మోది తీవ్రంగా గాయపరిచి, బ్లేడుతో గొంతు కోసి హతమార్చాడు. అనంతరం అక్కడ నుంచి పరారయ్యాడు.

దీనిపై మృతుడు కుమార్తె దివ్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు లక్ష్మణరావుగా నిర్ధారించుకున్నారు. అతడు స్థానిక దల్లివానిపాలెం గ్రామంలోని తన స్నేహితుడు శ్రీను ఇంట్లో తలదాచుకుంటున్నట్టు తెలుసుకుని అరెస్టు చేశారు. ఈ సమావేశంలో న్యూపోర్టు సీఐ సోమశేఖర్, ఎస్‌ఐ భాస్కరరావు, నారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జీవీఎంసీ ఇంజనీర్లకు చార్జిమెమోలు

- పనుల పర్యవేక్షణపై నిర్లక్ష్య ఫలితం
- మూడు జోన్లలో 19 పనుల్లో నాణ్యత లోపం
- క్వాలిటీ కంట్రోల్ థర్డ్‌పార్టీ నివేదిక

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో ఇంజనీరింగ్ పనుల్లో నాణ్యత లోపంపై జీవీఎంసీ అధికారులు ఒక్కసారిగా జూలు విదిల్చారు. పనులను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్టు గుర్తించిన జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ దీనికి అడ్డుకట్టవేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు జరుగుతున్న తీరును పరిశీలించి నివేదిక అందజేయాలని జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్‌ను ఆదేశించారు. దీంతో ఆయన జోన్-4, జోన్-5, జోన్-6 పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. తన పరిశీలనలో వెల్లడైన విషయాలతో పాటు పనుల్లో నాణ్యతను పరిశీలించే క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ (థర్డ్ పార్టీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా మూడు జోన్లలో 19 పనుల్లో నాణ్యత లోపించినట్టు గుర్తించారు. ఇందుకు బాధ్యులైన ఏఈలు, డీఈలు, ఈఈలకు కమిషనర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు చార్జిమెమోలు జారీ చేశారు. జీవీఎంసీ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంజనీర్లకు చార్జిమెమోలు జారీ చేయడంతో ఇంజనీరింగ్ విభాగంలో చర్చనీయాంశంగా మారింది.

జీవీఎంసీ పరిధిలో ఏటా సుమారు రూ.500 కోట్ల ఇంజనీరింగ్ పనులు నిర్వహిస్తుంటారు. ఆయా పనులను అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ) సమక్షంలోనే జరగాల్సి ఉంటుంది. పనుల్లో వాడే ఇసుక, పిక్క, సిమెంట్ వంటివన్నీ ప్రమాణాల ప్రకారం వుండడంతో పాటు వాటిని తగిన నిష్పత్తిలో కలిపి పనుల్లో వాడాల్సి వుంటుంది. అలాగే పనులు జరిగిన తర్వాత వాటరింగ్ సక్రమంగా చేయాల్సి వుంటుంది. ఆయా పనులన్నీ ఏఈల సమక్షంలోనే జరగడంతో పాటు సంబంధిత వార్డుల డీఈలు, జోన్ల ఈఈలు కూడా నిరంతరం పర్యవేక్షించాలి. అయితే కొంతమంది ఇంజనీర్లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పనుల వద్దకు వెళ్లకుండా వుండిపోతుంటారు. ఒకవేళ వెళ్లిన ప్రమాణాలను పట్టించుకోరు. దీంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు ముగించి వేస్తున్నారు. నాణ్యతను పరిశీలించేందుకు వచ్చే థర్డ్‌పార్టీని కూడా ఇంజనీర్ల దన్నుతో ఏదోలా మేనేజ్ చేసేస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. దీనివల్ల పనుల్లో నాణ్యత లోపించి కొద్ది రోజులకే నిర్మాణాలు మరమ్మత్తులకు గురవుతున్నాయి. ఈ విషయం కమిషనర్ హరినారాయణన్ దృష్టికి రావడంతో సీఈ దుర్గాప్రసాద్‌ను సమస్య పరిష్కారానికి చర్యలు తప్పనిసరి అని ఆదేశించారు. దీంతో సీఈ దుర్గాప్రసాద్ నేరుగా పనులు చేపడుతున్న ప్రాంతాలకు వెళ్లి పనులు జరుగుతున్న తీరుతో పాటు ఇంజనీర్ల పనితీరును పరిశీలించారు. తన పరిశీలనతోపాటు థర్డ్‌పార్టీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నాణ్యత లోపించినట్టు తేలిన పనులను గుర్తించి కమిషనర్‌కు నివేదించారు. ఆయన ఆదేశం మేరకు మూడు జోన్లలో 19 పనుల్లో నాణ్యత లోపించినట్టు తేలడంతో బాధ్యులైన ఏఈలు, డీఈలు, ఈఈలకు సీఈ దుర్గాప్రసాద్ నాలుగు రోజుల కిందట చార్జిమెమోలను జారీ చేశారు.

ఉపాధ్యాయుల ధర్నా రేపు

విశాఖపట్నం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమం కొనసాగించి, ఆంగ్ల మాధ్యమం రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ప్యాఫ్టో ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10:30 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్నట్టు ప్యాఫ్టో భాగస్వామ్య డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.మధు తెలిపారు. ఇంకా మరికొన్ని అపరిష్కృత సమస్యలపై ఆందోళన కొనసాగుతుందని, టీచర్లంతా ధర్నాలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఒకేరోజు నలుగురు గిరిజనుల మృతి

- వాంతులు విరేచనాలతో ఇద్దరు..
- రక్తహీనతతో మరొకరు మృత్యువాత
- పాముకాటుతో ఒకరు..


పాడేరు, ఆగస్టు 1 : విశాఖ మన్యంలో మంగళవారం ఒక్కరోజే నలుగురు గిరిజనులు మృతిచెందారు. డుంబ్రిగుడ కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న రూడి బుజ్జి రక్తహీనతతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృతి చెందింది.

పాడేరు మండలం జి.ముంచంగిపుట్టు గ్రామానికి చెందిన వంపూరు జానకమ్మ (45)ను మంగళవారం తెల్లవారుజామున పాము కాటేసింది. ఆమెను పాడేరు ఏరియా ఆస్పత్రికి తీసుకురాగా అప్పటికే ఆమె మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామానికి చెందిన శిరగం నూకరాజు (45) వాంతులు, విరేచనాలతో స్థానిక ఏరియా ఆస్పత్రిలో మూడు రోజులుగా వైద్యసేవలు పొందుతూ మంగళవారం పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. అలాగే పాడేరు మండలం కుజ్జెలికి చెందిన గెమ్మెలి సత్యవతి (20) సోమవారం రాత్రి నుంచి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో బాధపడుతుండడంతో కుటుంబసభ్యులు మంగళవారం స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే మార్గమధ్యంలోనే ఆమె మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

బస్సులో బాంబు పేలుడు

డముకు వ్యూపాయింట్ వద్ద సంఘటన

అనంతగిరి/అనంతగిరి-రూరల్ : విశాఖ ఏజెన్సీలోని అనంతగిరి మండలం డముకు వద్ద మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సులో నాటుబాంబు పేలింది. ఈ పేలుడుకు బస్సు వెనుక భాగంలో అద్దాలు పగిలిపోయాయి. అలాగే బస్సులో ఒకచోట పెద్ద రంధ్రం ఏర్పడింది. ప్రయాణికులు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. వివరాలిలా వున్నాయి. ఎస్.కోట డిపోకు చెందిన బస్సు విశాఖ నుంచి డుంబ్రిగుడ మండలం కించుమండ బయలుదేరింది. ఘాట్‌రోడ్డులో డముకు సమీపంలోని వ్యూపాయింట్ వద్దకు వెళ్లేసరికి పెద్ద శబ్దంతో పేలుడు సంభవించి మొత్తం పొగ అలముకుంది. బస్సును డ్రైవర్ నిలిపివేయడంతో ప్రయాణికులంతా కిందకు దిగిపోయారు. సుమారు 20 నిమిషాలపాటు పొగ అలాగే వుండిపోవడంతో ఏం జరిగిందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. పొగ తగ్గిన తరువాత అంతా పరిశీలించగా బస్సులో వెనుక నుంచి మూడో సీటు కింద పేలుడు సంభవించినట్టు గుర్తించారు. అక్కడ పెద్ద రంధ్రం పడి వుంది.



నాటుబాంబు పేలుడు ధాటికి పగిలిన బస్సు అద్దాలు

బస్సు వెనుక వున్న అద్దాలు పూర్తిగా ధ్వంసం కాగా గాజుపెంకులు సీట్లపై పడ్డాయి. ఆ వెనుక సీట్లో వున్న శ్రీకాకుళం జిల్లా బానాది గ్రామానికి చెందిన అప్పాబత్తుల నారాయణరావుకు భారీ శబ్దంతో చెవులు వినిపించకుండా పోయాయి. అలాగే బస్సులో ప్రయాణిస్తున్న సికింద్రాబాద్‌కు చెందిన కుమారస్వామి అనే పర్యాటకునికి స్వల్పగాయాలయ్యాయి. విషయాన్ని డ్రైవర్,కండక్టర్ అనంతగిరి పోలీసులకు సమాచారం అందించగా మావోయిస్టు అమరవీరుల సంస్మరణ ఉత్సవాల కారణంగా సంఘటనా స్థలానికి వెంటనే చేరుకోలేకపోయారు. బస్సును అనంతగిరి స్టేషన్‌కు తీసుకువెళ్లాల్సిందిగా డ్రైవర్‌కు అరకులోయ సీఐ వెంకునాయుడు సూచించారు. పోలీసులు ప్రయాణికులను విచారిస్తున్నారు.

పోలీసులు అదుపులో వ్యభిచార నిర్వాహకులు?

ఆశీల్‌మెట్ట : గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్టు తెలిసింది. ఆశీల్‌మెట్టలో గల ఓ హోటల్‌లో వ్యభిచారం జరుగుతున్నట్టు సమాచారం అందడంతో దాడి చేసి యువతులు, విటులను మూడో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం.

విత్తన బంతులతో పచ్చదనం పెంపు


విత్తన బంతులను తయారు చేసిన కళాశాల విద్యార్థినులు

పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పిస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలు

...తయారీ, వినియోగం గురించి వివరిస్తున్న నిర్వాహకులు

మల్కాపురం, ఆగస్టు 1: ఒకప్పుడు అడవులు, చెట్లు ఎక్కువగా ఉండడం వల్ల పక్షులన్నీ స్వేచ్ఛగా విహరించేవి. అనేక రకాల పక్షులు అలా విహరించడం ద్వారా అవి సేకరించే ఆహారం లోని గింజలు, విత్తనాలు వివిధ ప్రాంతాలలో పడి మొక్కలు వంటివి పెరిగేవి. అయితే రానురాను చెట్లను నరికేయడం వల్ల వివిధ రకాల పక్షులు కూడా అంతరించి పోయాయి. దీంతో సామాజిక వనాలు, వృక్షాలు అంతంతమాత్రంగానే మిగిలాయి. 'వనం-మనం' పేరుతో నాలుగైదు మొక్కలను నాటితే ప్రకృతిని కాపాడులేమని, భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే ఏదో సాధించాలనే తపనతో విశాఖలోని గ్రీన్ క్లైమెట్, బాపూజీ రూరల్ ఎన్‌లైన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ, పర్యావరణ మార్గదర్శి విశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ సేవా పథకం తమవంతు పనులు చేపడుతున్నాయి. ఇందులో భాగంగా విత్తన బంతులు తయారు చేసే విధానాన్ని విద్యార్థుకు తెలియజేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు పాఠశాలలు, కశాశాలలకు బృందంగా వెళుతూ విత్తన బంతుల తయారీ, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. విత్తన బంతుల తయారీ కోసం సింహాచలంలోని గోశాల నుంచి శ్రేష్ఠమైన ఆవుపేడను వినియోగిస్తున్నారు.


విత్తన బంతుల గురించి కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విత్తన బంతులు తయారుచేసే విధానం

మనం నిత్యం అనేక రకాల కూరగాయలు, పండ్లను ఆరగిస్తూ వాటి గింజలను వృథాగా పడేస్తుంటాం. అలాకాకుండా ఆ గింజలను తుడిచి, ఎండబెట్టి... బాగా ఎండిన తర్వాత మట్టి, పేడను కలిపి బంతుల్లా తయారుచేస్తారు. అనంతరం సేకరించిన గింజలను ఆ బంతులలో కలిపి మళ్లీ ఎండబెట్టాలి. అలా ఎండిన బంతులను వర్షాకాలంలో మొక్కలు ఎక్కువగా లేనిచోట, రహదారికి ఇరువైపులా వెదజల్లితే మొక్కలు మొలిచి వనాలుగా మారుతాయి. ఇలా వేసిన వాటికి నీరు వేయాల్సిన అవసరం కూడా ఉండదు. కాగా విత్తనాలను గృహాల నుంచి, అడవుల నుంచి వృక్షాల నుంచి సేకరించవచ్చు. ఉదాహరణకు పనసతొనలు, సీతాఫలాలు, సపోటాలు, మామిడి, నేరేడు పండ్లు వంటి వాటిని మనం తింటాం గాని వాటి గింజలను బయట పారేస్తుంటాం. అలా పారేయకుండా వాటిని జాగ్రత్తపరిచి విత్తన బంతులను తయారుచేసి అనువైన ప్రదేశాలలో వెదజల్లితే పచ్చదనం పెరిగి వాతావరణం సస్యశ్యామలంగా ఉంటుంది. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా అమరావతి చుట్టూ విత్తన బంతులను హెలికాప్టర్ ద్వారా వెదజల్లి వీటి ఆవశ్యకతను తెలియజేశారు. అయితే ఈ విత్తన బంతుల వినియోగం గురించి దేశమంతా ప్రచారం కల్పిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.


విత్తనాలు వెతుకుతున్న విద్యార్థులు

ప్రజా ఉద్యమంగా మారాలి



విత్తన బంతుల కార్యక్రమం ప్రజా ఉద్య మంగా మారినప్పుడే పచ్చదనం సర్వత్రా వ్యాపిస్తుంది. అప్పుడు ఆక్సిజన్ కొరత ఉండదు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. దీనిల్ల భూ తాపం కూడా తగ్గుతుంది. పర్యావరణ సమస్యలకు ఇది దివ్యౌషధం.

-వై.అనసూయదేవి, జాతీయసేవా పథకం ప్రొగ్రామ్ అధికారి, సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల అధ్యాపకురాలు

సామాజిక వనాలను సృష్టించవచ్చు



ఏటా 170 లక్షల హెక్టార్ల అడవులు అభివృద్ధి పేరుతో మాయమవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళికి ముప్పు తప్పదు. దీనికి సరైన మందు విత్తన బంతుల తయారీ. వీటిని విరివిగా ఖాళీ ప్రదేశాల్లో వెదజల్లడం ద్వారా సులభంగా సామాజిక వనాలను సృష్టించవచ్చు. **-సౌరవ్ సేర్, బీటెక్ విద్యార్థి**

ఏజెన్సీలకు భోజనం?

పథకం కేంద్రీకృతం

మైదానప్రాంతంలో తొమ్మిది-చోట్ల వంటశాలలు

అక్కడ తయారుచేసి చుట్టుపక్కల పాఠశాలలకు సరఫరా

వ్యతిరేకిస్తున్న డ్వాక్రా సంఘాలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్రీకృతం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. విశాఖ నగరంలో రెండు సంస్థలు భోజనం తయారుచేసి పాఠశాలలకు సరఫరా చేస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఇదే విధానం అమలుచేసేవారు. అయితే గ్రామాల్లో మాత్రం డ్వాక్రా సంఘాలు లేదా కొందరు మహిళలు భోజనం తయారు చేస్తున్నారు. బిల్లుల మంజూరు నుంచి వంటశాలలు, గ్యాస్‌కు ఇబ్బందులు వున్నప్పటికీ బడి పిల్లలకు భోజనం పెడుతున్నారు. అయితే రెండు, మూడు మండలాలు ఒక ఏజెన్సీకి అప్పగిస్తే పథకం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వంటశాలలను కేంద్రీకృతం చేయాలని నిర్ణయించింది.

సుమారు పదిహేను వేల నుంచి పాతిక వేల మంది పిల్లలకు ఒకేచోట భోజనం సిద్ధం చేసేలా కేంద్రీకృత వంటశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. దీనిపై విద్యాశాఖ క్షేత్రస్థాయిలో సర్వే చేసి జిల్లాలో తొమ్మిదిచోట్ల సెంట్రలైజ్డ్ కిచెన్ షెడ్లు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. ప్రతిపాదిత జాబితాలో చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమిలి మండలం చిట్టివలస జిల్లాపరిషత్ ఉన్నత



పాఠశాల (బాలురు), పెదగంట్యాడ మండలం బి.దుగ్గవానిపాలెం, అచ్యుతాపురం కేజీబీవీ సమీపంలోని పాత సాంఘిక సంక్షేమ హాస్టల్, తాళ్లపాలెం ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల, సింహాచలం ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల, ఎస్.రాయవరం మండలం నారాయణపట్నం ఉన్నత పాఠశాల, నర్సీపట్నం ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల వున్నాయి. ఇక్కడ వంటశాలలు ఏర్పాటుచేసి భోజనం తయారుచేసి చుట్టుపక్కల వున్న ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ పథకం నుంచి ఏజెన్సీ పాఠశాలలను మినహాయించారు. ఏజెన్సీలో పాఠశాలలకు భోజనం సరఫరా చేయడం సాధ్యంకాదని అధికారులు నిర్ణయించారు. అంటే అక్కడ పాత విధానమే కొనసాగుతుంది. అయితే ప్రభుత్వ ప్రతిపాదనను డ్వాక్రా సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. కష్టమో నష్టమో...వేల మంది గ్రామీణ మహిళలు మధ్యాహ్న భోజన పథకంతో పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. బిల్లుల మంజూరుకు మూడు నెలల సమయం పడుతున్నా ఓపికపడుతూ పిల్లలకు ఇబ్బందిలేకుండా భోజనం అందిస్తున్నారు. అయితే కొన్నిచోట్ల భోజన పథకం నిర్వహణపై విమర్శలు రావడంతో పాఠశాలల్లో వంట ఎత్తివేతకు టీచర్లు మొగ్గుచూపుతున్నారు. ఎందుకంటే ప్రతిరోజు ఉదయం వంటకు సామగ్రి సరఫరా నుంచి మధ్యాహ్న సమయంలో పిల్లలు తింటున్నారా? లేదా? రుచిగా వుందా?...ఎంత మంది హాజరయ్యారనే వివరాలను ఆన్‌లైన్‌లో విద్యాశాఖకు పంపాలి. వంటశాలలు, తాగునీరు సదుపాయం, భోజనం ముగియగానే పరిసరాలు శుభ్రం చేయడం నుంచి భోజనం నాణ్యత బాగాలేకపోయనా పాఠశాల హెచ్‌ఎందే బాధ్యత. ఐదు వందలకు మించి విద్యార్థులున్న పాఠశాలల్లో మధ్యాహ్న భోజననిర్వహణతో ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రతిపాదనను ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవల్సి వుంది.

మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి ఏప్రిల్ వరకు బిల్లులు బట్వాడా చేశారు. ఆ తరువాత బడ్జెట్ విడుదల చేసినా ట్రెజరీలో బిల్లులు నిలిపివేశారు. అయితే డ్వాక్రా సంఘాలు ఆందోళన చేయడంతో గత నెలలో బిల్లులు మంజూరుచేశారు. కాగా పాఠశాలలు తెరిచిన తరువాత అంటే జూన్ 12 నుంచి మాత్రమే బిల్లులు ఇవ్వాల్సి వుంది. టీచర్ల బదిలీలు నిర్వహణలో బిజీగా వున్న విద్యాశాఖ త్వరలో జూన్, జూలై నెలల బిల్లులు చెల్లించాలని నిర్ణయించింది. కాగా ఈ పథకం ప్రారంభంలో విశాఖ నగరంలో నాంది సంస్థ నిర్వహించేది. తరువాత ఈ సంస్థపై విమర్శలు రావడంతో పథకం బాధ్యతల నుంచి తప్పించి ఇస్కాన్, అక్షయపాత్రకు అప్పగించారు. ప్రస్తుతం నగరంలో 145 పాఠశాలలకు ఈ రెండు సంస్థలు భోజనం సరఫరా చేస్తున్నాయి.

వారానికి మూడు రోజులు గుడ్డు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇకపై వారానికి మూడు రోజులు (సోమ, బుధ, శుక్రవారాలు) గుడ్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఉత్తర్వులు మంగళవారం నుంచి అమలులోకి వస్తాయి. జిల్లాలో 2.7 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ఇప్పటివరకు వారానికి రెండు రోజులు గుడ్లు సరఫరా చేయాలని ఆదేశించినా ఎక్కువచోట్ల అమలుకావడం లేదు. గుడ్డు సరఫరాకు వంట ఏజెన్సీలు అనేక కుంటిసాకులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గుడ్ల సరఫరాను జిల్లాకొక ఏజెన్సీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి టెండర్లు ఆహ్వానించింది. విశాఖ జిల్లాలో గుడ్లు సరఫరా చేసే అవకాశం యునైటెడ్ ట్రేడర్స్ అనే సంస్థకు దక్కించుకుంది. గుడ్డుకు రూ.2.35 పైసలు ప్రభుత్వం చెల్లిస్తోంది. గుడ్లు సరఫరాలో అవకతవకలు అరికట్టేందుకు వాటికి రంగులతో ముద్ర వేయాలని నిర్ణయించింది. నెలలో ప్రతి వారానికి ఒక రంగు గుడ్డు ఇవ్వాలి. మొదటి వారం పసుపు, రెండోవారం ఆకు పచ్చ, మూడోవారంలో నీలం, నాల్గవ వారం ఎరువు, ఐదో వారం గోధుమ రంగుతో కూడిన స్టాంపు వేయాల్సి వుంటుంది. ముందు నెలలో విద్యార్థుల హాజరు శాతం మేరకే మరుసటి నెలకు గుడ్లు సరఫరా చేస్తారు. ప్రభుత్వం ఖరారుచేసిన ఏజెన్సీ మాత్రమే గుడ్లు సరఫరా చేయాలి తప్ప వంట వండే ఏజెన్సీలకు సంబంధం లేదు. వంట ఏజెన్సీలకు గుడ్డు ధర మినహాయించి మిగిలిన బిల్లు చెల్లిస్తారు.

ఏజెన్సీ ఖరారు...రూ.2.35 చొప్పున ప్రభుత్వం చెల్లింపు



నగరంలో పిల్లలకు లేనట్టేనా?

అయితే విశాఖ జిల్లాలో నగరం తప్ప మిగిలిన ప్రాంతాల్లో గుడ్లు సరఫరా చేస్తారు. నగరంలో హిందూ ధార్మిక సంస్థలైన ఇస్కాన్, అక్షయపాత్ర ఇక్కడ 145 పాఠశాలల పిల్లలకు భోజనం సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వంతో ఒప్పంద సమయంలోనే గుడ్డు ఇవ్వలేమని ఈ రెండు సంస్థలు పేర్కొన్నాయి. అందువల్ల నగరంలో 145 పాఠశాలల్లో గుడ్డు ఇవ్వరు. పాఠశాలల పిల్లలకు వారానికి మూడు గుడ్లు ఇవ్వడంతో వారిలో పోష్టికాహార విలువలు పెరుగుతాయని ఉపాధ్యాయ సంఘ నేత డి.మధు అభిప్రాయపడ్డారు.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..
1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్తాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరతనాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెనూ:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత్త:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఏటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఏటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి, చెన్నై, మదురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyకి చెందిన Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్

14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవిందఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా

19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హర్డింజ్ డి) పాల్ రిచర్డ్


21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సీ సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సార్వభౌమం కింద ఉంటూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హర్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి 2) ఎ 3) సి 4) బి 5) ఎ 6) డి 7) సి
8) ఎ 9) బి 10) సి 11) డి 12) బి 13) ఎ 14) ఎ
15) డి 16) ఎ 17) బి 18) సి 19) డి 20) బి 21) సి 22) ఎ 23) డి
24) బి 25) ఎ 26) సి 27) డి 28) ఎ 29) బి 30) డి 31) సి 32) బి
33) డి 34) ఎ 35) డి 36) డి 37) సి 38) బి 39) ఎ 40) బి 41) డి
42) సి 43) ఎ 44) బి 45) సి 46) బి 47) సి 48) డి 49) బి

ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబీసీలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ ఖాళీలు: 142
ట్రేడ్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, ధోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

జీవో 279పై రగడ

... మొదటి పేజీ తరువాయి

మరోవైపు నిరవధిక సమ్మెకు నోటీసులు అందజేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల రెండున అమరావతిలో జరిగే చర్చలకు హాజరుకావాలని కార్పొరేషన్లలోని కార్మిక సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. చర్చల సారాంశాన్ని బట్టి జీవీఎంసీ గుర్తింపు సంఘం తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనుంది.

జీవీఎంసీ పరిధిలో ప్రతిరోజూ వెయ్యి మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. దీనిని ఇళ్ల నుంచి సేకరించడంతోపాటు రోడ్లు ఊడ్చడం, సేకరించిన చెత్తను సూయిజ్‌ఫామ్‌లకు అక్కడి నుంచి వాహనాల్లో డంపింగ్‌యార్డుకు తరలించేందుకు ఎనిమిది జోన్ల పరిధిలో ప్రజారోగ్య విభాగంలో 900 మంది శాశ్వత ఉద్యోగులు, 4,139 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం రెండు, మూడు వార్డులను ఒక ప్యాకేజీగా విభజించి పారిశుధ్య నిర్వహణ పనులను స్థానికంగా వుండే సొసైటీలకు అప్పగించారు. కార్మికుల వేతనాలను ఆయా సొసైటీల ద్వారా జీవీఎంసీ చెల్లింపులు జరుపుతుంది. పనుల పర్యవేక్షణకుగానూ సొసైటీలకు కొంతమొత్తాన్ని కమీషన్ కింద చెల్లిస్తుంది. దీనివల్ల కార్మికులు సక్రమంగా పనిచేసేలా సొసైటీల నిర్వాహకులు ప్రత్యక్షంగా పర్యవేక్షించడంతోపాటు అధికారులు కూడా తనిఖీలు చేసి తక్షణచర్యలు చేపట్టేందుకు అవకాశం వుంటోంది. అయితే ఇప్పుడున్న విధానాన్ని రద్దు చేసి రాష్ట్రవ్యాప్తంగా వున్న కార్పొరేషన్లలో పారిశుధ్య నిర్వహణ పనులను గ్లోబల్ టెండర్ల ద్వారా ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం జీవో నంబర్ 279ని రూపొందించి కొన్నాళ్ల కిందట జారీచేసింది. దీనిప్రకారం పారిశుధ్య నిర్వహణ పనుల నుంచి సొసైటీలను తొలగించడంతోపాటు జీవీఎంసీ కూడా పారిశుధ్య నిర్వహణ బాధ్యతల నుంచి వైదొలగనుంది. గ్లోబల్ టెండర్లలో పనులను దక్కించుకున్న ఏజెన్సీయే పారిశుధ్య కార్మికులను నియమించుకుని వారితో పనులు చేయించుకుంటుంది. శాశ్వత ఉద్యోగులు మాత్రం జీవీఎంసీకి బదలాయించబడతారు. ఇదిలావుండగా జీవో నంబర్ 279 కార్మికుల పొట్టకొట్టడంతోపాటు సర్వీసు ఛార్జీల రూపంలో నగరవాసులపై ఆర్థిక భారం మోపుతుందని, పారిశుధ్య పనుల నిర్వహణలో ఏకస్వామ్యం ఏర్పడి పనుల్లో నాణ్యత లోపిస్తుందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. కార్మికుల పొట్టకొట్టే జీవో నంబర్ 279ని ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని జీవీఎంసీ గుర్తింపు సంఘం నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇందుకోసం గతనెలలో 11 నుంచి మూడు రోజులపాటు తాత్కాలిక సమ్మె నిర్వహించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం జీవో అమలును వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. తాజాగా మళ్లీ 279 అమలుకు పావులు కదుపుతుండడంతో జీవో అమలు నిర్ణయాన్ని ఉపసంహరించుకోని పక్షంలో ఏ క్షణంలోనైనా నిరవధిక సమ్మెకు దిగుతామని పేర్కొంటూ సోమవారం మరోసారి జీవీఎంసీ అదనపు కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసింది. సమ్మెకు కార్మికులను సమాయత్తం చేసేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (గుర్తింపు సంఘం) కార్యవర్గం ముఖ్యకమిటీ సమావేశం సంఘం కార్యాలయం ఆవరణలో మంగళవారం సమావేశమైంది.



జీవో రద్దు చేయకపోతే సత్తా చూపిస్తాం

కార్మికుల పొట్టకొట్టడంతోపాటు నగరవాసులపై ఆర్థిక భారం మోపేలా రూపొందించిన జీవో నంబర్ 279ని రద్దు చేయని పక్షంలో కార్మికుల సత్తా ఏమిటనేది ప్రభుత్వానికి చూపిస్తాం. జోన్లవారీగా వున్న డ్రైవర్ సంఘాలు, నీటిసరఫరా విభాగంలోని శాశ్వత, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, డ్రైవర్లను త్వరలో చేపట్టబోయే నిరవధిక సమ్మెలో భాగస్వామ్యులను చేస్తున్నాం.

ఎం.ఆనందరావు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు



విధిలేని పరిస్థితుల్లోనే నిరవధిక సమ్మె

పారిశుధ్య నిర్వహణ పనులను ప్రైవేటుపరం చేసేలా రూపొందించిన జీవో 279ని ఉపసంహరించుకోవాలంటూ అనేక రకాలుగా ఒత్తిడి తెచ్చినా ప్రయోజనం లేకపోవడంతో విధిలేని పరిస్థితిలోనే నిరవధిక సమ్మెకు దిగాలని నిర్ణయించాం. ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీయడం విచారకరం. ఇప్పుడున్న విధానాన్నే కొనసాగించేందుకు రాష్ట్రంలోని మిగిలిన కార్పొరేషన్లలోని కార్మిక సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాం.

లంకా భాస్కర్, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ

గ్యాస్ బండ

... మొదటి పేజీ తరువాయి

ప్రతి నెలా సగటున ఒక గ్యాస్ సిలిండర్‌ను వినియోగిస్తుంటారు. సోమవారం సిలిండర్ (14.2 కిలోలు) ధర రూ.524 వుంది. ఈ మొత్తాన్ని గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్‌కి అందజేస్తే అందులో 36 నుంచి 40 రూపాయలు సబ్సిడీ కింద వినియోగదారుడి బ్యాంక్ ఖాతాకు జమ అవుతోంది. అంటే సబ్సిడీ రూపంలో ప్రతినెలా రూ.5.4 కోట్లు నగరవాసులకు అందుతోంది. అయితే తాజా నిర్ణయం కారణంగా సబ్సిడీగా వినియోగదారుడికి చేరుతున్న మొత్తంలో నుంచి ప్రతి నెలా రూ.4 చొప్పున తగ్గుతుంది. ఇలా తొమ్మిది నెలలపాటు నాలుగు రూపాయల చొప్పున పెంచి సబ్సిడీ ఎత్తివేస్తుంది. ఈ నిర్ణయం వల్ల సంపన్న వర్గాలపై పెద్దగా ప్రభావం పడకపోయినా, నిరుపేద, మధ్య తరగతి ప్రజలపై మాత్రం కొంత ప్రభావాన్ని చూపుతుందని వామపక్షాలు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే కిరోసిన్, పంచదారపై సబ్సిడీని ఎత్తేయడంతో ఇబ్బందిపడుతున్న సామాన్యులకు తాజా నిర్ణయం మరింత ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొంటున్నారు.

కార్పొరేట్ల కోసం పేదలకిచ్చే సబ్సిడీని ఎత్తేస్తున్నారు



కేంద్ర ప్రభుత్వం చెప్పకుండానే ప్రపంచబ్యాంకు సరళీకరణ విధానాలను అమలుచేసేస్తోంది. అందులో భాగంగానే కార్పొరేట్ సంస్థలు, దిగ్గజాలకు రాయితీలు ఇచ్చేందుకు సామాన్యులకు ఇస్తున్న సబ్సిడీలను ఎత్తేస్తోంది.

సీహెచ్ నర్సింగరావు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు

సిటీ డైరీ

- ఉదయం 9 గంటల నుంచి వీజేఎఫ్‌లో రక్తదాన శిబిరం
- ఉదయం 9:45 గంటలకు ఐఐఎం క్యాంపస్‌లో గోగ్రీన్ కార్యక్రమం
- ఉదయం 11:30 గంటలకు కంచరపాలెంలో మద్యం దుకాణాలు ఎత్తివేయ్యాలని ఐద్వా ఆధ్వర్యంలో ర్యాలీ
- ఉదయం 11:30 గంటలకు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద అంగన్ వాడీ కేంద్రాలు కుదింపును నిరసిస్తూ ధర్నా
- సాయంత్రం 4 గంటలకు శ్రీకృష్ణ విద్యామందిరంలో పింగళి వెంకయ్య 14 వ జయంతి కార్యక్రమం

భూకుంభకోణంలో దోషులను తప్పించే కుట్ర

వైసీపీ అధికార ప్రతినిధి కొయ్యు ప్రసాదరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కొయ్యప్రసాదరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విశాఖ భూకుంభకోణంలో అసలు దోషులను తప్పించే కుట్ర జరుగుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలో జరిగిన భూకుంభకోణంలో ఆర్డీవో కీలక పాత్ర పోషించారని సాక్షాత్తూ ఎమ్మెల్యే పీలా గోవింద్ జిల్లాకలెక్టర్‌కు ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆర్డీవోపై చర్యలు తీసుకోకపోవడంలో పెద్ద కుట్ర దాగి వుందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆర్డీవో స్థాయి అధికారులపై ఆరోపణలు వస్తుండడంతో భూకుంభకోణం విచారణ సిట్ స్థాయిని దాటిపోయిందని, తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉద్దానం బాధితులకు భరోసానిచ్చేందుకు విశాఖ వచ్చిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మధురవాడ సదస్సులో పాల్గొని కూడా అక్కడ తీవ్ర స్థాయిలో దుమారం రేపుతున్న భూకుంభకోణాలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో వైసీపీ మహిళా నేత ఉషాకిరణ్, పక్కిదివాకర్, రొంగలి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

రూ.13 లక్షలు దోచుకున్న కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

సీతంపేట: ఒక యువకుడిని మభ్యపెట్టి మాయమాటలు చెప్పి రూ.13 లక్షలు దోచుకున్న కేసులో ప్రధాన నిందితుడిని నాలుగో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం.. నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న చక్రధర్‌దాస్ రైల్వేలో ఉద్యోగం చేసి పదవీ విరమణ చేశాడు. అతనికి వచ్చిన డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమచేశాడు. దాస్ కుమారిడికి ఫోనులో ఒక యువతి చక్కగా మాట్లాడి అతనిని మోగ్గులో దించింది. దీంతో ఆ యువకుడు దఫదఫాలుగా రూ.13 లక్షలు రూపాయలు ఆ యువతి బ్యాంక్ ఖాతాలో వేశాడు. దీంతో దాస్ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు కోల్‌కతా వెళ్లి ప్రధాన నిందితుడు హరినందన్ గౌస్ దసీదర్(40)ను అరెస్టు చేసి సమీపంలో గల కోర్టులో హాజరుపరిచారు. దీంతో బాధితులకు అక్కడికక్కడే రూ.మూడు లక్షలలను హరినందన్ గౌస్ ఇచ్చాడు. నిందితుడిని నగరంలోని కోర్టుకు హాజరు పరచనున్నట్టు పోలీసులు తలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహ

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతెన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.


ఈ వంతెన భూ ఉపరి తలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.

ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.


ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్



1. I would if I could, and if I could-n't, how could I? You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం


1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

నవ్వుల్ నవ్వుల్


రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



చుక్కలు కలపండి




దారి కనుక్కోండి



చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి
1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క. చెప్పగలరా? : జాబిలి. జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు. జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.



రూ.300 దర్శనం: ఆగస్టు 8 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : ఖాళీలు లేవు.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 2, 4, 5, 7, 8, 10, 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	33.5	25.0
విమానాశ్రయం	37.0	28.2

బుధవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ మంగళవారం ఉదయం 7.30 గంటలకు 79, ఎయిర్‌పోర్టులో 78, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 84, ఎయిర్‌పోర్టులో 95 శాతంగా నమోదైంది.



గగనం..సప్తవర్ణ శోభితం



నగరంపై కమ్మిన కారుమబ్బులు

సుందరమయం.. నీలాకాశం

మహా నగరంలో మంగళవారం సాయంత్రం గగనంలో సుందర దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్న వాతావరణం ఆ తరువాత ఒక్కసారిగా మారిపోయింది. నీలాకాశం కాస్తా మబ్బులమయమైపోయింది. ఓ పక్క నల్లని కారుమబ్బులు కమ్ముకోగా.. మరోపక్క ఎరుపు, నలుపు, పసుపు, నీలం తదితర వర్ణాలతో ఆకాశం చూపరులకు కనువిందు చేసింది. కాసేపటికి భారీ వర్షం కురిసి ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో నగరవాసులు సేదతీరారు.



మంగళవారం సాయంత్రం జాతీయ రహదారి...



వర్షం కురుస్తున్న వేళ..

తప్పిన పెను ప్రమాదం

తాటిచెట్లపాలెం కూడలిలో రెండు లారీలు, బస్సు ఢీకొన్న వైనం

ఐదుగురికి గాయాలు

తాటిచెట్లపాలెం, ఆగస్టు 1: జాతీయ రహదారి తాటిచెట్లపాలెం సిగ్నల్ పాయింట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వేకువజామున ఈ ఘటన చోటు చేసుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా ఈ ఘటనలో ఐదుగురు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. రైల్వే న్యూకాలనీ మీదుగా తాటిచెట్లపాలెం వైపు బొగ్గు లోడుతో వస్తున్న లారీ... మరోవైపు మద్దిలపాలెం వైపు నుంచి ఐరన్ ఓర్ లోడ్‌తో వస్తున్న లారీ, ఎన్ఏడీ వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు తాటిచెట్లపాలెం జంక్షన్‌కు చేరుకునేసరికి ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ఒక లారీ డివైడర్ మీదకు దూసుకుపోయి సమీపంలోని ప్రహరీని ఢీకొనడంతో అది కూలిపోయింది. కాకినాడ నుంచి నగరానికి వస్తున్న బస్సులో ప్రయాణిస్తున్న సయ్యద్ షాజద్, సయ్యద్ పర్వీన్, సయ్యద్ భాను, రెండు లారీల డ్రైవర్లు ఎన్.కుమార్, జోష్‌కుమార్‌లకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బస్సులో గాయపడిన ప్రయాణికులు ఒడిశాకు చెందినవారని కంచరపాలెం పోలీసులు తెలిపారు.

కాగా ఒడిశాకు చెందిన ఐరన్ ఓర్ లారీ స్టీల్ ప్లాంట్‌కు వెళ్లాల్సి ఉంది. ఈ ప్రమాదం వల్ల రెండు లారీల ముందు భాగం పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆర్టీసీ బస్సుకు కూడా కొంత నష్టం వాటిల్లింది. ఒకే జంక్షన్‌కు వేర్వేరు ప్రాంతాల నుంచి ఒకే సమయంలో భారీ వాహనాలు రావడం వల్లే ప్రమాదం జరిగిందని కంచరపాలెం ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. డివైడర్‌పై నిలిచిపోయిన లారీలను ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పక్కకు తొలగించారు. ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





దెబ్బతిన్న బస్సులోని సీట్లు... పక్కన లారీ ఢీకొనడంతో కూలిన ప్రహరీ

రెండు లారీలు, బస్సు ఢీకొన్న వైనం
ఐదుగురికి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న లారీలు



రైల్వే ప్రైవేటీకరణకు యత్నిస్తే గుణపాఠం తప్పదు

ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్

విశాఖపట్నం: దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైల్వేను ప్రైవేటీకరణకు యత్నిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ తరపున అసోసియేషన్ ద్వైవార్షిక సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం కంచరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద గల కాయిత పైడయ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు ఎంఎ గఫూర్, ఆర్ఆర్ భగత్, అజశర్మలు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రజా భద్రతా సంబంధిత రైల్వేలను కూడా పూర్తిగా ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోపించారు. దీన్ని ఏఐఎల్ఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థంగా తిప్పి కొట్టాలని, ఇందుకోసం పోరాటాలకు ప్రతి రైల్వే కార్మికుడు సిద్ధం కావాలని పిలుపినిచ్చారు. లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలపై ద్వై వార్షిక సమావేశంలో ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు సమస్యలపై ఈ సమావేశం ప్రత్యేక భూమికను పోషిస్తుందన్నారు. కార్మికుల హక్కుల సాధన, రైల్వేలో ఖాళీల భర్తీ కోసం అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. లోకో పైలట్ల అధిక పని ఒత్తిడిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎంఎన్ ప్రసాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ సెక్రటరీ ఎస్కే చౌటే, నవీన్ కుమార్, జీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏఐఎల్ఆర్ఎస్ నేతలు ఎంఎ గఫూర్, ఆర్ఆర్ భగత్, అజశర్మ తదితరులు

వైభవంగా బంగారమ్మ ఉత్సవం

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు

ఆరిలోవ: ధారపాలెంలోని బంగారమ్మ వారి పండుగ ఎం.గాంధీ మాస్టార్, కె.సుబ్బారావు ఆధ్వరంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు విచ్చేసి అమ్మవారి పుట్టను దర్శించుకుని పూజలు చేశారు. ఈసందర్భంగా అమ్మవారి ప్రతిరూపంగా పుట్టను ఆరాధించడం ఆచారంగా వస్తోందని కమిటీ అధ్యక్షుడు గాంధీ తెలిపారు. పైనాపిల్‌కాలనీ, ధారపాలెం కృష్ణాపురం శ్రీకృష్ణాపురం జేఎన్ఎన్ ఆర్ కాలనీ, ఎస్ఎస్ నగర్‌కి చెందిన గ్రామస్థులు అంతా కలసి ఈ పండుగ నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు. పాత అడవివరం, ఆరిలోవ, పెదగదిలి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను డప్పులు, నేల వేషాల మధ్య ఊరేగించారు. అనంతరం అనుపు ఉత్సవం జరిగింది. జానపద, సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు వై వరహానరసింహం, లంక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

మీజెల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

ఆరిలోవ: మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌తో తట్టు వ్యాధుల అరికట్టవచ్చని వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అన్నారు. ఆరిలోవలోని పలు ఎలిమెంటరీ పాఠశాలల్లోను, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు మంగళవారం మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. తట్టువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. మధురవాడ పీహెచ్‌సీ, సింహాచలం పీహెచ్‌సీలకు సంబంధించిన వైద్య సిబ్బంది ఈ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించి విద్యార్థులకు ఈవ్యాక్సిన్ వేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల తట్టు వ్యాధులు రాకుండా ముందుగానే అరికట్టవచ్చని వారు పేర్కొన్నారు.


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

సీఏ- ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ ప్రతిభ

విశాఖపట్నం: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) సోమవారం ప్రకటించిన సీఏ- ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించారు. బి.నీరజ్ 16వ ర్యాంకు సాధించి రికార్డు సృష్టించారు. కె.రీతు రాజు 481 మార్కులు, పి.ఆనంద్ 419 మార్కులు, ఇ.మౌనిక 419 మార్కులు, పి.జాహ్నవి వరలక్ష్మి 375 మార్కులు సాధించారు. సంస్థ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు వారిని అభినందించారు.

తెలుగు మాధ్యమంలోనే బోధించాలి

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు ఎన్ఎంసీహెచ్ తొమ్మిదో తరగతి విద్యార్థుల వినతి

విశాఖపట్నం: తమకు తెలుగు మీడియంలోనే విద్యను బోధించాలంటూ విద్యార్థులు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును కోరారు. ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఎమ్మార్ వాక్సినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు తొమ్మిదో తరగతి విద్యార్థులంతా తమ గోడును వినిపించారు. ఇప్పటి వరకూ తెలుగు మీడియంలో చదివి, ఇప్పుడు ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తుంటే కష్టంగా ఉందన్నారు. దీంతో తమలో కొందరు పాఠశాలకు రావడానికి ఇష్టపడడం లేదని విద్యార్థులు పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి గంటా శ్రీనివాసరావు దృష్టికి విషయాన్ని తీసుకుని వెళ్లాల్సిందన్నారు. అనంతరం జీవీఎంసీ ఎడ్యుకేషన్ అధికారి ఉషారాణి, డీఈవో నాగమణితో విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు. విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాలతోపాటు పాత తెలుగు పుస్తకాలు ఇచ్చి బోధిస్తున్నట్టు వారు తెలిపారు. అయితే తమకు పూర్తిగా తెలుగులోనే పాఠాలు బోధించాలని విద్యార్థులు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును కోరారు. దీనిపై సంబంధిత మంత్రి, అధికారులతో మాట్లాడతామని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు.



పర్మినెంట్ చేయాలంటూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల వినతి

విశాఖపట్నం: పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ తక్కువ వేతనం పొందుతున్న తమను పర్మినెంట్ చేయాలని ఏపీ విద్యుత్తు కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు. సీతమ్మధారలోని ఎమ్మెల్యే కార్యాలయానికి మంగళవారం కాంట్రాక్టు కార్మికులు చేరుకొని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు తన సమస్యలను తెలుపుతూ వినతిపత్రం సమర్పించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్ (Click.. Post)

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413



ఒకే చోట రెండు పోస్ట్ బాక్సులు

ఎంవీపీకాలనీ సబ్‌పోస్టాఫీస్ సమీపాన ఒకే చోట రెండు పోస్టుబాక్సులు ఏర్పాటు చేశారు. కాలనీలోని 12 సెక్టార్లకు చెందిన వినియోగదారులు ఇక్కడకు వచ్చి పోస్టుబాక్సుల్లో ఉత్తరాలు వేయాల్సి వస్తోంది. దూరంగా ఉన్న సెక్టార్ల నుంచి ఇక్కడకు వచ్చేందుకు పోస్టల్ వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. 2, 6, 9 సెక్టార్లలో ఒక్కో పోస్టు బాక్సు ఏర్పాటు చేయాలని గతంలోనే పోస్టల్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశాం . ఈమేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

మండ హనుమంతరావు, ఎంవీపీకాలనీ



పోలీస్ అవుట్‌పోస్ట్‌కు తలుపులు ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎంవీపీ కాలనీ సెక్టార్-6 ప్రధాన కూడలి ట్రాఫిక్ ఐల్యాండ్ మీద ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్‌కు తలుపులు ఏర్పాటు చేశారు. దీనికి ఉన్న తలుపులు విరిగి పోవడం వల్ల ఇది సమస్యాత్మకంగా తయారయ్యిందని, ఇందులో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయని క్లిక్.. పోస్ట్ శీర్షికన ఆంధ్రజ్యోతిలో సమాచారం రావడంతో ట్రాఫిక్ పోలీసు అధికారులు స్పందించారు. వెంటనే దీనికి తలుపులు బిగించారు. సమస్యను వెలుగులోనికి తెచ్చిన ఆంధ్రజ్యోతికి, సకాలంలో స్పందించిన ట్రాఫిక్ పోలీసు అధికారులకు ధన్యవాదాలు

మండ హనుమంతరావు, ఎంవీపీకాలనీ

విద్యుత్ సరఫరాలో అంతరాయం...సరఫరాలో లోపాలు...సమస్యలకు చేయాల్సిన ఫోన్ నంబర్

టోల్ ఫ్రీ : 18004255333



రైల్వే ప్రైవేటీకరణకు యత్నిస్తే గుణపాఠం తప్పదు

ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్

విశాఖపట్నం : దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైల్వేను ప్రైవేటీకరణకు యత్నిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ తరఫున అసోసియేషన్ ద్వైవార్షిక సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం కంచరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద గల కాయిత పైడయ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గిన్న అసోసియేషన్ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు ఎంఎ గఫూర్, ఆర్‌ఆర్ భగత్, అజశర్మలు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రజా భద్రతా సంబంధిత రైల్వేలను కూడా పూర్తిగా ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోపించారు. దీన్ని ఏఐఎల్‌ఆర్‌ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థంగా తిప్పి కొట్టాలని, ఇందుకోసం పోరాటాలకు ప్రతి రైల్వే కార్మికుడు సిద్ధం కావాలని పిలుపినిచ్చారు. లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలపై ద్వై వార్షిక సమావేశంలో ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు సమస్యలపై ఈ సమావేశం ప్రత్యేక భూమికను పోషిస్తుందన్నారు. కార్మికుల హక్కుల సాధన, రైల్వేలో ఖాళీల భర్తీ కోసం అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. లోకో పైలట్‌ల అధిక పని ఒత్తిడిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎంఎన్ ప్రసాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ సెక్రటరీ ఎస్కే చౌటే, నవీన్ కుమార్, జీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏఐఎల్‌ఆర్‌ఎస్ నేతలు ఎంఎ గఫూర్, ఆర్‌ఆర్ భగత్, అజశర్మ తదితరులు



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

సీఏ- ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ ప్రతిభ

జగదాంబ సెంటర్: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) సోమవారం ప్రకటించిన సీఏ- ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించారు. బి.నీరజ్ 16వ ర్యాంకు సాధించి రికార్డు సృష్టించారు. కె.రీతు రాజు 481 మార్కులు, పి.ఆనంద్ 419 మార్కులు, ఇ.మౌనిక 419 మార్కులు, పి.జాహ్నవి వరలక్ష్మి 375 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు వారిని అభినందించారు.



విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు

డాబాగార్డెన్స్, ఆగస్టు 1: స్థానిక మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకటలక్ష్మణరావు తెలిపారు. విద్యాశాఖ ఉప పర్యవేక్షణాధికారి (అర్బన్) సువర్ణకుమారి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

పరదేశమ్మ ఆలయ ఆవరణలో అన్నదానం

విశాఖపట్నం, ఆగస్టు 1: దొండపర్తి వెంకటరాజునగర్‌లోని పరదేశమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పాలికల సింహాచలం (బాబి) మాట్లాడుతూ అమ్మవారి ఆలయ ఆవరణలో ప్రతి నెలా మొదటి మంగళవారం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మచ్చా కనకారావు, బోర నారాయణరెడ్డి, పి.ఎల్లయమ్మ తదితరులు పాల్గొన్నారు.



మద్యం దుకాణం ఎదుట నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

మద్యం దుకాణాలపై ఆగని పోరు

జ్ఞానాపురం: స్థానిక మద్యం దుకాణాలను సుదూర ప్రాంతాలకు తరలించాలని స్థానికులు చేపట్టిన ఉద్యమం మంగళవారానికి 42వ రోజుకు చేరింది. జ్ఞానాపురం వాసులు, మహిళా మండలి ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మంగళవారం యథావిధిగా ఇదే కూడలిలో బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెవరెండ్ ఫాదర్ రాజ్‌కుమార్, ఇరోతి చిన్నకుమార్, వి.వేలాంగిణిరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక అంశాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలి

వుడా వీసీ బసంత్ కుమార్

మహారాణిపేట: వృత్తి విద్యా కోర్సుల్లో విద్యార్థులు సాంకేతిక అంశాలపై దృష్టి సారించి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని వుడా వీసీ బసంత్ కుమార్ సూచించారు. మంగళవారం మహారాణిపేటలోని దయాల్బాగ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ డీమ్డ్ యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు వృద్ధిలోకి రావాలంటే సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ చైర్మన్ ప్రేమానంద్ మాట్లాడుతూ ఈ ఏడాది కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కో- ఆర్డినేటర్ దక్షిణామూర్తి, కె.రాజేశ్వరి, ఎ.కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బసంత్‌కుమార్

నేడు ఎరుకుమాంబకు జలాభిషేకం

విశాఖపట్నం, ఆగస్టు 1: దొండపర్తి గ్రామ ప్రజల ఇలవేల్పు ఎరుకుమాంబ అమ్మవారికి బుధవారం జలాభిషేకం నిర్వహించనున్నట్టు ఆలయ ప్రధానార్చకుడు గంగవరపు శ్రీనివాసరావు తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చగల అమ్మవారు ఎరుకుమాంబ అని భక్తుల నమ్మకం. అందుకోసం భక్తులు ప్రతి బుధవారం క్రమం తప్పకుండా అమ్మవారికి పసుపు నీళ్లతో అభిషేకం చేస్తారన్నారు.

దొండపర్తితో పాటు అక్కయ్యపాలెం, రైల్వే న్యూకాలనీ, రామకృష్ణనగర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి జలాభిషేకం చేస్తారన్నారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు అమ్మవారికి జలాభిషేకం జరుగుతుందని వెల్లడించారు.



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మహా అన్నదానం

మహారాణిపేట: బంగారమ్మ తల్లి పండుగ సందర్భంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక 20వ వార్డులో దిబ్బలపాలెం వద్ద చందక వీధిలో శ్రీబంగారమ్మ తల్లి వార్షిక మహోత్సవాల సందర్భంగా శ్రీషిర్డీ సాయి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో స్థానికులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఆశ్రయ కేంద్రంలో వైద్య శిబిరం

డాబాగార్డెన్స్, ఆగస్టు 1: జీవీఎంసీ 27వ వార్డు భీమ్‌నగర్ జీవీఎంసీ ఆశ్రయ కేంద్రంలో హెల్ప్ ది హెల్ప్ లెస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సురేష్‌బాబు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ది హెల్ప్ లెస్ ప్రతినిధి ప్రభుదాస్ ముత్యాలు, వినియోగదారుల హక్కుల ప్రతినిధి సాయిరమేష్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి కుంకుమ పూజ చేస్తున్న దృశ్యం

ఘనంగా శ్రావణమాస పూజలు

వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాస ప్రత్యేక పూజల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి విశేష పూజలు జరిపారు. ఆలయ మండపంలో శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలను ఉభయదాతలతో జరిపారు. అ లాగే ఆలయ మండపంలో విశేష హోమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. అమ్మవారికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో పంచామృతాభిషేకాలు జరిపారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

• వారం రోజులుగా వెలగని వీధి దీపాలు

కంచరపాలెం మెట్టు ప్రాంతంలో 105/2 ఫోల్ నంబర్ నుంచి ఏడు స్తంభాలకు ఉన్న వీధి లైట్లు సుమారు వారం రోజులుగా వెలగడం లేదు. దీంతో ప్రధాన రహదారిలోనే చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీంతో ప్రధానంగా బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించాలి.

- ఉమామహేశ్వరరెడ్డి, కంచరపాలెం మెట్టు

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

రైల్వే ప్రైవేటీకరణకు యత్నిస్తే గుణపాఠం తప్పదు

ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్

కంచరపాలెం : దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైల్వేను ప్రైవేటీకరణకు యత్నిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ తరపున అసోసియేషన్ ద్వైవార్షిక సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం కంచరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద గల కాయిత పైడయ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గిన్న అసోసియేషన్ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు ఎంఎ గఫూర్, ఆర్‌ఆర్ భగత్, అజశర్మలు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రజా భద్రతా సంబంధిత రైల్వేలను కూడా పూర్తిగా ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోపించారు. దీన్ని ఏఐఎల్‌ఆర్‌ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థంగా తిప్పి కొట్టాలని, ఇందుకోసం పోరాటాలకు ప్రతి రైల్వే కార్మికుడు సిద్ధం కావాలని పిలుపినిచ్చారు. లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలపై ద్వై వార్షిక సమావేశంలో ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు సమస్యలపై ఈ సమావేశం ప్రత్యేక భూమికను పోషిస్తుందన్నారు. కార్మికుల హక్కుల సాధన, రైల్వేలో ఖాళీల భర్తీ కోసం అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. లోకో పైలట్‌ల అధిక పని ఒత్తిడిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎంఎన్ ప్రసాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ సెక్రటరీ ఎస్కే చౌటే, నవీన్ కుమార్, జీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏఐఎల్‌ఆర్‌ఎస్ నేతలు ఎంఎ గఫూర్, ఆర్‌ఆర్ భగత్, అజశర్మ తదితరులు

తెలుగు మాధ్యమంలోనే బోధించాలి

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు ఎన్‌ఎంసీహెచ్ తొమ్మిదో తరగతి విద్యార్థుల వినతి

సీతమ్మధార : తమకు తెలుగు మీడియంతోనే విద్యను బోధించాలంటూ విద్యార్థులు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును కోరారు. ఎన్‌ఎంసీహెచ్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఎమ్మార్ వాక్సినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా చుట్టుముట్టి తమ గోడును వినిపించారు. ఇప్పటి వరకూ తెలుగు మీడియంలో చదివి, ఇప్పుడు ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తుంటే కష్టంగా ఉందన్నారు. దీంతో తమలో కొందరు పాఠశాలకు రావడానికి ఇష్టపడడం లేదని విద్యార్థులు పేర్కొన్నారు.

దీనికి స్పందించిన ఎమ్మెల్యే కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి గంటా శ్రీనివాసరావు దృష్టికి విషయాన్ని తీసుకుని వెళ్లాల్సిందన్నారు. అనంతరం జీవీఎంసీ ఎడ్యుకేషన్ అధికారి ఉషారాణి, డీఈవో నాగమణితో విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు. విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాలతో పాటు పాత తెలుగు పుస్తకాలు ఇచ్చి బోధిస్తున్నట్టు వారు తెలిపారు. అయితే తమకు పూర్తిగా తెలుగులోనే పాఠాలు బోధించాలని విద్యార్థులు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును కోరారు. దీనిపై సంబంధిత మంత్రి, అధికారులతో మాట్లాడతామని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు.


ఎమ్మెల్యేతో గోడు వెళ్లబోసుకుంటున్న విద్యార్థులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మురళీనగర్ : జీవీఎంసీ 38వ వార్డు మాణిక్యాంబ కాలనీలో శిథిలమైన ఐరన్ వంతెన స్థానంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న కొత్త వంతెన నిర్మాణానికి మంగళవారం జోన్-4 ఏఈ గుప్తా, బీజేపీ వార్డు అధ్యక్షుడు ఒమ్మి నారాయణరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండ్రంగి నాయుడు, కిరణ్, పి.కృష్ణవేణి, జగన్నాథరావు, టీడీపీ నాయకులు అచ్చారావు, మురళి, మాణిక్యాంబ కాలనీ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

అక్కయ్యపాలెం : నగర పరిధి 12వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి శ్యామలదీపిక శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని చెప్పారు. ఇందులో భాగంగానే విశాఖను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయన్నారు. వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డీఈ శ్రీనివాసరావు, బీజేపీ వార్డు అధ్యక్షుడు సింగంపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు.


మంత్రి అయ్యన్నపాత్రుడికి వినతిపత్రం అందజేస్తున్న రాంబాబు

వెలమ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

సీతంపేట : వెలమ కులస్థుల్లో అధిక శాతం పేదలే ఉన్నారని, వ్యవసాయ కూలీలు చేసుకుంటూ దుర్భర జీవనం సాగిస్తున్నారని వెలమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం వీరి సంక్షేమానికి కృషి చేయాలని ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు కోరారు. ఆయన మంగళవారం రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడిని కలిసి వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వెలమ కులస్థులు సామాజికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సవాళ్లను మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వెలమ కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణమోహన్, నరవ విజయ్‌కుమార్, గొర్ల చందు, కీలపర్తి దేముడు, చొక్కాకుల రామకృష్ణ, సిరికి కొండలరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఏ- ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

విశాఖపట్నం : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) సోమవారం ప్రకటించిన సీఏ- ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించారు. బి.నీరజ్ 16వ ర్యాంకు సాధించి రికార్డు సృష్టించారు. కె.రీతు రాజు 481 మార్కులు, పి.ఆనంద్ 419 మార్కులు, ఇ.మౌనిక 419 మార్కులు, పి.జాహ్నవి వరలక్ష్మి 375 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు వారిని అభినందించారు.

పర్మినెంట్ చేయాలంటూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల వినతి

సీతమ్మధార : సంస్థను నమ్ముకుని ఇరవయ్యేళ్లుగా పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తూ తక్కువ వేతనం పొందుతున్న తమను పర్మినెంట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు. సీతమ్మధారలో గల ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు మంగళవారం పెద్ద ఎత్తున కాంట్రాక్టు కార్మికులు చేరుకొని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు తన సమస్యలను తెలుపుతూ వినతి పత్రం సమర్పించారు. తెలంగాణలో ఇప్పటికే విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేస్తూ జీవో విడుదల చేశారని, తమను కూడా పర్మినెంట్ చేయాలని సంఘం ప్రతినిధి చంద్రశేఖర్ తదతరులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఒడ్డురు రాము, జగదీశ్ వాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న సంఘు నేతలు

పరదేశమ్మకు ప్రత్యేక పూజలు


కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

తాటిచెట్లపాలెం : రైల్వే న్యూ కాలనీలో ఉన్న శ్రీపరదేశమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం సుమారు వెయ్యి మంది మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతినిధలు దాడి శ్రీనివాసరావు, కోరాడ సత్యశివరావు, జీరు శ్రీనివాసరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం వేద పారాయణం చేపట్టారు. ఆలయ కార్యదర్శి కోరాడ సత్యశివరావు, భక్తులకు ప్రసాదం పంపిణీ చేపట్టారు.

చెత్తరహితంగా 34వ వార్డు

అక్కయ్యపాలెం : చెత్త రహిత వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీవీఎంసీ జోన్-4 జోనల్ కమిషనర్ రమణమూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు. 34వ వార్డులో మంగళవారం ఆయన క్షేత్ర పర్యటన నిర్వహించి పారిశుధ్యాన్ని పరిశీలించారు. చెత్తను డంపర్‌బిన్‌లో మాత్రమే వేయాలన్నారు. నరసింహనగర్ రైతుబజార్‌ను సందర్శించి చెత్త లేకుండా చూడాలని ఈవో జగదీశ్వరరావును సూచించారు.

● అధ్వానంగా వీధిరోడ్లు



వేపగుంట దరి కృష్ణరాయపురం గాయత్రీ కాలనీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కాలనీ ఏర్పాటు దశలో ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్లు పూర్తిగా శిధిలమయ్యాయి. రోడ్డు మొత్తం గోతులు పడ్డాయి. ఈ రోడ్ల నుంచి రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఏమాత్రం వర్షంపడినా రోడ్లు అన్ని బురదమయంగా మారుతున్నాయి. రోడ్లు బాగు చేయాలని జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగానికి పలుమార్లు విజ్ఞప్తి చేశాం. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కాలనీలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

- స్థానికులు, గాయత్రీకాలనీ

విద్యాసంస్థల రాకతో సబ్బవరానికి దేశవ్యాప్త గుర్తింపు

- జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన
- పెట్రోలియం వర్సిటీ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

సబ్బవరం : జాతీయస్థాయి విద్యాసంస్థల ఏర్పాటుతో ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతున్న సబ్బవరం దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటుందోని జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన అన్నారు. మండలంలోని వంగలి పంచాయతీ పరిధిలో నిర్మించనున్న పెట్రోలియం యూనివర్సిటీకి సంబంధించి భూములు కోల్పోతున్న వారికి మంగళవారం నష్టపరిహారం పంపిణీ చేశారు. సబ్బవరంలోని సీతారామ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జేసీ సృజన పాల్గొన్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేసీ



చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే బండారు, జేసీ సృజన

మాట్లాడుతూ అనకపల్లిలో ఇప్పటికే లా వర్సిటీ తరగతులు ప్రారంభం కాగా, వంగలిలో మారిటైం యూనివర్సిటీ నిర్మాణం జరుగుతుందన్నారు. పెట్రో వర్సిటీకి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న భూముల్లో కొందరు రైతులు డీ పట్టాలు కలిగి ఉండడంతో ప్రభుత్వం నష్టపరిహారం అందజేసిందన్నారు. 81 మంది ఆక్రమణదారుల ఆధీనంలో ఉన్న 58 ఎకరాల 42 సెంట్ల భూమికి సంబంధించి 4కోట్ల 89లక్షల 4వేలు రూపాయలు, అలాగే డీ ఫారాలు కలిగిన 25 మందికి సంబంధించి 10కోట్ల 24లక్షల 92వేల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు.

అంతకుముందు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సబ్బవరం ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందుతుండడంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వర్సిటీల రాకతో ఇక్కడ భూముల విలువలు పెరిగాయన్నారు. భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంగలి సర్పంచ్ సోమునాయుడు, జడ్పీటీసీ సభ్యుడు గేదెల సత్యనారాయణ, తహసీల్దార్ పైల రామారావు, కోరాడ శ్రీనివాసరావు, మోపాడ గంగరాజు, గవర అప్పారావు, దొడ్డి ప్రకాష్, బుచ్చిరాజు, అక్కుబాబు, తదితరలు పాల్గొన్నారు.

వారపు సంతలో నిలకడగా కూరగాయల ధరలు

దిగొచ్చిన టమాట

పరవాడ: మండల కేంద్రం పరవాడలో మంగళవారం నిర్వహించిన వారపు సంతలో కూరగాయల ధరలు నిలకడగా ఉన్నాయి. గత వారం ధరలతో పోల్చుకుంటే ఈ వారం అవే ధరలు కొనసాగాయి. టమాటా కిలో రూ.50లు పలికింది. వంగ రూ.40, బెండ రూ.40, బీరకాయలు రూ.40, ఉల్లిపాయలు రూ.20, బంగాళాదుంపలు రూ.16, దొండకాయలు రూ.30, క్యారెట్ రూ.40, బీట్‌రూట్ రూ.50, క్యాప్సికం రూ.80, అల్లం రూ.80, పచ్చిమిర్చి రూ.50, క్యాలీఫ్లవర్ రూ.50, బీన్స్ రూ.80, దోసకాయలు రూ.30, ఆగాకర రూ.40, కాకర రూ.40, సొరకాయలు రూ.20 చొప్పున విక్రయించారు. రానున్న రోజుల్లో



పరవాడ వారపు సంత

ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు.

కనీస చార్జీపై ఎన్ఎంయూ హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు

వేపగుంట : కనీస ప్రయాణ చార్జీను రూ.5 చేస్తూ ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయంపై ఎన్ఎంయూ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం సింహాచలం డిపో ఎదురుగా గేట్ మీటింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ఎస్.అప్పారావు మాట్లాడుతూ ఎన్ఎంయూ చేసిన వినతి వల్లే ఆర్టీసీ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆర్టీసీ ఆక్యూపెన్సీ పెరుగుతుందన్నారు. ఆటోలను ఆశ్రయించే వారంతా ఇకపై ఆర్టీసీ బస్సు ఎక్కుతారన్నారు. ఆర్టీసీ ఆదాయంపై ఇది ప్రభావం చూపుతుందున్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఎన్ఎంయూ విశేష కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు డి.ఎ.నాయుడు, రీజనల్ మెంబర్లు ఎంఎస్ఎస్.రావు, జెఎస్ఎన్.రాజు, సిఎం.రావు, పెద్ద సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే మనిషి మనుగడ సాధ్యం

సబ్బవరం రూరల్ : ప్రకృతి వ్యవసాయంతోనే మనిషి మనుగడ సాధ్యమని వ్యవసాయ కమిషనరేట్ అధికారి కె.గోపీచంద్ పేర్కొన్నారు. మండలంలోని అమృతపురంలో మంగళవారం జరిగిన ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ క్రమంగా రైతాంగాన్ని ప్రకృతి సాగువైపు నడిపించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. రసాయన ఎరువులు,పెస్టిసైడ్స్ వినియోగించి పండించిన పంటలు వల్ల అనేక రోగాలు ప్రబలుతున్నాయని కొన్ని అధ్యయనాల్లో తేలిందన్నారు. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం కోసం ఓ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాయన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానాలు, దిగుబడులు, పంటల మార్కెటింగ్‌పై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సంద



వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ర్భంగా పొలాలకు వెళ్లి పలు క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి వెంకటరమణమ్మ, గండి ముత్యాలనాయుడు, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మణరావు, ఏడీఏ విజయప్రసాద్, ఏవో శ్రీదేవి, ఏఈవో బాలరాజు, ఎంపీఈవో దశరథ్, జయచంద్ర, సీఆర్పీ శివానంద్ తదితరులు పాల్గొన్నారు

నిర్వాసిత మహిళలకు టైలరింగ్ శిక్షణ



శిక్షణకు సంబంధించిన సామగ్రిని అందజేస్తున్న పరిణీత సిన్హా

పరవాడ: మహిళలు కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని దీపికా లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు పరణిత సిన్హా పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ విభాగం స్థానిక దీపాంజలినగర్‌లోని బాల భవన్‌లో నిర్వాసిత మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన శిక్షణ సంస్థాన్ పర్యవేక్షణలో ఆరు నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్ డీజీఎం హెచ్ఆర్ ఎల్.రాంబాబు, సీనియర్ మేనేజర్ దేవేందర్, దీపికా లేడిస్ క్లబ్ కార్యదర్శి మధుచందా మండల్, జన శిక్షణా సంస్థాన్ ప్రతినిధి సత్యనారాయణ, దీపికా లేడిస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐపీసీసీ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ ప్రతిభ

జగదాంబ సెంటర్: ఐసీఏఐ సోమవారం ప్రకటించిన సీఏ-ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించారు. బి.నీరజ్ 16వ ర్యాంకు సాధించాడు. కె.రీతు రాజు 481 మార్కులు, పి.ఆనంద్ 419 మార్కులు, ఇ.మౌనిక 419 మార్కులు, పి.జాహ్నవి వరలక్ష్మి 375 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు వారిని అభినందించారు.



విద్యార్థులతో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

రైల్వే ప్రైవేటీకరణకు యత్నిస్తే గుణపాఠం తప్పదు

ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్

కంచరపాలెం : దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైల్వేను ప్రైవేటీకరణ చేసేందుకు యత్నిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ తరపున అసోసియేషన్ ద్వైవార్షిక సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం కంచరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద ఉన్న కాయిత పైడయ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు ఎంఎ గఫూర్, ఆర్ఆర్ భగత్, అజశర్మ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రజా భద్రతా సంబంధిత రైల్వేలను



సమావేశంలో పాల్గొన్న ఏఐఎల్ఆర్ఎస్ నేతలు ఎంఎ గఫూర్, ఆర్ఆర్ భగత్, అజశర్మ తదితరులు

కూడా పూర్తిగా ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోపించారు. దీనిని ఏఐఎల్ఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థంగా తిప్పి కొట్టాలని, ఇందుకోసం పోరాడేందుకు ప్రతి రైల్వే కార్మికుడు సిద్ధం కావాలని పిలుపినిచ్చారు. లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలపై ద్వైవార్షిక సమావేశంలో ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు సమస్యలపై ఈ సమావేశం ప్రత్యేక భూమికను పోషిస్తుందన్నారు. కార్మికుల హక్కుల సాధన, రైల్వేలో ఖాళీల భర్తీ కోసం అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. లోకో పైలట్ల అధిక పని ఒత్తిడిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎంఎన్ ప్రసాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ సెక్రటరీ ఎస్కే చౌటే, నవీన్ కుమార్, జీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

• బావిని వినియోగంలోకి తేవాలి

గోపాలపట్నం పెట్రోలు బంక్ దగ్గర ఉన్న నేల బావిని వినియోగంలోనికి తేవాలి. గతంలో ఈ బావి నుంచి మంచి నీరు ఊరేది. స్థానికులు ఈ బావి నీటినే వినియోగించే వారు. వేసవి ఎంత తీవ్రంగా ఉన్నా బావిలో పుష్కలంగా నీరు ఉండేది. అయితే ఇటీవల కాలంలో ఈ బావిలో చెత్త చేరడం, ఇందులోనే డెబ్రిస్, పరిసరాల తమ ఇళ్ల నుంచి వెలువడిన వ్యర్థాలు, చెత్త వంటివి వేసేయడం వల్ల బావి పూడుక పోయింది. స్థానికులు ఇప్పుడు ఈ బావిని డస్ట్‌బిన్‌లా వినియోగించుకుంటున్నారు. దీనినుంచి విపరీతమైన దుర్వాసన వెలువడుతున్నది. ఈ బావిని శుభ్రం చేసి వినియోగంలోకి తేవాలని జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

-జ్యోతి, గోపాలపట్నం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413



సమావేశంలో మాట్లాడుతున్న వంశీ కిషోర్‌యాదవ్

త్వరలో మహిళలకు కుట్టుమిషన్‌లు

శ్రీహరిపురం: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నది. దీనిలో భాగంగానే ఉచితంగా కుట్టుశిక్షణను కూడా చేపట్టిందని 47వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వంశీ కిషోర్ యాదవ్ పేర్కొన్నారు. వార్డు పరిధిలో గల హిమాచల్‌నగర్‌లో మంగళవారం చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుట్టు శిక్షణ పొందిన మహిళలందరికీ త్వరలోనే ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతుందని వివరించారు. అలాగే వార్డులో కూడా అనేక సేవా కార్యక్రమాలను చేపడతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ ప్రదాన కార్యదర్శి రేవల సత్యనారాయణ, నాయకులు నక్కాల క్ష్మణరావుతో పాటు శంకరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు

విశాఖపట్నం : జీవీఎంసీ 4,5,6 వార్డుల పరిధిలో రూ.60 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు.మారికివలస రాజీవ్ గృహకల్ప కాలనీలోని కల్యాణ మండపంలో మంగళవారం ఆయన 4,5,6 వార్డులకు చెందిన అర్హులకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి గంటా మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రాంతం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. 296 జీవో ప్రకారం మరికొందరికి ఇళ్ల పట్టాలు త్వరలో అందిస్తామన్నారు. 4,5,6 వార్డుల పరిధిలో మంగళవారం 799 మందికి పట్టాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జోన్ వన్ కమిషనర్ సత్యవేణితో పాటు 4,5 వార్డుల టీడీపీ అధ్యక్షులు గొలగాని సన్యాసిరావు, పిళ్లా నరసింగరావు, టీడీపీ నాయకులు వెంకటరావు, మొల్లి లక్ష్మణరావు, గొల్లంగి ఆనందబాబు, మన్యాల సోంబాబు, వాండ్రాసి అప్పలరాజు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

గోపాలపట్నం: వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేవారు అన్ని శాఖల అనుమతులతోపాటు పోలీస్‌శాఖ నుంచి కూడా తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నార్త్ ఏసీపీ ఎల్.అర్జున్ తెలిపారు. స్థానిక కుమారి కల్యాణ మండపంలో వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులతో గోపాలపట్నం పోలీసులు అవగాహనా కార్యక్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ అర్జున్ మాట్లాడుతూ ఉత్సవాలు నిర్వహించేవారు ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రహదారులపై ఉత్సవ మండపాలు ఏర్పాటు చేస్తే అనుమతులు ఇవ్వడం జరగదని తెలిపారు. ఉత్సవ మండపాలను ఏర్పాటుచేసే స్థలాలు జీవీఎంసీ స్థలాలైతే జీవీఎంసీ అధికారుల నుంచి, అదేవిధంగా ప్రైవేట్ స్థలాలైతే సంబంధిత స్థల యజమానుల నుంచి లిఖితపూర్వకంగా అనుమతులు తీసుకున్న తరువాతే పోలీస్ శాఖ నుంచి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ధ్వని కాలుష్యం కలిగించే రీతిలో భారీ లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసినా, అశ్లీల నృత్యాల ప్రదర్శన జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి



అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీపీ అర్జున్

నిర్వాహకులు 11 రోజుల కంటే ఎక్కువ రోజులు ఉత్సవాలు నిర్వహించరాదని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వైకుంఠరావు, ట్రాఫిక్ సీఐ కాంతారావు, ఎస్ఐలు లక్ష్మీనారాయణ, తమ్మినాయుడు పాల్గొన్నారు.

సామాజిక దురాచారాలపై పోరాడాలి



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

మల్కాపురం: బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, మద్యపానం తదితర సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా యువత పోరాటం సాగించాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పీర్‌లీడర్ల అభినందన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కౌమర దశలో ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంలో, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో, పీర్ లీడర్లదే ప్రధాన బాధ్యత అని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జూలై 28 నుంచి 30 వరకు ఆంధ్రవిశ్వ విద్యాలయంలో యునిసెఫ్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల పీర్ లీడర్ల జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల నుంచి 12 మంది పాల్గొవడం అభినందంచదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్‌లో యునిసెఫ్ నిర్వహించే కార్యక్రమాలలో వీరంతా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా ఎ. ఆదిలక్ష్మి, వై.అనసూయ దేవి, ఈపీఎస్ భాగ్యలక్ష్మి, పీర్ లీడర్లుగా వ్యవహరించిన తులసి, శి రిష, జ్యోతి బార్గవి, పావని, పద్మాశ్రీ, హేమ, హైమవతి, సంగీత కుమారి, అనుష లినూ ఏంజిల్, మాధవి, శ్రీదేవీ లను ఘనంగా సన్మానించారు. అంతకముందు బాగ్యలక్ష్మి బృందాన్ని ఆంధ్ర వ్యావిద్యాలయం జాతీయ సేవా పదకం కో ఆ ర్డినేటర్ ఎన్ ఏడీ పాల్,జిల్లాలోని వివిధ కళశాల ప్రోగ్రామ్ అధికారులు అభినందించారు.

ప్రారంభం కాకుండానే మరుగుదొడ్లకు మరమ్మతులు



అపరిశుభ్రంగా మరుగుదొడ్లు, విరిగిన కుళాయిలు

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ కొత్తరోడ్డు దరి నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభానికి నోచుకోకపోవడంతో మరమ్మతులకు గురవుతున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ

పట్టించుకోని జీవీఎంసీ అధికారులు

ప్రాంతంలో జీవీఎంసీ పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అయితే నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా అవి ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో లోపల ఉన్న కుళాయిలను ఎవరో విరగొట్టి పారేశారు. అదేవిధంగా ఈ పరిసరాలను అపరిశుభ్రంగా మార్చేస్తున్నారు. ప్రయాణికులెవరైనా టాయిలెట్లకు వెళ్దామంటే ఈ పరిసరాల్లో దుర్వాసన వస్తుంది. వేల ఖర్చుతో నిర్మిస్తున్న ఈ పబ్లిక్ టాయిలెట్లను ఇలా నిరుపయోగంగా మార్చడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వెంటనే ఈ టాయిలెట్లలో మరమ్మతులు చేపట్టి వాటిని ప్రారంభించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆర్టీసీ తగ్గింపు చార్జీలపై ప్రచారం

సింహాచలం : ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం సంస్థ పరిరక్షణకు దోహదపడుతుందని విశాఖ రీజనల్ మేనేజర్ జి.సుధీశ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం బస్సు చార్జీలు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఈనెల ఒకటోతేదీ నుంచి అమలులోకి రావడంతో విస్తృత ప్రచారం కల్పించేందుకు పరిరక్షణ ఉద్యమం చేపడుతున్నారు. మంగళవారం ఎన్ఏడీ కూడలిలో ప్లకార్డులతో సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు.



ఎన్ఏడీ కూడలిలో ప్లకార్డుల ప్రదర్శన



వృద్ధుడికి ఫించన్‌ను అందిస్తున్న జన్మభూమి కమిటీ సభ్యులు

ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ

ఆర్పీపేట: జీవిఎంసీ 41వ వార్డు పరిధి తుమ్మడిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వార్డు టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. వార్డులో సుమారు 970 మందికి ఎన్టీఆర్ భరోసా పథకం కింద వస్తున్న ఫింఛన్లను ప్రతినెలా అందిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఈ పింఛన్లు భరోసా ఇస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా కదలలేని వికలాంగులు, వృద్ధులు ఇళ్ల వద్దకే వెళ్లి వారికి ప్రతినెలా బయోమెట్రిక్ విధానం ద్వారా డబ్బులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెంటకోట అజయ్‌బాబు, సీఓ నారాయణ, ఎస్ఎల్ఎఫ్ పీవీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీకాంత్ నాయకోదాసుడు

నేడు ఒడిశా దాసుడి తిరుగు పయనం

సింహాచలం : ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సింహాద్రినాథుడి భక్తుడు ఒడిశాకు చెందిన లక్ష్మీకాంత్ నాయకోదాసుడు స్వగ్రామానికి బుధవారం తిరుగు పయనమవుతున్నారు. ఏటా చందనోత్సవం తర్వాత సింహగిరికి చేరుకుని మూడునెలల పాటు ఉండి తిరిగి వెళ్తుంటారు. అదే క్రమం లో ఈ ఏడాది మే 9వ తేదీన ఒడిశా బరంపురం నుంచి సింహగిరికి చేరుకున్నారు. నాటి నుంచి సుమారు మూడునెలల పాటు తమ బంధుమిత్రులు, శిష్యులతో కలిసి సింహగిరిపైనే ఉండి నిత్యం గంగధార స్నానాలు ఆచరించారు. ప్రతిరోజు స్వామికిపూజలు చేసేవారు. పండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు సింహగిరిపై నుంచి బయలు దేరి స్వగ్రామానికి బయలుదేరి వెళతారు.

రోడ్డు మీదే మురుగునీరు

వంటిల్లు జంక్షన్ నుంచి శివాలయం వెళ్లే దారిలో వంటిల్లు వెనుక షాపుల నుంచి మురుగునీరు రోడ్డుమీదకు విచ్చలవిడిగా వదలిపెట్టడంతో ఆ మార్గం అంతా దుర్గంధభరితంగా తయారైంది. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని పెడుతున్న చేపల మార్కెట్, ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు మధ్యలో ఇష్టానుసారంగా పెట్టే తోపుడు బండ్ల వ్యాపారస్తుల వల్ల వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బందికరంగా మారింది. వంటిల్లు కూడలి నిత్యం రద్దీగా ఉండడం, వాటికి తోడు ఇటువంటి అనధికార వ్యాపారాలు, ఫుట్‌పాత్ ఆక్రమణల కారణంగా తరచు ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. తక్షణం అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

పల్లా వెంకటరావు, గాజువాక

పాఠశాల ఆవరణలో మురుగునీరు



వడ్లపూడి భవిత విద్యా కేంద్రం ఆవరణ అంతా మురుగు నీటితో నిండి ఉంది. పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు ఈ నీటి నుంచే నడిచి వెళ్లాల్సి వస్తున్నది. డ్రైనేజీల నుంచి వెళ్లాల్సిన మురికినీరు, వర్షం నీరు ఇలా పాఠశాల ముందు నిలిచిపోవడం వల్ల విద్యార్థులకు ఇలాంటి కష్టాలు వచ్చాయి. దీనిపై జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

పల్లా చిన్నారావు, వడ్లపూడి

ప్రమాదభరితంగా విద్యుత్ వైర్లు

అజీమాబాద్‌లో ఇళ్లపైనే కరెంటు తీగలు.. ఆందోళన చెందుతున్న స్థానికులు



(గాజువాక)

అజీమాబాద్‌లో ఇళ్లపై నుంచి విద్యుత్ వైర్లు వేలాడుతుండడం ప్రాణాంతకంగా మారింది. ఇళ్లపై మోచేతి ఎత్తులోనే విద్యుత్ వైర్లు ఉండడంతో ఆదమరచి ఇళ్లపై కదలాడితే ప్రాణాలు పోయే దుస్థితి నెలకొంది. ప్రధానంగా అజీమాబాద్‌లో చిన్న పిల్లలు డాబాల పైకి వెళ్తే ప్రమాదానికి గురయ్యే పరిస్థితి వుందని, పిల్లల విషయంలో అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం ఖాయమని చెబుతున్నారు. గతంలో పలుమార్లు ఈ విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదాలు జరగడం, కొన్నిసార్లు తృటిలో తప్పించుకున్న ఘటనలున్నాయి. ఇళ్లపై నుంచి వేలాడుతున్న వైర్లకు ప్లాస్టిక్ కన్సిల్ ఉన్నప్పటికీ కొన్ని చోట్ల విద్యుత్ తీగలు బయటకు కనబడుతుండడంతో ఆదమరచి ముట్టుకుంటే ప్రమాదానికి గురికాకా తప్పదని పలువురు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వైర్లను తొలగించి ప్రమాదం బారి నుంచి తప్పించాలని స్థానికులు కోరుతున్నారు.



'అత్తింటి వేధింపుల నుంచి విముక్తి కల్పించండి'



ఎమ్మెల్యేకి వివరిస్తున్న ధనలక్ష్మి

కూర్మన్నపాలెం: ఎర్రగెడ్డ కాలనీలో నివాసం ఉంటున్న తన అత్తింటి వారి వేధింపుల నుంచి తక్షణమే విముక్తి కల్పించి ఆదుకోవాలని బుద్ధా ధనలక్ష్మి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మంగళవారం కణితిలో ప్రాధేయ పడింది. తనకు షుగర్ వ్యాధి సోకిన కారణంగా పిల్లలు కలగడం లేదనే సాకు చూపించి తన అత్తమామలుఇబ్బందులకు గురిచేస్తున్నారని ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్తకు వేరే వివాహం చేయాలన్న ఉద్దేశంతో వేధింపులు మొదలుపెట్టారని ఎమ్మెల్యేకి వివరించింది. పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా సమస్యకు పరిష్కారం లభించలేదని వివరించింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పల్లా గాజువాక సీఐకు ఫోన్ చేసి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సూరిశెట్టి పెంటారావు, బొడ్డేడ మోది నాయుడు, లోకేశ్వరి, సీత లక్ష్మి, పైడితల్లి, మహాలక్ష్మి, ఆడారి లక్ష్మి పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల రక్షణకు శ్రీకారం



మ్యాప్ పరిశీలిస్తున్న అధికారులు

గాజువాక టౌన్: గాజువాక జోనల్ పరిధిలో ఖాళీ స్థలాలు కబ్జాకు గురవకుండా జడ్సీ ఆర్.సోమన్నారాయణ.. టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. తొలి విడతగా 51, 52 వార్డుల్లో పర్యటించి ఆయాస్థలాల చుట్టూ రక్షణ వలయాలు నిర్మించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. గెడ్డలు, గెడ్డ పోరంబోకు స్థలాల్లో వెలసిన ఆక్రమణలు తొలగించే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు జడ్సీ ఆదేశించారు. జడ్సీతోపాటు ఈఈ నాగేశ్వరరావు, ఏసీపీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దామా సుబ్బారావు జన్మదిన వేడుకలు



కార్యక్రమంలో అమర్, తిప్పల తదితరులు

కూర్మన్నపాలెం: వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు దామా సుబ్బారావు 51వ జన్మదిన వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. నగర అధ్యక్షుడు గుడివాడ అమర్, కొయ్య ప్రసాదరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి, నాగిరెడ్డి సమక్షంలో దామా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ వైసీపీ బలోపేతానికి దామా కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం వృద్ధులకు చీరలు, రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ ఆచార్య, గోపీరాజు, భూపతిరాజు శ్రీనివాసరాజు, క్రొత్తపల్లి రవికుమార్, మొదలవలస కృష్ణారావు, పత్తిపాటి ప్రసాద్, కె.ఎస్.ఎన్.రాజు(పప్పు), చిట్టి దేవుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ మొరాయించడంతో ఇక్కట్లు

పింఛన్లు అందక వృద్ధులు, దివ్యాంగులకు పాట్లు



పింఛన్ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

అక్కిరెడ్డిపాలెం: ఒకవైపు భానుడి భగభగలు.... మరోవైపు సర్వర్ మొరాయించడంతో పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు, దివ్యాంగులు విలవిలలాడిపోయారు. అక్కిరెడ్డిపాలెం బుధవారం పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు పెద్ద ఎత్తున రామాలయం వద్దకు చేరుకున్నారు. వేలిముద్రలు స్వీకరించే ట్యాబ్‌కు సిగ్నల్ లేకపోవడంతోపాటు సర్వర్ మొరాయించడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. సుమారు 430 మందికి పంపిణీ చేయవలసిన ఉండగా 40 మందికి మాత్రమే చెల్లించారు. మిగిలినవారు ఉసూరుమంటూ వెనుతిరిగారు. ఇటువంటి సాంకేతిక సమస్యలు పునరావృతమవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరారు.

'మ్యాజిక్ బస్ సేవలు అభినందనీయం'



ఎమ్మెల్యే పల్లాను సత్కరిస్తున్న దృశ్యం

పెదగంట్యాడ: మ్యాజిక్ బస్ ఆఫ్ ఇండియా సేవలు అభినందనీయం ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సీడబ్ల్యూసీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా మహిళలు, పిల్లల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో చిక్కా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్ట్రక్టర్, విలేఖరి మధ్య వివాదం

ఒకరిపై ఒకరు ఫిర్యాదు



సత్యనారాయణ

గాజువాక టౌన్: వికాస్‌నగర్‌లో మంగళవారం ఐటీఐ ఇన్‌స్ట్రక్టర్ సత్యనారాయణ, విలేఖరి శ్రీను మధ్య తలెత్తిన వివాదం దాడికి దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఐటీఐ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు విలేఖరి శ్రీను మంగళవారం ఐటీఐకు వెళ్లారు. అదే సమయంలో ఇన్‌స్ట్రక్టర్ సత్యనారాయణ అక్కడికి వచ్చారు. సోమవారం వారిద్దరూ బయట కలిసినప్పుడు జరిగిన సంభాషణపై మరోసారి గొడవపడ్డారు. తన ముఖంపై విలేఖరి శ్రీను చేతితో బలంగా గాయపరిచినట్టు గాజువాక పోలీసులకు సత్యనారాయణ మంగళవారం మధ్యాహ్నం ఫిర్యాదు చేశారు. తనను కులం పేరుతో సత్యనారాయణ దూషించినట్టు శ్రీను ఫిర్యాదు చేశారు. ఇద్దరిపైనా పోలీసులు కేసు నమోదు చేశారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: ఫిదా;
స్క్రీన్-2: నిన్ను కోరి
శ్రీకన్య స్క్రీన్-3: ఫిదా;
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నిన్ను కోరి; లక్ష్మీకాంత్: గౌతమ్ నంద
మోహిని(70ఎంఎం): గౌతమ్ నంద
మోహిని (35 ఎంఎం): గౌతమ్ నంద
మోహిని (మినీ): మాయామాల్
అరుణ(పెదగంట్యాడ): గౌతమ్ నంద
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): గౌతమ్ నంద
ఎస్‌వీసీ లిఖిత (శ్రీహరిపురం): గౌతమ్ నంద
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: గౌతమ్ నంద (ఫస్ట్ షో, సెకెండ్ షో); స్క్రీన్2: ఫిదా; స్క్రీన్3: గౌతమ్ నంద(11.00, 6.30) నిన్నుకోరి (2.15, 9.45)

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742
వెంకోజీపాలెం	7794831614
బీచ్ రోడ్డు	9393394747
పెదవాల్తేరు	8341850044
ఆరిలోవ	9247894287
విశాలాక్షినగర్	9246778829
రామ్‌నగర్	8341632746
ఆశీల్‌మెట్ట	9394123457
సిరిపురం	9705295939
మద్దిలపాలెం	9704995599


తుప్పు పట్టిన ఆట వస్తువులు


కనిపించని పచ్చదనం


నిరుపయోగంగా మారిన జారుడుబల్ల

ఆహ్లాదం కరువైన చినవాల్తేరు పార్కు

తుప్పు పట్టిన ఆట వస్తువులు
పార్కులో కనిపించని పచ్చదనం
సమావేశాలకే పరిమితమైన వైనం
నిరాశ చెందుతున్న సందర్శకులు
అభివృద్ధి చేయాలంటూ డిమాండ్

పెదవాల్తేరు: పచ్చదనంతో ఆహ్లాదకరంగా కనిపించాల్సిన పార్కు పిచ్చి మొక్కలు, తుప్పుపట్టిన ఆటవస్తువులతో వెలవెలబోతోంది. జీవీఎంసీ 18వ వార్డు చినవాల్తేరు పార్కు అభివృద్ధికి దూరంగా నిలిచింది. అధికారులు పర్యవేక్షణ లేకపోవడం, రెసిడెన్షియల్ అసోసియేషన్ కొన్ని సంవత్సరాలపాటు నిర్వహించి ఆతర్వాత వదిలేయడంతో పార్కులోని పిల్లల ఆట వస్తువులు తుప్పుపట్టాయి. పార్కులో ఎండిపోయిన గడ్డి, పిచ్చి మొక్కలు నిండి అహ్లాదకరవాతావరణం కనుమరుగైంది. ఈపార్కులో చేసిన అభివృద్ధి మునాళ్ల ముచ్చటగా మారింది. ఆట వస్తువులు తుప్పు పట్టి నిరుపయోగంగా మారడంతో ఇక్కడికి వచ్చే చిన్నారులు నిరాశ చెందుతున్నారు.


పూర్తిగా పాడైన ఆట వస్తువు

సమావేశాలకే పరిమితం



సీబీఐ డౌన్ నుంచి చినవాల్తేరు వెళ్లే మార్గంలో 2001లో చినవాల్తేరు కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో పార్కును ప్రారంభించారు. నిర్వహణ భారం పెరిగిపోవడంతో శుభకార్యాలు, సమావేశాల నిర్వహణకే పార్కును ఉపయోగిస్తున్నారు.

ఎన్.వెంకటేశ్వర్లు, చినవాల్తేరు

పార్కులో సదుపాయాలన్నీ ఔట్



పిల్లలు, పెద్దల కోసం 2001లో పార్కులో ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, సదుపాయాలన్నీ ఇప్పుడు కానరావడం లేదు. ఆట వస్తువులన్నీ తుప్పు పట్టి మూలకు చేరాయి. ఉయాలలు తెగిపోయాయి. దీని అభివృద్ధికి జీవీఎంసీ, ఉద్యానవనశాఖాధికారులు చర్యలు తీసుకోవాలి.

కొల్లి రత్నకుమారి, చినవాల్తేరు

9న ఆదివాసీ దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం


ఏర్పాట్లపై చర్చిస్తున్న గిరిజన సంఘం ప్రతినిధులు

ఎంవీపీకాలనీ: ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామలింగం, సింహాచలం నాయుడు తెలిపారు. మంగళవారం ఎంవీపీకాలనీ గిరిజన భవన్‌లో సంఘం కార్యనిర్వాహక వర్గం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వేడుకలకు ముఖ్యఅతిథులుగా విశాఖ పోర్ట్‌ట్రస్ట్ చైర్మన్ కృష్ణబాబు, ఈపీడీసీఎల్ సీఎండీ ఎంఎం నాయక్, జీసీసీ ఎండీ రవిప్రకాష్, శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, కిడారి సర్వేశ్వరరావు హాజరవుతారన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ మాధవ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తదితరులు హాజరవుతున్నారన్నారు. వేడుకలలో చదువులో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లలో జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేస్తారన్నారు. విద్యార్థులు ఎంవీపీకాలనీలోని గిరిజన భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9849686149, 9491906429 నంబర్లలో సంప్రదించాలన్నారు.


మలేరియా బాధితురాలిని పరామర్శిస్తున్న జెడ్సీ నల్లనయ్య

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

జెడ్సీ నల్లనయ్య.. మలేరియా బాధితురాలికి పరామర్శ

వెంకోజిపాలెం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్త పడవచ్చని జోన్-2 జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. 10వ వార్డు కేఆర్ఎం కాలనీలో మలేరియా వ్యాధి బాధితురాలు రొబ్బి కొండమ్మను జెడ్సీ మంగళవారం పరామర్శించారు. ఇంటి పరిసరాలు అధ్వానంగా ఉండటం వలనే ఆమెకు మలేరియా వచ్చిందని జరిగిందని జెడ్సీ చెప్పారు. ఎవరికి వారు విధిగా తమ ఇంటిలోపల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధి చుట్టుపక్కల వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. జెడ్సీ ఆదేశాల మేరకు మలేరియా సిబ్బంది ఆ ప్రాంతంలో ఫాగింగ్ చేశారు. ప్రజలు ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడం వలన దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని జెడ్సీ పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్సీ వెంట జోనల్ మలేరియా ఇన్‌స్పెక్టర్ వసంత కుమార్, 10వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటరావు, 9వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్, 10వ వార్డు శుభ్రం సూపర్‌వైజర్ జి.బాబు, మలేరియా సిబ్బంది బుల్లిబాబు, కోదండరామ్ ఇతర సిబ్బంది ఉన్నారు.

అన్నమయ్య కీర్తనలపై ఉచిత శిక్షణ

ఎంవీపీకాలనీ: ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని వేంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రతి గురువారం ఉదయం అన్నమయ్య కీర్తనలపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ఆలయ కార్యదర్శి కేవీ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పొందగోరే అభ్యర్థులకు ఎటువంటి వయోపరిమితి లేదని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 9866044426 ఫోన్ నంబర్‌లో సంప్రదించి ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ప్రసాదరావు ఈ సందర్భంగా సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం: రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జోన్-1 డివిజన్ వెంకోజిపాలెం ఫీడర్ 33/11కేవీ హెచ్‌బీ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. వెంకోజీపాలెం, ఇసుకతోట ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని డీఈ వెంకటేశ్వర్లు కోరారు.

అర్హులకు ఇళ్ల పట్టాలు

ఆరిలోవ: జీవీఎంసీ 1 వార్డులోని చివరి బస్టాపు వద్దనున్న కల్యాణ మండపంలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు 296జివోల అర్హులకు పట్టాలను అందించారు. ఇటీవల గాజువాకలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు అందిరికి పట్టాలు మంజూరు చేసిన విషయం తెలిసిందే. దానిలో భాగంగా ఆరోజున పట్టాలు అందుకోని వారికి మంగళవారం వార్డు అధ్యక్షుడు పి.ధర్మారావు ఆధ్వరంలో వీటిని అందజేశారు. కార్యక్రమంలో చినగదిలి మండల రెవెన్యూ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ సత్యన్నారాయణ, ఆర్ఐ, వీఆర్వో వర్మ, జీవీఎంసీ జోన్‌వన్ జెడ్సీ సత్యవేణి, స్థానిక నాయకులు, పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎన్ వరలక్ష్మి, వార్డు కార్యదర్శి సురేష్, నగర నాయకురాలు మజ్జి రమణి, యువత అధ్యక్షుడు తురకపూడి బాలస్వామి, నీలి అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 206 పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. 2, 3, 6 వార్డులకు చెందిన వారికి శనివారం రెండో వార్డులోని గీతా భవన్‌లో ఇళ్ల పట్టాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులందరూ పాల్గొనాలని కోరారు.


పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ఆరిలోవ: తోటగరువులోని మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయిని సాయికృష్ణ 400 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు పుస్తకాలతోపాటుగా పెన్నులు, పెన్సిళ్లు, 50 పలకలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెలమ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

విశాఖపట్నం: వెలమ కులస్థుల్లో అధిక శాతం పేదలే ఉన్నారని, వెలమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వీరి సంక్షేమానికి కృషి చేయాలని ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు కోరారు. ఆయన మంగళవారం మంత్రి అయ్యన్నపాత్రుడిని కలిసి వెలమ కార్పొ రేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.

పారిశుధ్యం పరమ అధ్వానం

■ కేజీహెచ్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

■ రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు ■ రోగులు, వైద్యుల అవస్థలు



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు





కేజీహెచ్‌లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో రోగులు, వారి సహాయకులు, వైద్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా సూపర్ స్పెషాలిటీ వార్డు వద్ద భూగర్భ డ్రైనేజీ లీకవ్వడంతో సుమారు అర కిలో మీటరు మేర మురుగునీరు ప్రవహించి గైనిక్‌వార్డు సమీపంలో నిల్వ ఉంటోంది. ఇది చెరువును తలపిస్తోంది. ఈ మురుగునీటిని దాటుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఆస్పతిలో గత పది నెలలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కొనసాగుతు న్నాయి. పనుల్లో జాప్యం కారణంగా అధికారులు కూడా పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించడం మానేశారు. ఎవరైనా దీనిపై ప్రశ్నిస్తే యూజీడీ పనులు జరుగుతున్నాయని చెప్పి తప్పించుకుంటున్నారు. కొన్ని రోజులుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. మురుగునీటిలోంచే గైనిక్, చర్మవ్యాధులు, ఎండోక్రైనాలజీ వార్డులకు రోగులు వెళ్లాల్సి వస్తోంది. దీని వలన కొత్త వ్యాధులు వస్తాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని రోగులు కోరుతున్నారు.

- మహారాణిపేట

ఆరాధన



కనకమహాలక్ష్మికి పూజలు చేస్తున్న దృశ్యం

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా అష్టదళాలు కలిగిన 108 స్వర్ణపుష్పాలతో అమ్మవారిని పూజించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఘనంగా దేవమాత తేరు ఊరేగింపు

జ్ఞానాపురం: దేవమాత మోక్షారోపణ ఉత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి దేవమాత తేరును భక్తులు ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపు బాబూకాలనీ, సెబాస్టియన్ కాలనీల్లో కొనసాగింది. ఈ సందర్భంగా భక్త బృందం ఆలపించిన గీతాలు అలరించాయి. స్థానిక భక్తులు దేవమాతను దర్శించుకున్నారు అంతకు ముందు సిలువ గుర్తుతో పతాకావిష్కరణ చేశారు. 14 రోజులపాటు ఈ తేరు ఊరేగింపు కొనసాగనున్నట్టు రెవరెండ్ ఫాదర్ రాజ్‌కుమార్ తెలిపారు.

ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: దేవాదాయధర్మాదాయశాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. చావులమదుం కూడలి రైల్వే రిజర్వేషన్ కార్యాలయ సమీపాన ఉన్న కనకదుర్గ అమ్మవారు, అల్లిపురం వేంకటేశ్వరస్వామివారి ఆలయంలోని పద్మావతి అమ్మవార్లకు ఇదే తీరిన పూజలు చేశారు.

కుంగిన రహదారి



జడ్పీ సమీపంలో కుంగిపోయిన రోడ్డు

మహారాణిపేట: జిల్లా పరిషత్ వద్ద ఉన్న ప్రధాన రహదారి సోమవారం రాత్రి ఒక్కసారిగా కుంగిపోవడంతో పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగు తోంది. ఎర్రమట్టి నేల కావడంతో ఆ ప్రాంతంలో అనేక సార్లు రోడ్డు కుంగుబాటుకు గురవుతోంది. అయితే ఇంత పెద్ద గొయ్యి ఏర్పడడంతో ఇదే తొలిసారి. ప్రధాన రహదారి కావడంతో జీవీఎంసీ అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు.

క్రీడాకారులకు సాయమందిస్తా..

ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం: క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయం అందజేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. వెంకటరాజు నగర్ పరదేశమ్మ ఆలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో రైల్వేన్యూకాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యేను కలిసి క్రికెట్ పరికరాలు లేకపోవడంతో సాధనకు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే క్రికెట్ కిట్ కొనుగోలు చేసి సాధన ప్రారంభించాలని రూ.మూడు వేలు నగదు అందజేశారు. కృషి, పట్టుదలతో సాధన చేసి దేశం గర్వించదగ్గ క్రీడాకారుల్లా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే 15, 31, 44వ వార్డులకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 15, 44వ వార్డుల టీడీపీ అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, ఇరోతి చిన్నకుమార్, నాయకులు గొలగాని వీరారావు, పాలికల బాబీ, పట్టణ ప్రణాళికాధికారి లావణ్య, ఏఈలు శిరీష, శ్రీరామూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో..

పూర్ణామార్కెట్: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఫిషింగ్ హార్బర్, లక్ష్మీ టాకీస్ జంక్షన్ వద్ద అధికారులతో కలిసి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు విన్నవించుకున్నారు. ఆ యన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పలువురు పేదలకు సొంత నిధుల నుంచి రూ.27 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పేద విద్యార్థులకు ఆట వస్తువులు, స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆర్థిక సాయమందిస్తున్నఎమ్మెల్యే వాసుపల్లి



బూత్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న దాసన

29వ వార్డు బూత్ కమిటీల నియామకం

జ్ఞానాపురం: ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని శ్రేణులను టీడీపీ పరిశీలకుడు దాసన సత్యనారాయణ కోరారు. మంగళవారం 29వ వార్డు టీడీపీ బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ అధ్యక్షురాలు అయితా మాణిక్యం, పార్టీ నాయకులు బర్రి కోదండం, ఎన్. నాగేశ్వరరావు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్టీఎస్ విద్యుత్తు స్తంభాల వద్ద బయటకు వచ్చిన వైర్లు

- ఏ మాత్రం తగిలినా విద్యుదాఘాతమే
- నిర్వహణ గురించి పట్టించుకోని అధికారులు

తీగ చాటున ప్రమాదం



మర్రిపాలెం ప్రధాన రహదారిలో ఇలా..

మర్రిపాలెం : బీఆర్టీఎస్ రహదారిలోని రోడ్డుకు ఇరువైపులా ఇండస్ట్రియల్ ఎస్టేట్ నుంచి కరాస వరకూ విద్యుత్తు స్తంభాలకు కింద భాగంలో ఏర్పాటు చేసిన రక్షణ ఏర్పాట్లు సరిగా లేకపోవడంతో తీగలు బయటకు వచ్చి భయం గొల్పుతున్నాయి. ఈ తీగలకు పొరపాటున ఎవరైనా తగిలి ఏ ప్రమాదానికి గురవుతారోనని స్థానికులు, అటుగా రాకపోకలు చేసే వారు ఆందోళన చెందుతున్నారు.


మర్రిపాలెం ప్రధాన రహదారిలోని కరాస బస్టాప్ సమీపంలోని 104 ఏరియాలో ఉన్న విద్యుత్తు స్తంభాల వద్ద ఇటువంటి పరిస్థితి అధికంగా ఉంది. తీగలు బయటకు వచ్చేయడంతో చూస్తేనే ప్రమాదభరితంగా కనిపిస్తుంటుంది. వీటికి రక్షణగా ఏర్పాటు చేసిన తలుపులు ఎప్పుడూ తెరచుకునే ఉంటాయి. వీటి గురించి విద్యుత్తు శాఖ సిబ్బంది గాని, జీవీఎంసీ సిబ్బంది గాని పట్టించుకోవడం లేదు. మర్రిపాలెం బస్టాప్ వద్ద ప్రతిరోజు ఎంతోమంది ఉద్యోగులు, విద్యార్థులు వేచి ఉంటారు. ఏమరుపాటుగా ఎవరైనా విద్యుత్తు తీగలకు తగిలితే ప్రమాదంలో పడినట్టే. దీంతో విద్యుత్తు స్తంభం వద్ద తీగలు బయటకు వచ్చిన తీరును చూసిన వారు ఉలిక్కి పడుతుంటారు. కొందరు అక్కడ తాము ఉన్నంతా సేపూ తోటి వారిని అప్రమత్తం చేస్తుంటారు. అయితే, కొత్త వారెవరైనా ఇది గమనించకుండా వైర్లకు తాకితే వారికి ప్రమాదం మూడినట్టేనని పలువురు అంటున్నారు. మర్రిపాలెం పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ప్రధాన రహదారి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. తెలిసీ తెలియని వారు ఏ మాత్రం ఆ స్తంభాల వద్ద వైర్లను ఆట వస్తువులుగా భావించి ముట్టుకున్నా విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై పలుమార్లు సంబంధిత జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.



కరాస బస్టాప్ వద్ద భయంకరంగా..

వైర్లను సరిగా అమర్చాలి



ప్రతి రోజూ వేలమంది మర్రిపాలెం బజార్‌కు వస్తుంటారు. విద్యుత్ తీగలు స్తంభాల కింద భాగంలో బయటకు వచ్చి ఉండడంతో ఎవరు ఎప్పుడు ప్రమాదానికి గురవుతానన్న భయం వెన్నాడుతుంటుంది. ముఖ్యంగా.. రాత్రి వేళల్లో వైర్లను గుర్తించని పరిస్థితి ఉంది. ఇక్కడ విద్యుత్తు తీగలు ఇలా భయంకరంగా బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలి.

వేగి నూకరాజు, మర్రిపాలెం

7 నుంచి సంతోషిమాత ఉత్సవాలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మురళీనగర్ : స్థానిక కామాక్షినగర్‌లో ఉన్న జైసంతోషిమాత ఆలయంలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు అమ్మవారి జన్మదిన మహోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ చైర్మన్ ఉప్పిలి లక్ష్మి తెలిపారు. ఈ ఉత్సవాల కరపత్రాలను మంగళవారం బీజేపీ నగర నాయకులు అప్పలకొండ యాదవ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు కాశీవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ అమ్మవారి జన్మదినోత్సవాన్ని శ్రావణశుద్ధ పౌర్ణమి రోజు జరపుతామన్నారు. ఆరోజు ఉదయం అమ్మవారికి కుంభాభిషేకం, లక్షకుంకుమార్చన నిర్వహిస్తామని, 9వ తేదీన భక్తులకు అన్నసమారాధన నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ 38 వార్డు నాయకులు ఒమ్మి నారాయణరావు, పి.కృష్ణవేణి, ఆలయ ధర్మకర్తలు రాపేటి నారాయణరావు, పి.త్రినాథరావు, పి.సూర్యచక్ర, బి.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కాందిశీకుల స్థలాన్ని పరిరక్షించాలి

మురళీనగర్ : జీవీఎంసీ 38వ వార్డు పరిధిలోని కప్పరాడలోని బర్మాకాలనీ సర్వే నెం.13లో ప్రభుత్వ పునరావాస స్థలాన్ని పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బర్మా కాందిశీకుల పునరావాస పరిరక్షణ కమిటీ చైర్మన్ ఈతలపాక సుజాత మంగళవారం జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కాందిశీకుల కోసం గతంలో సేకరించిన స్థలంలో కొందరు దౌర్జన్యంగా ప్రవేశించి కబ్జాకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థలం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆమె కోరారు.

మద్యం దుకాణాన్ని అనుమతించవద్దు



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా ప్రతినిధులు

తాటిచెట్లపాలెం : కైలాసపురంలోని సంతోష్‌నగర్‌లో జల్సా మద్యం దుకాణం నిర్వహణకు అనుమతించవద్దని ఐద్వా ప్రతినిధులు, సంతోష్‌నగర్ కాలనీవాసులు మంగళవారం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును కలిసి వినతిపత్రం అందించారు. ఐద్వా నగర కార్యదర్శి ఆర్ఎన్‌మాధవి, సంతోష్‌నగర్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు అర్జునరావు, ధర్మారావు, స్థానికులు శ్రీనివాస్ పద్మ, ఉష, భవానీ, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

సీతంపేట : ఈ నెల 9న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ బాలిక ఆచూకీని ద్వారకా పోలీసులు కనుగొని బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. అశోక్‌నగర్‌కు చెందిన బండారు స్రవంతి (9) ఈ నెల 9న ఇంటిలో అమ్మమ వద్ద రూ.20లు తీసుకొని బయటకు వెళ్లిపోయింది. దీనిపై ద్వారకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఆ బాలిక మధురవాడలో గల ఒక అంధుల ఆశ్రమంలో ఉన్నట్టు తల్లిదండ్రులకు తెలియడంతో పోలీసుల సహాయంతో బాలికను అక్కడి నుంచి తీసుకువచ్చారు. స్రవంతిని ఎందుకు వెళ్లావని అడిగితే ఆనాథశ్రమానికి వెళ్లేందుకు బయటకు వెళ్లానని తెలిపింది. సీఐ రాంబాబు ఆ బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

అక్కయ్యపాలెం : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తల్లి కమలా నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీల విజేతలకు మంగళవారం కేఎన్ఎం బాలికల ఉన్నత పాఠశాలలో నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన కమలా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాటి నాయకుల త్యాగాలను నేటి తరం వారికి తెలిసే విధంగా ప్రతి ఒక్కరూ కార్యక్రమాలు నిర్వహిస్తే వారి త్యాగాలకు సార్థకత ఏర్పడుతుందన్నారు. జాతీయ నాయకుల జయంతి, వర్ధంతిల సందర్భంగా వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలల్లో చిత్రలేఖనం, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించడం ద్వారా బాలల్లో సృజనాత్మకత వెలుగు చూస్తున్నదన్నారు. ఈ పోటీల్లో మొత్తం 73 మంది పాల్గొనగా జూనియర్, సీనియర్ విభాగానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గోపాల్‌రెడ్డి అందజేశారు. 67 మంది విద్యార్థులకు కన్సలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు గాయత్రి, పద్మ, షణ్ముఖి, భారతి, ధనుంజనాయుడు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సొంతిల్లు

- ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం : ఉత్తర నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. అబీద్‌నగర్‌లోని షాదీఖానాలో మంగళవారం సాయంత్రం 'అందరికీ ఇల్లు' పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుంచి 34వ వార్డులోని ఏఎస్ఆర్ నగర్‌లోని రైల్వే స్థలంలో నివసిస్తున్న నాలుగొందల మందికి అక్కడే ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఇప్పటి వరకూ ఈ నియోజకవర్గంలో ఆరుగురు ఎమ్మెల్యేలు మారినా ప్రజల జీవన విధానంలో మార్పు రాలేదన్నారు. అలాగే మిగతా వారికి అగనంపూడి, పెందుర్తి, చినముషిడివాడ, రాతిచెరువు, శంకరం ప్రాంతాల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఈ సదస్సులో హౌసింగ్ అధికారులు కుమార్, ఇ.నరసింహమూర్తి, ఏఈ సౌభాగ్యరాజ్, బీజేపీ, టీడీపీ 34వ వార్డు అధ్యక్షులు శంకర్, రాజు, బీజేపీ 32వ వార్డు అధ్యక్షుడు మోకిని సత్తిబాబు, మహిళా నాయకురాలు సుహాసిని, ఏఎస్ఆర్ నగర్, గురునాథకాలనీ, సంతోషిమాత కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, స్థానికులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్లు

మురళీనగర్ : జీవీఎంసీ 38వ వార్డు జీవీఎంసీ కె.కాలనీలో గల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం తట్టు, రుబెల్లా టీకాలను వేశారు. కేజీహెచ్ వైద్య నిపుణురాలు జయశ్రీ ఆధ్వర్యంలో సుమారు 680 మందికి వ్యాక్సిన్లు వేశారు. అనంతరం వారిని అరగంట పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏఎస్ నాయుడు, కె.వసంతకుమారి, ఉపాధ్యాయులు అరుణ కుమారి, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

ప్రతిపాదనకే పరిమితమైన రహదారి విస్తరణ

పి భోనంగి - పాలవలస మార్గంలో పెరుగుతున్న రద్దీ

తరచూ ప్రమాదాలు, ఇబ్బందులు పడుతున్న స్థానికులు



పి భోనంగి - పాలవలస రహదారి

పరవాడ: పిభోనంగి - పాలవలస ఆర్ అండ్ బీ రహదారి విస్తరణకు నోచుకోవడంలేదు. ఈ రహదారి విస్తరణకు నాలుగేళ్ల క్రితమే ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. అప్పటి జేసీ సందీప్‌కుమార్ సుల్తానియా రెండు, మూడు దఫాలు రహదారిని పరిశీలనకు వచ్చారు. ఎలమంచిలి - గాజువాక ప్రధాన రహదారిలోని జాజులవానిపాలెం నుంచి పి భోనంగి మీదుగా పాలవలస ఆర్ అండ్ బీ రహదారి ఉంది. పాలవలస వద్ద ఉన్న హిందుజా పవర్ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా రాకపోకలు సాగించే వారంతా ఇదే రహదారిని వినియోగించుకుంటున్నారు. అయితే రహదారి వెడల్పు తక్కువ కావడంతో పాటు మలుపులు ఎక్కువగా ఉండడం వల్ల పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పి.భోనంగి, మరిసవానిపాలెం, వీఎల్ఎన్‌పురం, కలపాక, పిట్టవానిలెం, దాసరిపేట తదితర గ్రామాలు ఈ రహదారికి ఆనుకొని వున్నాయి. వాహనాల రద్దీతో ఆయా గ్రామాల వారు కూడా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే భయమేస్తోందని పలువురు అంటున్నారు.

ఇళ్లు తొలగించాల్సిందే....

పి.భోనంగి - పాలవలస ఆర్ అండ్ బీ రహదారి విస్తరణలో భాగంగా కలపాక, మరిసవానిపాలెం, భోనంగి, పిట్టవానిపాలెం, దాసరిపేట గ్రామాల్లో రహదారికి ఆనుకొని వున్న ఇళ్లను తొలగించాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది. నష్టపరిహారం కింద రూ.కోట్లలో ఖర్చు చేయాల్సి ఉంది. దీంతో ప్రభుత్వం రహదారి విస్తరణకు మొగ్గు చూపడంలేదన్న వార్తలు వస్తున్నాయి. రహదారిని విస్తరించడం వల్ల కేవలం హిందుజా పవర్ ప్లాంట్‌కే ఉపయోగమని, అందుకోసమే ప్రభుత్వం వెనకడుగేస్తుందని పలువురు అంటున్నారు.

తరచూ ప్రమాదాలు...

జాజులవానిపాలెం నుంచి పి.భోనంగి వెళ్లే మార్గంలో మలుపులు ఎక్కువగా ఉన్నాయి. ఈ మలుపులు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇరుకు రహదారికి తోడు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు ఏపుగా పెరగడంతో సమస్య ఎదురవుతుంది. రహదారి విస్తరణ జరిగితే సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు అంటున్నారు. స్థానిక నేతలు, అధికారులు స్పందించి ఈ రహదారి విస్తరణపై దృష్టిసారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


ప్రమాదాలు ఎక్కువయ్యాయి



పి.భోనంగి - పాలవలస ఆర్ అండ్ బీ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇరుకు రోడ్డు ఆపై మలుపులు ఎక్కువగా ఉండడమే కారణం. రాత్రి పూట ప్రయాణం మరింత ఆందోళనకరంగా మారింది. రహదారి విస్తరణ చేపట్టాలి.

- కెఆర్‌కె రాజు, పి.భోనంగి

రహదారిని విస్తరించాలి



పి.భోనంగి - పాలవలస రహదారిని విస్తరించాలి. వాహనాల రాకపోకలు అధికమయ్యాయి. ఇరుకురోడ్డు కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ రాకపోకలు సాగించాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సిందే.

- ఇందల కొండలరావు, కలపాక

ఆరాధన

అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు

లంకెలపాలెం : స్థానిక మారుతి కూడలిలో ఉన్న అభయాంజనేస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలు, భజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహం

రేషన్ కార్డుదారులకు సెల్‌ఫోన్లు పంపిణీ



సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు. జేసీ సృజన

సబ్బవరం : నగదు రహిత లావాదేవీల ప్రోత్సాహ కార్యక్రమంలో భాగంగా రేషన్ దుకాణాల్లో నగదు రహిత లావాదేవీలు చేసిన 12 మందికి సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. మండలంలోని 29 రేషన్‌డిపోలకు సంబంధించి ఎంపిక చేసిన 12 మంది వినియోగదారులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ సుమారు ఆరువేల రూపాయల విలువ చేసే ఫోన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతిఒక్కరూ నగదు రహిత లావాదేవీలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేసీ సృజన, తహసీల్దార్ పైల రామారావు, సీఎస్‌డీటీ తోట లీలాశేషుకుమారి, డీటీ ఆనందకుమార్, రేషన్ డిపో డీలర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన 'చలపతి' యాజమాన్యం



మొక్కలు నాటుతున్న దృశ్యం

సబ్బవరం : చలపతి స్కూల్స్ అధినేత జ్ఞాపకార్థం ఆ సంస్థ స్థానిక పాఠశాల విద్యార్థులు, యాజమాన్య ప్రతినిధులు సబ్బవరంలోని రాజీవ్ విద్యామిషన్(ఆర్‌వీఎం) కార్యాలయ ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన చలపతి స్కూల్ వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ రక్షణలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆర్ఆర్‌కే నర్సింగరావు, బీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం



పెదముషిడవాడ జడ్పీ పాఠశాలలో..



పెందుర్తిలో జరిగిన కార్యక్రమంలో బండారు

ఒకే టీకాతో రెండు వ్యాధులు నివారణ

పెందుర్తి : ఒకే టీకాతో తట్టు, రూబెల్లా రెండు వ్యాధులు నివారణ సాధ్యమవుతోందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. పాత పెందుర్తిలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని బండారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 15 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు టీకాల ఆవశ్యతను ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు, ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యాధికారి ఫణీంద్ర, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బమ్మిడి శ్యామ్‌కుమార్, అవగడ్డ అప్పలనాయుడు, అయితసింహాచలం, రెడ్డి నారాయణరావు, హెచ్‌ఎం నాగమణి పాల్గొన్నారు.

లంకెలపాలెం : పెదముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జడ్పీటీపీ సభ్యుడు పైలా జగన్నాథరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. అనంతరం పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ప్రమీల విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సాలాపు గోవిందరావు, పీహెచ్‌సీ సిబ్బంది, హెచ్‌ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరవాడలో..

పరవాడ: వాడచీపురపల్లి పీహెచ్‌సీలో చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి కె.అజయ్‌చంద్ర, ఏఎన్‌ఎం రమణమ్మ పాల్గొన్నారు.

వానకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేపగుంట : పెందుర్తి నుంచి సింహాచలం వెళ్లే ప్రధాన 132 కేవీ హెచ్‌టీ లైన్ సరఫరాలో మంగళవారం ఆటంకం ఏర్పడింది. మధ్యాహ్నం కురిసిన జోరువానకు అప్పన్నపాలెం దరి లక్ష్మీనరసింహనగర్‌లోని హెచ్‌టీ లైన్‌పై ఉన్న పింగాణి ఇన్సులేటర్లు తెగిపడి టవర్ పరిసరాల్లో మంటలు వ్యాపించాయి. సింహాచలం పరిసర ప్రాంతాల్లో సరఫరాకు ఆటంకం కలిగింది. విషయం తెలసుకొన్న ట్రాన్స్‌కో అధికారులు ప్రత్యామ్నాయంగా గాజువాక నుంచి వచ్చే లైన్‌ను కలిపి సరఫరాను పునరుద్ధరించారు. ప్రధాన కార్యాలయంలోని ఫైండ్ లోకేటర్ ద్వారా అప్పన్నపాలెంలో సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

లంకెలపాలెం : పరిసరాలను పరిశుభ్రంగా వుంచినప్పుడే ఆరోగ్యం లభిస్తుందని 56వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ. రామారావు పేర్కొన్నారు. గ్రామాల్లో వివిధ సమస్యల పరిష్కారానికై అన్ని శాఖల అధికారులతో జీవీఎంసీ నియమించిన కమిటీ మంగళవారం గెంజిపేట, లంకెలపాలెం ప్రాంతాల్లో పర్యటించింది. కమిటీ గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంది. తడి, పోడి చెత్త సేకరణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వీధి దీపాల నిర్వహణపై కమిటీకి ఫిర్యాదులు ఎక్కువగా అందాయి. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ వెంకటరావు, వీరుబాబు, సురేశ్, పైడిరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి నిల్వతో అవస్థలు

పరవాడ: వాడచీపురపల్లి ప్రజలు మురుగునీటి నిల్వతో అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. భవన నిర్మాణ సామాగ్రి కాలువలపై ఉండిపోతుంది. దీంతో మురుగునీరు వెళ్లే దారి లేక రోడ్డుపైకి చేరుతుంది. దీంతో అటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల మురుగు నిల్వ ఉండడం వల్ల దుర్వాసన వ్యాపించింది. ఈగలు, ధోమలు వృద్ధి చెంది కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. విషయాన్ని పంచాయతీ పాలకులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933



కాలువలపై పక్కా నిర్మాణాలు

■ చెత్త తొలగించేందుకు ఇబ్బందులు ■సమస్య పట్టని అధికారులు

సింధియా: కాలువలు ఆక్రమించుకుని దుకాణాలు, నివాసాలపై రాత్రికిరాత్రి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొండవాలు కాకరలోవ, చింతల్లోవ గ్రామాలను కలుపుతూ ప్రధానకాలువను ఇటీవల లక్షలాది రూపాయిల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. ఈనేపథ్యంలో కాలువలు సైతం వదలకుండా ఆక్రమణలను తొలగించారు. షరామామూలుగానే కాలువపై నిర్మాణాలు చేపడుతున్నా... రాత్రికి రాత్రి కాలువపై పలకలు వేసి దుకాణాలు నిర్మించి, ఏర్పాటుచేసి అద్దెలకు ఇచ్చేందుకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇలా కాలువపై పక్కా నిర్మాణాలు చేస్తున్నా పట్టించుకోకపోతే ఒకరిని చూసి మరొకరు నిర్మాణాలు చేపడుతున్నారు. కొద్ది రోజుల్లో రహదారి పక్కనే నిర్మించిన కాలువ కనుమరుగవుతుందని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆక్రమణతో చెత్త తొలగించడానికి వీలులేక మురుగు ప్రవహించక రహదారిపై ప్రవహించి, అపరిశుభ్రమైన పరిస్థితి దాపురిస్తుందని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా కాలువల ఆక్రమణలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

చిన్నపాటి వర్షానికే రహదారులు జలమయం



కాలువల్లో మురుగు ప్రవహించక చిన్నపాటి వర్షానికే కాలువలు పొంగి రహదారులు జలమయమవుతున్నాయి. ఇప్పటికైనా కాలువలు ఆక్రమిస్తే ప్రవాహాన్ని అడ్డుకున్న చెత్తను తొలగించే వీలుండదని తెలుసుకోవాలి. మురగు నిల్వ ఉండిపోతే రోగాల పాలవుతామని అందరూ గ్రహించాలి

సన్యాసమ్మ, చింతల్లోవ నివాసి

కఠినంగా వ్యవహరించాలి



మెరుగైన సౌకర్యాల కల్పనకు ఇటీవల కాలువ నిర్మాణాలు చేపట్టారు. తొలగించిన ఆక్రమణలపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తేనే చేపట్టిన నిర్మాణాల లక్ష్యం నెరవేరుతుంది.

రమేష్, స్థానిక యువకుడు



కాలువపై పునర్నిర్మాణాలు

ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

గోపాలపట్నం: పోలీస్టేషన్ పరిధిలోని పలు ఆటోస్టాండ్‌లలో ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియమాలపై అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కాంతారావు మట్లాడుతూ ఆటోడ్రైవర్లు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోలకు సంబంధించిన రికార్డులు కూడా సక్రమంగా ఉండేలా దృష్టిసారించాలని లేనిపక్షంలో తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఆటోలో తరలించినా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారులపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించేలా ఆటోలు నిలపరాదని, నంబర్లను ఆటోపై తప్పనిసరిగా ముద్రించాలని సూచించారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభం



మేహాద్రి రిజర్వాయర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వ్యాధినిరోధక టీకాలు వేస్తున్న సిబ్బంది

గోపాలపట్నం: మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్‌లు విధిగా పిల్లలకు వేయించాలని సింహాచలం సీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కేవీ జ్యోతి పిలుపునిచ్చారు. స్థానిక మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ గురుకుల పాఠశాలలో ఈ వ్యాధినిరోధక టీకాలు వేసే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ మీజిల్స్(తట్టు) వ్యాధి ఎంతో ప్రాణాంతకమైనదని న్యూమెనియా, అతిసారం వంటి సమస్యలతో ఇబ్బందులు పడతారని తెలిపారు. అదేవిధంగా గర్భిణులకు రుబెల్లా సోకడం వలన అంధత్వం, వినికిడి లోపం, బుద్ధిమాంద్యం, పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఇటువంటి వ్యాధుల బారిన పడకుండా అన్ని వ్యాక్సినేషన్ కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు విధిగా ఈ వ్యాధి నిరోధకాలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, స్థానిక నేతలు ఎన్.సోములు, కె.రాజ్యలక్ష్మి, ఏ.శ్రీనివాస్, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రైవేటీకరణకు యత్నిస్తే గుణపాఠం తప్పదు

ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ హెచ్చరిక

కంచరపాలెం : దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైల్వేను ప్రైవేటీకరణకు యత్నిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ తరఫున అసోసియేషన్ ద్వైవార్షిక సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం కంచరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద గల కాయిత పైడయ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గిన్న అసోసియేషన్ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు ఎంఎ గఫూర్, ఆర్ఆర్ భగత్, అజశర్మలు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రజా భద్రతా సంబంధిత రైల్వేలను కూడా పూర్తిగా ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోపించారు. దీన్ని ఏఐఎల్ఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మికుల హక్కుల సాధన, రైల్వేలో ఖాళీల భర్తీ కోసం అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. లోకో పైలట్ల అధిక పని ఒత్తిడిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎంఎన్ ప్రసాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ సెక్రటరీ ఎస్కే చౌటే పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏఐఎల్ఆర్ఎస్ నేతలు ఎంఎ గఫూర్, ఆర్ఆర్ భగత్, అజశర్మ తదితరులు



సిమెంట్ రేకులు పంపిణీ చేస్తున్న బెహరా, ఇతర నాయకులు

టీఎస్ఆర్ సేవలు అభినందనీయం

గోపాలపట్నం: రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బిరామిరెడ్డి సేవలు శ్లాఘనీయమని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెహరా భాస్కర రావు అన్నారు. సుబ్బిరామి రెడ్డి సేవా పీఠం నుంచి 67వ వార్డులోని తుఫాను బాధితులకు సిమెంట్ రేకుల పంపిణీ కార్యక్రమం సోమవారం గోపాలపట్నం బంక్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా బెహరా మాట్లాడుతూ 66, 67, 68 వార్డుల పరిధిలోని బాధితులకు సుబ్బిరామిరెడ్డి సేవా పీఠం నుంచి నాలుగు వేల రేకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రస్తుతం 67వ వార్డుకు చెందిన బాధితులకు 1500 రేకులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పశ్చిమ ఇన్‌చార్జ్ పేడాడ రమణికుమారి, సేవాపీఠం సభ్యుడు ఎస్‌కె బాషా, వర్మ, స్థానిక నేతలు పి.ప్రకాశరెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శీరం పైడిరాజు

మహిళల అభ్యున్నతికి మెప్మా కృషి

శ్రీహరిపురం: ఇంటి పనిచేసే వారి జీవనోపాధి పెంపుదలకు ధాన్ ఫౌండేషన్ ద్వారా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఎంతగానో కృషి చేస్తుందని విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి శీరం పైడిరాజు అన్నారు. మంగళవారం ఉదయం శ్రీహరిపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్న పొదుపు సంఘాలలో ఇంటి పనిచేస్తున్న మహిళల జీవనోపాధి పెంచడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద 2500 మందిని గుర్తించారని, వారందరికీ అన్ని విధాల ఆదుకోనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధాన్ ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు, పలువురు మహిళలు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

సీఏ- ఐపీసీసీ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ ప్రతిభ

విశాఖపట్నం: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) సోమవారం ప్రకటించిన సీఏ- ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించారు. బి.నీరజ్ 16వ ర్యాంకు సాధించి రికార్డు సృష్టించారు. కె.రీతు రాజు 481 మార్కులు, పి.ఆనంద్ 419 మార్కులు, ఇ.మౌనిక 419 మార్కులు, పి.జాహ్నవి వరలక్ష్మి 375 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు వారిని అభినందించారు.

ఊరటనిచ్చిన వర్షం



వాన నీటిలోనే ప్రయాణం



గాజువాకటౌన్: గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రెండు రోజులుగా ఎండ తీవ్రతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్న తరుణంలో వర్షం కురవడం కొంత ఊరటనిచ్చింది. అరగంట పాటు వర్షం కురవడంతో పలుచోట్ల నీరు నిలిచిపోయింది. కళాశాలలు, పాఠశాలలు విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.

ఆరాధన

అభయాంజనేయుడికి అలంకరణ

ఆటోనగర్: చట్టివానిపాలెం వైకుంఠనారాయణ అవతార క్షేత్రంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త చట్టి బాబు, అర్చకులు నాగార్జునాచార్యుల పర్యవేక్షణలో స్వామివారికి పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణ జరిగింది. ప్రసాద వితరణ చేపట్టారు. సుందరకాండ పారాయణం, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కొణతాల గోపి, రామకృష్ణ పాల్గొన్నారు.

● **అగనంపూడి:** అభయాంజనేస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో ఆలంకరించారు. తెల్లవారు జామునుంచే అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

భెల్ కార్మికులకు 3 ఆసుపత్రుల్లో వైద్య సేవలు

అక్కిరెడ్డిపాలెం: భెల్ హెచ్‌పీవీపీ కార్మికులు మూడు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు వినియోగించుకునేందుకు మంగళవారం కంపెనీ యాజమాన్యం అంగీకరించిందని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబురావు, అధ్యక్షుడు అలమండ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రెండు అసుపత్రులలో మాత్రమే వైద్య సౌకర్యం పొందే అవకాశం వుండగా దీనిపై యాజమాన్యంతో మంగళవారం జరిపిన చర్చలలో ఈ నూతన ఒప్పందం చేయడం జరిగిందన్నారు. ఈ నూతన ఒప్పందం ప్రకారం అపోలో, స్టార్ పినాకిల్, కృష్ణా ఆర్థోపెడిక్ కార్పొరేట్ ఆసుపత్రులలో కార్మికులు తోపాటు వారి కుటుంబ సభ్యులు వైద్యం పొందవచ్చన్నారు. వీరితో పాటు భెల్‌లో విలీనం జరిగిన ఆగస్టు 2013 తరువాత మృతిచెందిన కార్మికుల కుటుంబసభ్యులు కూడా ఈ వైద్య అవకాశాన్ని వినియోగించుకొవచ్చని వారు తెలిపారు.

ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఆర్‌ఎంహెచ్‌పి విభాగంలోని క్రషర్ 3ఏ మోటార్‌ను తిరిగి పనిచేయించడంలో విశేష ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు శివశంకర్, ఈశ్వరరావు, రమణయ్య, నాగేశ్వరరావు, నవీన్‌కుమార్‌లను విభాగాధిపతి జి.జి.రాయ్ అభినందించారు. జ్ఞాపికతోపాటు క్యాష్ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో శాస్త్రి, చక్రవర్తి, శ్రీనివాస్, శివయ్య పాల్గొన్నారు.

ఎస్‌డీసీ ఆలయ స్థల పరిశీలన

పెదగంట్యాడ: చినకోరాడ ఆలయ సముదాయం స్థలంలో రేకుల షెడ్లను అక్రమంగా నిర్మించారంటూ ఆలయ కమిటీ సభ్యులు ఎస్‌డీసీ గోవిందరాజుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన మంగళవారం సంబంధిత స్థలాన్ని పరిశీలించి గ్రామస్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. షెడ్డు నిర్మాణానికి సంబంధించిన కేసు కోర్టులో నడుస్తోందని ఆక్రమణదారులు తెలియజేయడంతో స్థలానికి సంబంధించి ఎటువంటి డాక్యుమెంట్లు ఉన్నా ఎస్‌డీసీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

చంద్రన్న బీమా అందజేత

పెదగంట్యాడ: అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన గంగవరం గ్రామస్థురాలు నూకరత్నం కుటుంబసభ్యులకు చంద్రన్న బీమా పరిహారాన్ని మంగళవారం అందజేశారు. టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దొడ్డ రమణ చేతులమీదుగా ఈ పరిహారం అందించారు.

పాఠశాల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్

కూర్మన్నపాలెం: ఆరోగ్యమే మహా భాగ్యమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అన్నారు. వడ్లపూడి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కణితి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం చిన్నారులకు ఎమ్‌ఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులు సోకకుండా ఈ మందును ప్రభుత్వం పంపిణీ చేస్తోందని అన్నారు. డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ సెప్టెంబరు 8 వరకూ కణితి పీహెచ్‌సీ పరిధిలో 19860 మంది చిన్నారులకు ఈ వ్యాక్సిన్ అందించవలసి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాజన్‌రాజు, హెచ్‌ఎం కాశీవిశ్వేశ్వరరావు, ఏవీ రమణ మూర్తి, వార్డు అధ్యక్షుడు బొండా జగన్, మాటూరి లక్ష్మణరావు, కల్లే పల్లి శ్రీనివాసవర్మ, సూరిశెట్టి పెంటారావు, దుప్పాడ సన్యాసిరావు, వర్రే రాంబాబు, రంజిత్ కుమార్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

'ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం తగదు'

గాజువాక టౌన్: ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం ప్రభుత్వానికి తగదని విశాఖ దక్షిణ మండలం కాపు సంఘం నాయకులు పేర్కొన్నారు. ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మంగళవారం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద కంచాలపై గరెటతో కొడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చే విషయంలో నిర్లక్ష్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు శేషగిరిగావు, జెర్రిపోతుల ముత్యాలు, నీరుకొండ రామచంద్రరావు, రాజాన రామారావు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న కాపు సంఘం నాయకులు

'పాడి రైతుల సమస్యలు పరిష్కరించండి'

అగనంపూడి: అగనంపూడి ఉక్కు నిర్వాసిత పాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ గుర్తుంపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురు ఉక్కు జీఎం ఎంవీఆర్‌వీ ప్రసాద్‌ను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. సుమారు 50 మంది రైతులు ఉపాధి లేకపోవడంతో అగనంపూడి నుంచి జనరల్ ఆస్పత్రికి వెళ్లే రహదారి పక్కన పాకలు వేసుకొని ఆవులు, గేదెలు మేపుతున్నారని వీటి ద్వారా పాలును అమ్ముకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారని చెప్పారు. ఇటీవల ఉక్కు యాజమాన్యం పాడి రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పాకలను కూల్చివేశారని దీని కారణంగా నిర్వాసిత రైతులకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎంను కలిసిన వారిలో గుర్తింపు యూనియన్ నాయుకులు మోటూరి వెంకటరమణ, గంధం వెంకటరావు, దానబాల పైడికొండ, మరిశా రామచంద్రరావు, గంతకోరు అప్పారావు, నిర్వాసిత పాడి రైతులు ఆదినాయుడు, సూరిబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలి

శ్రీనగర్: పేదలకు సేవ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని గాజువాక ఏసీపీ రామ్మోహన్ పిలుపునిచ్చారు. శ్రీనగర్‌లోని సీఎల్సీ చర్చ్ ఫాదర్ సుధీర్‌కుమార్ మహంతి ఆధ్వర్యంలో మంగళవారం హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులకు నిత్యావసర సరుకులు, పేద విద్యార్థులకు విద్యా సామగ్రి, పేద మహిళలకు కుట్టు మిషన్‌లు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ సీఎల్సీ చర్చ్ ప్రతినిధుల సేవలు విశేషమైనవన్నారు.

కార్యక్రమంలో టీడీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పప్పు రాజారావు, ఆల్‌ఫ్రెడ్ మహంతి, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ రోజు...

నేడు దంత, నేత్ర వైద్య శిబిరం

అక్కిరెడ్డిపాలెం: రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ ఆధ్వర్యంలో బుధవారం శబరి విద్యానికేతన్‌లో విద్యార్థులకు ఉచిత దంత, నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు క్లబ్ కార్యదర్శి అదపురెడ్డి గోవిందరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేస్తామన్నారు.

'కార్మిక సమ్మెను జయప్రదం చేయండి'



సంఘీభావం ప్రకటిస్తున్న డీవీఆర్‌ఈఎస్‌యూ నాయకులు

ఉక్కుటౌన్‌షిప్: కర్మాగార పరిరక్షణకు, కార్మిక సమస్యలు పరిష్కారానికి ఈ నెల 8, 9 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న కార్మిక ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని డీవీఆర్‌ఈఎస్‌యూ ప్రధాన కార్యదర్శి డి.వి.రమణారెడ్డి పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు కారుచౌకగా అందించేందుకు కుట్ర పన్నుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు అమర్‌నాథ్, శ్రీనివాసరెడ్డి, పేర్ల నూకరాజు, గంగన్న, మధు, రాంబాబు, సూర్య, కృష్ణారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

'కాలుష్య' పరిశ్రమకు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆటోనగర్: తోకాడలోని నివాస స్థలంలె అనధికారికంగా నిర్వహిస్తున్న టైర్ రీట్రేడింగ్ పరిశ్రమ నుంచి కాలుష్యం వెలువడుతున్న కారణంగా అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమించారని, స్వచ్ఛందంగా వైదొలగమని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు పలుమార్లు ఈ కర్మాగారానికి నోటీసులు అందించారు. అయినప్పటికీ కంపెనీ నిర్వాహకులు స్పందించకపోవడంతో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కాలుష్యకారక పరిశ్రమకు విద్యుత్ నిలిపివేయడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పౌరసరఫరాల అధికారుల దాడి.. సిలెండర్లు స్వాధీనం

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా వంటగ్యాస్ సిలెండర్లను వ్యాపారం నిమిత్తం వినియోగిస్తున్న దుకాణలపై పౌర సరఫరాల అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న నాలుగు సిలెండర్లను స్వాధీనం చేసుకున్నారు. పౌరసరఫరాల ఏఎస్‌వో ఆదేశాల మేరకు ఆర్ఐ మహేశ్ తన సిబ్బందితో కలిసి షీలానగర్ సంత సమీపంలోని పలు దుకాణాలపై దాడి చేశారు.